సంపుటి: 37
సంచిక: 1

ఫోన్ నెం
6484

అపరాధ పరిశోధన

సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 66 రూపాయలు.
హోమ్ డెలివరీ (పత్రిక మరియు సప్లిమెంట్) 10 రూపా...

ఆగష్టు, 1983

మేనేజింగ్ ఎడిటర్:
శ్యామ దామోదర్ రె...

అసిస్టెంట్ ఎడిటర్:
డి. రవికుమార్

సీనియర్ ఎడిటర్స్:
వి. ఎస్. చెన్నారి
ఏ. పీ. మోహన్రావ్
ఆర్. ప్రభాకర్

[illegible]

మీ ఉత్తరాలు

జూన్ నెల అపనలో ప్రచురించిన విశ్వమోహినిగారి 'కాటేసిన సర్పం' కథ పత్రికకే హైలట్. ఇతర కథలన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గానే వున్నాయి. 'సాగరలోయ' సీరియల్ థ్రిల్లింగ్‌గా వుంది.

—సాకరే సురేంద్రనాథ్, ఆదోని.

జూన్ నెల అపనలో కథలు అన్నీ ఆణిముత్యాల్లా ఉన్నాయి. 'సాగరలోయ' సీరియల్ మంచి సస్పెన్స్‌లో ఉంచారు. 'మరో తప్పు' ముగింపు అంత బాగులేదు. మల్లిక్‌గారి కార్టూన్లు బాగున్నాయి.

—కె. గౌరీరమేష్, రాయగడ.

బొమ్మిటి అచ్చారావుగారి 'సాగరలోయ' సీరియల్ మంచి రసవత్తరంగా సాగుతుంది. చదివిన కొద్ది ఇంకా చదవాలని పిస్తుంది. సీరియల్‌కు మరికొన్ని పేజీలు పెంచితే బాగుంటుంది. శోభనం రాత్రి, కొహిమాకాజెల్ మంచి సస్పెన్స్‌గా ఉన్నాయి.

—జి. ఆర్. క్రిష్ణ, [illegible]

జూలై నెల సంచికలో మల్లెమాలలో మృత్యుదేవత, [illegible] తలల సర్పం, వెయ్యి వెడ్డింగ్ కార్డులు, శంకరగిరి [illegible] కథలు ఎంతో బాగున్నాయి. సప్లిమెంట్ ప్రతి న[illegible] గొప్పగా వుంది. కార్టూన్లు కొన్నే వేసినా కడు[illegible]స్తున్నాయి.

—డి. నళినీ ప్రసాద్, శ్రీ [illegible]

సప్లిమెంట్ బి. రాజేశ్వరిగారి 'మర మనుషులు' [illegible]తంగా వుంది. వసుంధర, వాణిశ్రీ, విశ్వమోహిని, [illegible] కథలు చాల బాగున్నవి. 'సాగరలోయ' రచయిత బొ[illegible] రావుగారికి మా అభివందనలు తెలుపండి.

—[illegible], పద్మనాభరాజు, అనంతపురం

అనిల్

ఈ నెలలో...

కథలు (మాస పత్రిక)

4. ఈ వ్యవస్థ వర్థిల్లాలి—పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ.
17. బ్యాంక్ దొంగలు—అజీజ్
42. మల్లెపూల మంచం—జొన్నలగడ్డ రామలక్ష్మి
68. మాయమయిన మనిషి—పి. అరుణ
70. మూడు ప్రశ్నలు—బొమ్మిరెడ్డి అచ్చారావు
87. నల్లపిల్ల—ప్రతాప రవిశంకర్
99. అనుక్షణం ప్రాణ భయం—ప్రతాప రవిశంకర్
113. సింహం గర్జించాలి—వసుంధర
134. శవాలను మాయంచేస్తాం!—కాశీభట్ల భానుమూర్తి
146. దొంగల వేట—బి. రాజేశ్వరి
167. 30 బుల్లెట్లు—వి. కృష్ణప్రియ
182. సాగర లోయ (సీరియల్)—బొమ్మిడి అచ్చారావు

నవలలు (సప్లిమెంట్)

3. వన మూలికలు—బి. రాజేశ్వరి
48. లిల్లీ—వసుంధర
90. గాలికోటి - గాజుకన్ను—అజీజ్
154. బందిపోటు నాయకుడు—బొమ్మిడి అచ్చారావు
176. విషసర్పాలు (సీరియల్)—సికిందర్

ఇవిగాక — క్రైమ్‌లో తమాషాలు, ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ, మీ తీర్పు ఏమిటి, అపరాధ పరిశోధన పోటీ, మరెన్నో ఆకర్షణలు!!

ఈ వ్యవస్థ వర్ధిల్లాలి!

పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ

నేను జర్నలిస్టును.

ఈ మధ్యనే ఒక ప్రముఖ పత్రికకు విలేఖరిగా నియమించబడ్డాను. ఆ పత్రికకు ఆంధ్రదేశంలో అత్యధిక సర్క్యులేషన్ వుంది. చాలా మంది ఆ పత్రిక కోసం

ఎదురుచూస్తుంటారు. అందుకు కారణం ఆ పత్రికలో వార్తలు నిష్పక్షపాతంగా ప్రచురింపబడతాయి. అలాంటి పత్రికలో ఉద్యోగం చేస్తున్నానంటే సంతోషం కాక ఇంకేమేటి?

విలేఖరి బాధ్యత స్వీకరించిన తర్వాత నేను అనేక విషయాలు నేర్చుకున్నాను. వార్తలు సేకరించటంలో మెలకువలను తెలుసుకున్నాను. వార్తలు వెంటవెంటనే రాపి పంపిస్తుండటం వలన నేను రాపిన వార్తలు ఆలస్యం కాకుండా ప్రచురణ జరుగుతుండేవి. అందుచేత మా ఊర్లో చాలా మందికి నేను ఏ వార్త రాపి పంపినా ఆ పత్రికలో వెంటవెంటనే ప్రచురిస్తారని నమ్మకం కుదిరిపోయింది. వారి నమ్మకం ఎప్పుడూ వమ్ముకాలేదు. నేను రాపిన వార్తలలో తొంభయి శాతం ప్రచురణ జరిగేవి.

ఉద్యోగంలో చేరేటప్పుడు జీతం తక్కువయినా అంగీకరించాను. నా పేరును బట్టి జీతం పెంచుతారని ఆశించాను.

మొట్ట మొదట నేను సాధారణమైన వార్తలను రాపే వాడిని. అంటే: దోపిడీలు, మానభంగాలు, ఏక్సిడెంట్‌లు, కోర్టు తీర్పులు. వాటి వలన నా కంతగా తృప్తి కలగలేదు. అందుచేత పేరు వచ్చే వార్తలను సేకరించాలని నిశ్చయించుకున్నాను. అందు గురించి చాలామందిని కలవవలసి వచ్చింది. అలా కలసి కొన్ని వివరాలను సేకరించి వార్తలుగా ప్రచురించాను.

దాని వలన నాకు కాస్త పేరు వచ్చింది. నేను మంచి వార్తలు రాయగలనని పలువురు అనుకోవడం వినేవాడిని. నా వార్తలు ఎంతమందిచేత ప్రశంశ లందుకున్నాయో తెల్పుతూ, నాకు జీతం పెంచమని, అలా పెంచినట్టయితే ఇంకా శ్రద్ధగా వార్తలు సేకరిస్తానని పత్రికకు ఉత్తరం

రాశాను.

పత్రిక దగ్గర నుండి వెంటనే-'మీకు పేరు వస్తే జీతం తగ్గిస్తాం తప్పితే పెంచం' అని ఉత్తరం వచ్చింది. ఇది నేను ఊహించని విషయం. నాకేంచేయాలో తెలియలేదు. ఇప్పుడిప్పుడే విలేఖరిగా పేరు సంపాదిస్తున్నాను. పది మంది దగ్గర వున్న నా పలుకుబడిని వదులుకోవడం ఇష్టం లేదు.

నాకు ఈ మధ్యనే పెళ్ళి అయింది. ఆరు నెలల క్రితం ఒక కూతురు కూడా పుట్టింది. ఇంటి ఖర్చులు పెరిగాయి. అద్దెల బకాయి కూడా పెరిగింది. నేను గవర్నమెంటు ఉద్యోగానికి అవసరమయిన వయసు దాటిపోయి ఈ ఉద్యోగంలో చేరాను. ఈ ఉద్యోగం కాకపోతే ఏదయినా ప్రైవేటు ఉద్యోగం చేసుకోవటం తప్పితే నాకు గవర్నమెంటు ఉద్యోగము రాదు.

నాకు పత్రిక నుండి వచ్చే జీతం చాలా తక్కువ. ఆ పైన ప్రచురణ అయిన వార్తలనుబట్టికూడా కొంత డబ్బు వస్తుంది. నా జీతం పెరిగే ఆశ లేదు. ఆ వచ్చేది నా అవసరాలకి ఏ మాత్రం చాలడం లేదు. పై పెచ్చు నా భార్యది అనారోగ్యమైన శరీరం. దానికి ప్రతీరోజూ ఏవో మందులు అవసరం అవుతాయి. వాటన్నింటికి నే నెక్కడ నుండి డబ్బులు తేను?

నా అవసరాలు పెరిగాయి. నా జీతం చాలడం లేదు. ఆలోచించిన మీదట నే నో కొత్త పథకం తయారుచేశాను. అది నా విలేఖరి పేరును సద్వినియోగం చేద్దామని.

2

ఈ వూరిలో తాలూకాఫీసులో అధికారులు పేదప్రజలకు ఇవ్వవలసిన భూమి పట్టాలను ధనవంతులకు అమ్ముకుంటు

న్నారని తెలిసింది. ఆ విషయంలో పూర్తి వివరాలు తెలుసు కోవాలనుకున్నాను.

ముందుగా తాలూకాఫీసులో తహసీలుదారు క్రిందవాడిని పరిచయం చేసుకున్నాను. ఓ రోజు అతనికి పది రూపాయిల పార్టీ ఇచ్చిన తర్వాత మొత్తం ఎంత భూమి వచ్చింది, ఎంతెంత ఎవరికి ఇచ్చింది తెలియజేశాడు.

ఆ వివరాలను బట్టి నా పరిశోధన ప్రారంభించాను. ఎవరెవరికి భూములు పట్టా లిచ్చారో వారందరినీ స్టడీ చేశాను. అందరూ ఆస్థిపరులే! వారందరు సొంత భూములు, ఆస్థులు వున్నవారే!

ఒక్కొక్కరికీ ఎన్నెన్ని భూములున్నాయో, ఎక్కడెక్కడ వున్నాయో ఆ వివరాలన్నీ సేకరించాను. వారి పేర్లుతో సహా వరుస క్రమంలో అన్నీ రాసి జాగ్రత్తచేసి వుంచాను.

ఆ తర్వాత ఆ తహసీలుదారు మీద అయిష్టత వున్న వారు ఎవరో తెలుసుకున్నాను. అందులో గుమస్తాలు.... భూములు పట్టాలు అందనివారు....అందరికీ అందే ఏర్పాటు చేస్తానని, వారినుండి అందలేనట్లు వారి సంతకాలతో స్టేట్ మెంట్ లు తీసుకున్నాను. ఆ ఆఫీసులో తహసీలుదారంటే పడనివారు ఇచ్చిన స్టేట్ మెంట్ లను కూడా తీసుకున్నాను.

మొత్తం ఈ స్టేట్ మెంట్ లతో భూములు, ఇళ్ళు ఉండి పట్టాలు సంపాదించినవారి వివరాలు, పట్టాలు పొందని, పట్టాలు రావలసిన పేదవారి వివరాలు అన్నీ కలిపి ఒక ఫైలుగా తయారు చేశాను.

ఒకరోజు తహసీలుదారుని కలిసాను.

"ఏం కావాలి?" అడిగాడు అతను. ఇంతకు ముందే అతనికి నేను విలేఖరినని, నా వార్తలు తరుచూ పత్రికలో

పడుతుంటాయని, ఆ పత్రికని ఆంధ్రదేశంలో అనేకమంది చదువుతారని, ఈ వూరిలో ప్రజలు ఎక్కువగా చదివేది ఆ పత్రికనే అని అతనికి తెలుసు.

"మీ ఆఫీసులో పేద ప్రజలకు నిర్దేశించిన భూమి పట్టాలు చాలా మంది ధనవంతులే పొందారని తెలిసింది. మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగాను.

ముందు అతను తడబడ్డాడు. "అబ్బే! అలాంటి వేమీ జరగలేదు. అవి అన్నీ పేద ప్రజలకి ఎప్పుడో పంపిణీ చేశాం కదా!" అన్నాడు.

నేను సూటిగా చూశాను.

"నా మీద కిట్టనివారు మీకు చెప్పివుంటారు." తిరిగి అతనే అని, ఏదో పని వున్నట్టుగా ప్రక్క పుస్తకాలని కెలకటం మొదలుపెట్టాడు.

ఓ అయిదు నిమిషాలు గడిచాయి. అయినా అతను నేను వున్నట్టే గమనించడం లేదు. తన పని చేసుకుపోతున్నాడు.

నేను వుండలేకపోయాను. "మా పత్రిక కుంభ కోణాలను బయటపెట్టే వార్తలను మొదటి పేజీలో వేసి అధికారుల దృష్టికి తెస్తుందని మీకు తెలుసనుకుంటాను" అన్నాను.

అతను చేస్తున్న పనిని ఆపాడు.

అప్పుడు మెల్లగా నేను తయారుచేసి పట్టుకు వచ్చిన ఫైలును అతని ముందుకు తోశాను.

"ఏమిటిది?"అన్నాడు. కానీ ఆ మాట వెలువడకముందే ఆతృతగా ఫైలును అందుకున్నాడు. ఒకొక్క పేజీ త్రిప్పుతుండగా మారుతున్న అతని ముఖంలో రంగుల్ని గమనిస్తున్నాను.

చదవడం అయిపోయిన తర్వాత నా వైపు ఓసారి

చూశాడు. ఆ చూపులో అధికారం లేదు. అధికారిని చూసే చూపులా వుంది అది.

"నేను ఈ కుంభకోణాన్ని ఆసక్తికరంగా ఈ వివరాలతో వార్తగా రాసి మా పత్రిక్కి పంపుదామనుకుంటున్నాను" మెల్లగా బాంబు వేశాను.

"ఒద్దు....ప్లీజ్....వద్దు .. మీ కెక్కడివి ఆ వివరాలు" అనుభవాల ఒరవడిలో పండిపోయిన ఆ దేహం ఒకసారి చిగురుటాకులా వణికింది.

"నాకు ఇటువంటి కుంభకోణం వార్తలు రాయటంలో ఆసక్తి ఎక్కువ. ఈ వార్త రాశానో దీనిని తప్పకుండా హెడ్ లైన్‌లతో మొదటి పేజీలో వేస్తారు. మొదటి పేజీలో వార్త పడితే మామూలు కన్నా మాకు డబల్ ఛార్జీ ఇస్తారు. తమకు తెలుసా?" అతనిని కవ్వించాలని అన్నాను.

అతను మాట్లాడలేకపోతున్నాడు. చెమట కూడా పట్టింది. అతనిలో పేరుకుంటున్న భయంతో పాటు అంతకు రెండు రెట్లు కోపం కూడా ఉప్పొంగుతున్నదని తెలుసు.

"మా పత్రిక ఇటువంటి వార్తలను పంపిన విలేఖరులకు ప్రత్యేకంగా పరిశోధన, సేకరణ నిమిత్తమై కొంత ఎక్కువ మొత్తంలో జీతం అందజేస్తుంది" అన్నాను.

అతను మరింత చచ్చిపోయాడు.

ఆ తర్వాత చాలా విధాల బ్రతిమిలాడాడు. నేను వినలేదు. క్రమంగా మా మాటలు పెరిగాయి - అవి శాంతియుతంగానే! ఆ తర్వాత క్రమంగా తగ్గాయి. ఎవరినో మనిషిని పంపించి బాంక్ నుండి ఏవో తెప్పించాడు. చివరలో అతను తేలిగ్గా నవ్వగలిగాడు. నేను కూడా సంతో

టూరి అమాయకులే! సాధారణంగా పోలీసులు అటువంటి వారినే మాయ చేయగలరు.

ఆ సమయంలో మరో విశేషం జరిగింది.

మా వూరికి ప్రక్క గ్రామంలో దొంగతనం జరిగింది. ఆ విషయం ఎవరో చెబితే ఆ వూరికి వెళ్ళాను. వారితో పోలీస్ రిపోర్టు ఇవ్వండి అన్నాను. కానీ వారు రిపోర్టు చేయడానికి ఇష్టపడలేదు.

ఎందుకంటే ఇంతకు ముందు ఆ వూరిలో దొంగతనాలు జరిగితే పోలీస్‌వారికి రిపోర్టులు ఇచ్చారట. పోలీస్‌వారు దొంగలను పట్టిస్తామని, పోయిన సొమ్ము దొరుకుతుందని అందుకు ఖర్చుగా కొంత సొమ్మును వసూలు చేశారు. చివరికి వీరికి పోయిన సొమ్ము కంటే పోలీసులకి ఇచ్చిన సొమ్మే ఎక్కువై పోయిందట.

అందుకు రిపోర్టు చేయడానికి ఎవరూ ఇష్టపడలేదు. డబ్బులు ఎవరికి ఇచ్చారని అడిగితే అందరూ పోలీస్ హెడ్ పేరునే చెప్పారు.

నా పని మరింత సులభం అయింది.

పోలీసులతో వ్యవహారం అంత సులభం కాదు. అయినా ఇలాంటి ప్లాన్‌లు వేయటంలో నా బుర్ర ఆరితేరిపోయింది. అందుకే వివరాలన్నిటిని జాగ్రత్తగా సేకరించాను.

ఆ తర్వాత పోలీస్ హెడ్ దగ్గరికి బయలుదేరాను. ఎవరూ లేకపోవడం చూసి అతనిని కలుసుకున్నాను. సాదరంగానే ఆహ్వానించాడు.

నేను పోలీసుల గురించి మాట్లాడాను. ఇప్పుడు హోం శాఖ.... ఆ శాఖలో వున్న మంత్రివర్యులు.... అతని పిన్సిపాలిటీ.... అతను లంచగొండులైన పోలీసు వారిపై తీసు

టూరి అమాయకులే! సాధారణంగా పోలీసులు అటువంటి వారినే మాయ చేయగలరు.

ఆ సమయంలో మరో విశేషం జరిగింది.

మా వూరికి ప్రక్క గ్రామంలో దొంగతనం జరిగింది. ఆ విషయం ఎవరో చెబితే ఆ వూరికి వెళ్ళాను. వారితో పోలీస్ రిపోర్టు ఇవ్వండి అన్నాను. కానీ వారు రిపోర్టు చేయడానికి ఇష్టపడలేదు.

ఎందుకంటే ఇంతకు ముందు ఆ వూరిలో దొంగతనాలు జరిగితే పోలీస్‌వారికి రిపోర్టులు ఇచ్చారట. పోలీస్‌వారు దొంగలను పట్టిస్తామని, పోయిన సొమ్ము దొరుకుతుందని అందుకు ఖర్చుగా కొంత సొమ్మును వసూలు చేశారు. చివ రికి వీరికి పోయిన సొమ్ము కంటే పోలీసులకి ఇచ్చిన సొమ్మే ఎక్కువై పోయిందట.

అందుకు రిపోర్టు చేయడానికి ఎవరూ ఇష్టపడలేదు. డబ్బులు ఎవరికి ఇచ్చారని అడిగితే అందరూ పోలీస్ హెడ్ పేరునే చెప్పారు.

నా పని మరింత సులభం అయింది.

పోలీసులతో వ్యవహారం అంత సులభం కాదు.అయినా ఇలాంటి ప్లాన్‌లు వేయటంలో నా బుర్ర ఆరితేరిపోయింది. అందుకే వివరాలన్నిటిని జాగ్రత్తగా సేకరించాను.

ఆ తర్వాత పోలీస్ హెడ్ దగ్గరికి బయలుదేరాను.

ఎవరూ లేకపోవడం చూసి అతనిని కలుసుకున్నాను.

సాదరంగానే ఆహ్వానించాడు.

నేను పోలీసుల గురించి మాట్లాడాను. ఇప్పుడు హోం శాఖ.... ఆ శాఖలో వున్న మంత్రివర్యులు.... అతని సిన్సి యారిటీ.... అతను లంచగొండులైన పోలీసు వారిపై తీసు

కున్న చర్యలను కూడా చెప్పాను. అతనితో వార్తల విషయకంగా ఇంతకు ముందు కొంత పరిచయం వుంది. అయినా అతనితో ఇంతలా ఎప్పుడూ మాట్లాడలేదు.

మెల్లగా నా పత్రిక గురించి కదిపాను. కదిపి, "ఈ మధ్య మా పత్రిక విలేఖరులకు ఒక సర్క్యులర్ జారీ చేసింది. అందులో పోలీస్ శాఖలో లంచగొండితనం గురించి వివరాలు రాయవలసినదిగా కోరారు" అన్నాను.

అతను భయపడలేదు. "అయినా ఈ వూరిలో మీకు అలాంటివారు దొరకరనుకుంటాను" అన్నాడు నెమ్మదిగా.

"ఎందుకు దొరకరు. కాస్త పరిశోధన చేస్తే తప్పకుండా దొరుకుతారు. ఈ వారంలో నేను చాలా పరిశోధించాను. ఇదిగోండి నా రిపోర్టు" మెల్లగా తీసి అతనికి అందించాను.

"అబ్బే! నా కెందుకండీ!" అన్నాడు పోలీసు హెడ్.

"పర్వాలేదు చూడండి" అన్నాను.

అతను చూశాడు....ఆశ్చర్యపోయాడు...భయపడ్డాడు. బుజ్జగించాడు....బ్రతిమిలాడాడు....వూరుకోలేదు. అతనివి ఎలా దారికి తేవాలో అలా తెచ్చాను. ఓ రెండు వేలు నా సొంతమయ్యాయి.

4

పత్రిక నుండి ఓ రోజు మీ జీతం తగ్గిస్తున్నాం అంటూ ఓ ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం నా కెంతో ఆశ్చర్యం కలిగించింది. అయినా ఏం అనలేకపోయాను. అప్పటి నుండి నా వార్తలలో ఇంకా శ్రద్ధ ఎక్కువయింది.

నాకు మా తాతలు సంపాదించిన ఓ చిన్న పాత ఇల్లు వుంది. అది అసలు నాకు రావలసినది కాదు, అది మా

తాతయ్యది. మా తాతయ్యకి ఒక కూతురు, కొడుకు. నేను కూతురు కొడుకుని. మా మామయ్యకి ఒక కొడుకు వున్నాడు. మా మామయ్యకి ఆ యిల్లు వారసత్వంగా రావాలి. కానీ మా మామయ్య మంచితనం వలన కొంత భాగం మా అమ్మకి వచ్చింది.

ప్రస్తుతం నా భాగం కూడా వారే వాడుకుంటున్నారు. మామయ్య ఆ మధ్య చనిపోయినప్పటి నుండీ అతని కొడుకుంటున్నాడు. అతను కొంచెం తెలివయినవాడు. అందుకు మొత్తం అంతా తనదే అంటున్నాడు. ఈ విషయంలో నేను ఏం అనలేకుండా వున్నాను.

ఆ ఇల్లు నాకు చేరితే ఎంతో బావుంటుంది తహసీలుదారు ఇచ్చిన పట్టా భూమిలో మంచి ఇల్లు కట్టిస్తున్నాను. అది సగం వరకూ పూర్తి అయింది. మా మామయ్య ఇల్లు కూడా నాకు దక్కితే బావుణ్ణు అనుకుంటున్నాను. ఈ విషయంలో కోర్టుకి వెళ్ళాలని నిశ్చయించుకున్నాను. అందు గురించి ఒక లాయర్‌ని కూడా సంప్రదించాను.

నిజం చెప్పాలంటే ఆ లాయర్‌కి రెండు సంవత్సరాల నుండీ ఒక్క కేసు కూడా లేదు. కానీ ప్రతీరోజూ కోర్టుకి భోజనం మరిచిపోనట్లు టంచనుగా టయిముకే వచ్చేస్తుంటాడు. అతనిని చూసి చాలా మంది జాలిపడుతుంటారు.

నేను అతని దగ్గరకే ఎందుకెళ్ళానంటే అతని దగ్గర అయితే ఫీజులో కన్సెషన్ దొరుకుతుంది.

అతనికి తోటి లాయర్‌లు అంటే అసహ్యం. అతనికి మున్సిఫ్ మెజిస్ట్రేట్ అన్నా అసహ్యం. కేసులు గెలిచిన లాయర్లు ఎలా గెలిచారో నాకు తెలియజెప్పేవాడు. మెజిస్ట్రేట్ ఎన్ని సార్లు అక్రమాలకి లొంగిపోయి, ఏ ఏ లాయ

ర్లతో లాలూచీ పడి తీర్పులు చెప్పాడో చాలా చాలా విష యాలు చెప్పాడు.

అతనికి కేసులు లేవని అలా చెబుతున్నాడని మొట్ట మొదట అనుకున్నాను. కానీ అతను చెప్పినవన్నీ నిజాలనే తెలుసుకున్నాను.

ఆ ఆధారాలను బట్టి నా విలేఖరి బుర్ర చురుగ్గా పని చేసింది. ఆ విషయాలను బట్టి నేను కొంత పరిశోధన చేశాను. నా పరిశోధనలో ఆసక్తికరమైన విషయా లెన్నో తెలిసాయి. వాటికి సంబంధించిన వివరాలు నోట్ చేసు కొన్నాను.

ఆ మెజిస్ట్రేట్ దాదాపు పాతిక కేసులను లాయర్లతో డబ్బులకి లాలూచీ పడి తీర్పులు వారికి అనుకూలంగా చెప్పాడు- దాని వలన అతను ఎంతో డబ్బు గడించాడు.

రికార్డు లన్నిటినీ తయారుచేసి అతని దగ్గరికి వెళ్ళాను. అతనితో కోర్టు తీర్పుల వార్తలు ప్రచురించడం కోసం ఇంతకు ముందు కాస్త పరిచయం వుంది.

నేను అతనితో వుపోద్ఘాతంగా ఏమీ చెప్పలేదు. అతను చేసిన విషయా లన్నిటినీ నాకు తెలిసినట్లే మాట్లాడి, సేక రించిన విషయాలకు సంబంధించిన కాగితాలు అతనికి అందించి, "నేను వీటి ఆధారంగా వార్త రాద్దామనుకుంటు న్నాను. మీ అభిప్రాయం ఏమిటి?" అన్నాను.

అతను మాట్లాడలేదు. ఎవరిచేతనో టీ తెప్పించాడు. అప్పుడు నేను నా ఇల్లు కేసు గురించి, లాయర్‌ని సంప్ర దించిన సంగతి చెప్పి, ఆ కేసులో నేను గెలిచేటట్లు, ఆ ఇల్లు పూర్తిగా నాకే చెందేటట్లు తీర్పు చెప్పమని....అలా చెప్పినట్లయితే వార్త రాయనని చెప్పాను.

అతను వాగ్దానం చేశాడు. చేసిన విధంగానే పైసా

ఖర్చు లేకుండా కేసులో గెలిచి ఇల్లు సంపాదించుకున్నాను.

ఆ విజయం చిన్నదేం కాదు. మా మామయ్య కొడుకు తనకు అన్యాయం జరిగిందని ఎవరితోనూ చెప్పలేడు. తనకి న్యాయం చేసుకోలేడు. ఎందుకంటే అతను పై కోర్టుకి వెళ్ళగలిగే స్థోమతులో లేడు.

ఆ రోజు పత్రిక నుండి ఓ విచిత్రమయిన వుత్తరం వచ్చింది.

నేను రాస్తున్న వార్తలకు వారు ఏ విధమయిన పారితోషికం కూడా ఇవ్వరట. ఆ పత్రికలో నా ఉద్యోగం ఇంకా కొనసాగాలంటే నేనే నెలకు పది రూపాయలు వారికి చెల్లించాలట.

ఈ విషయం నాకెంతో బాధ కలిగించింది. విలేఖరిగా నేను స్థిరపడుతున్నప్పుడు ఇలాంటి వుత్తరం రావడం విచారకరం. పత్రికలు ఇంతవరకూ రచయితల్నే దోపిడీ చేస్తున్నాయని అనుకుంటుండేవాడిని కాని, ఇప్పుడు విలేఖర్లను కూడా దోపిడీ చేస్తున్నాయని తెలుసుకొన్నాను.

పత్రిక వారికి నామినల్‌గా నేనే పదిరూపాయలు ఇవ్వాలన్న కండీషన్‌ను ఒప్పుకుంటున్నానని పత్రికకు ఉత్తరం రాశాను. ఎందుకంటే నేను కడుతున్న యిల్లు పూర్తి కావాలి గదా?

ఆ రోజు నుండి నా పద్ధతే మారిపోయింది. నా వార్తలకు ప్రతీ ఆఫీసు, ప్రతీ అన్యాయం నిలయమైపోయింది. డబ్బు విపరీతంగా గుంజుతున్నాను.

ఏ విలేఖరి వుద్యోగమయితే బ్రతకలేననుకున్నానో ఆ వుద్యోగం నాకు అచ్చి వచ్చింది. ఊరిలో ప్రముఖులయిన వారితో పరిచయాలు ఏర్పడ్డాయి. అప్పుడప్పుడు కొంత మంది పనులు వెంటవెంటనే జరగడానికి వారి దగ్గర

డబ్బులు తీసుకుని రికమండేషన్‌లు కూడా చేస్తున్నాను.

నా భార్య అనారోగ్యం గురించి మంచి డాక్టర్‌కి చూపించి మంచి మందులను ఇప్పించగలుగుతున్నాను.

సొంత ఇంటిని సంపాదించాను. తహసీలుదారు ద్వారా సంపాదించిన పట్టా భూమిలో మంచి యిల్లు కట్టించ గలిగాను.

నా కొడుకులకి మంచి చదువులు చెప్పిస్తున్నాను.

నేను సుఖంగా వుంటున్నాను.

అయినా నా వృత్తిని విడిచిపెట్టలేదు. పత్రికవారు నాకు నయాపైసా ఇవ్వకున్నా వార్తలు రాస్తూనే వున్నాను.

నా జీవితం వడ్డించిన విస్తరి.

ఇంక జీవితం అంటే నాకు భయం లేదు.

ఈ జీవితంలో మార్పు రాదని నాకు పూర్తిగా నమ్మకము వుంది.

ఎందుకంటే—

మన వ్యవస్థలో బ్రతుకుతున్నవారు దాదాపు అందరూ లంచగొండులు.... అవినీతిపరులు. నా పని వార్తలు రాయటము కాబట్టి అలాంటి వారిని తరచూ బెదిరించగలను. అటువంటివారు భయంతో నన్ను పోషిస్తున్నారు. దీనికి అంతం వుంటుందని నేను అనుకోను. ఎంతమంది ఆఫీసర్లు మారినా పర్వాలేదు. నా జీవితానికి లోటు వుండదు.

ఎలాగంటే—

మారుతున్నది మనుష్యులు కాని, వ్యవస్థ కాదు.

మనుష్యులు మారుతున్నా, మన స్తత్వాలలోనూ, జీవన సరళిలోను మార్పు లేదు. నాకు గవర్నమెంటు ఉద్యోగం రాకపోయినా పర్వాలేదు. ఈ మనుష్యుల మన స్తత్వాల లోనూ, జీవన సరళిలోనూ మార్పు రాకుంటే చాలు! □

బ్యాంకు దొంగలు

— అజీజ్ —

"డాక్టర్‌గారు వున్నారా లోపల?" వీణాతంత్రులు మీటినట్టు వీనుల విందుగా వినిపించిన సుమధుర కంఠారవళికి, గొలుసు ఊపుతూ కుక్కను ఆడిస్తున్న వాణ్నల్లా చటుక్కున తలతిప్పి చూశాను.

అంతే! తెరుచుకున్న నా కనురెప్పలు తిరిగి మూసు కోడం మరిచాయి కాసేపు!

శీతాకాలంలో, లే ఉషస్సు వేళ అరవిరిసిన లేత గులాబీ రేకుల్ని జ్ఞప్తికి తెస్తోంది ఆమె ముఖవర్ఛస్సు! రాత్రంతా దివినుండి భువిపైన కురిసి, ఆ రేకులమీద నిలిచే హిమ బిందువుల్ని తలపుకు తెస్తున్నాయి ఆమె మొహంలో పేరు కున్న స్వేదబిందువులు.

ముప్పై, ముప్పైఐదు దరిదాపులో వుంటుంది వయసు. ఐతే, ఆ వయసులోనూ కొందరు తమ లావణ్యాన్నీ, ఆకర్ష ణనూ కోల్పోకుండా అట్టే అట్టిపెట్టుకుంటారు. సరిగ్గా అదే కోవకు చెందుతుంది ఆమె కూడా!

నిండైన కోల మొహం, కోటేరు ముక్కు, విశాలమైన కళ్ళు, నున్నని చెక్కిళ్ళు, ఒత్తయిన శిరోజాలు, చక్కని నీలిరంగు జార్జెట్ చీరలో, అదే రంగు బ్లౌజు ఆమె విగ్ర హానికి ఏర్చి కూర్చినట్టు అమరింది.

ఐతే, అంత అందమైన తెల్లని అతివ చేతిలో, ఓ అంద వికారి ఐన నల్లని ఆడకుక్క ఉండటం నాకెందుకో సహ జత్వానికి విరుద్ధంగా తోచింది. ఆ కుక్క మెడలో ఎర్రని పట్టా, ఆ పట్టాకు జోడించిన గొలుసు కొస ఆమె చేతిలో వుంది.

అటువంటి జాతి కుక్కల్ని మన దేశంలో నేనెక్కడా చూళ్ళేదు. బహుశా, విదేశీ సరుకై వుంటుంది. నీటి గుర్రాన్ని పోలిన వెడల్పాటి దవడలు. బూరెల్లా ఉబ్బిన ముక్కుపుటలు. సగం మడతబడి కిందికి వేలాడుతున్న చేటనైజు చెవులు. ఒంటిమీద ఎక్కడా మరోరంగు, మచ్చ లేకుండా, కాటిక పులిమినట్టు పెరిగిన నల్లజుత్తు!

బహుశా, నాలాగే ఆమెకూడా తన కుక్కను డాక్టర్ క

చూపడానికి వచ్చిందేమో, అనుకుంటూ, "ఉన్నారు. లోపల ఎవరివో రెండు పెంపుడు కుందేళ్ళను పరీక్షిస్తున్నారు. అలా కూర్చోండి" అన్నాను నా కెదురుగా వున్న మరో బెంచీ చూపిస్తూ.

ఆమె నెమ్మదిగా వెళ్ళి బెంచీమీద కూర్చుంది. అప్పుడు గమనించాను. ఆమె కుడిచేతిలో వేళాడుతున్న ఎరుపు రంగు హేండ్‌బ్యాగ్‌ని. పనిలో పనిగా, శంఖాన్ని పోలిన ఆమె మెడనుకూడా పరిశీలించాయి నా కళ్ళు.

ఆ మెడలో మంగళసూత్రం గట్రా లేకపోవడం చూపి రవంత ఆహ్లాదం కలిగింది మనసుకు. ఎందుకైనా మంచి దని చటుక్కున కళ్ళు దించి, కాలి వేళ్ళనూ పరీక్షించాను. ఆ వేళ్ళకు వెండి మట్టెలూ అవీ లేకపోవడంతో మరింత ఆహ్లాదం కలిగింది మనసుకు.

ఆ వెంటనే, ఇంత వయసుగల స్త్రీకి ఇంకా పెళ్ళి పెటాకులూ కాలేదేమిటి చెప్మా? అన్న మీమాంసకూడా కలక్కపోలేదు సుమండీ! ఐతే, నాకూ ఇంతవరకూ పెళ్ళి కాలేదన్న విషయం జ్ఞాపకం వచ్చి, ఆ మీమాంస కాస్తా వెంటనే ఆవిరై ఎగిరిపోయింది. ఏవో కారణాలుండి వుంటాయని సరిపెట్టుకోక తప్పలేదు.

నా మతిమరుపు మల్లెపందిరిగానూ! ఇంతాజేసి, నా పేరింకా చెప్పనేలేదు కదూ మీకు? నన్ను మధుసూధన్రావ్ అంటార్లెండి. ఓ బ్యాంకు మేనేజర్‌కు ఎంత వయసుండాలో సరిగ్గా అంతే వయసులో వున్నానిప్పుడు. ఐతే, నా వయసు విషయంలో మాత్రం మీరు తప్పుడు అంచనాలు వేసుకుంటే పప్పులో కాలేసినట్టే సుమండీ!

క్లర్కు స్థాయినించి బ్యాంకు మేనేజర్ స్థాయికెదిగే వాళ్ళంతా వయసుమీరిన జంబుకాలే ననుకోడం శుద్ధ పొర

పాటు. ఇంత ఖచ్చితంగా ఎందుకు చెబుతున్నానంటే, నా కణతల దగ్గరగానీ, తలలో మరెక్కడాగానీ, దుర్భిణీ పెట్టి వెదికినా తెల్ల వెంట్రుక నేది కానరాదు మీకు!

ఇక అసలు విషయానికి వద్దాం! అంతవరకూ తోకాడిస్తూ ఆమె వెంట వెళ్ళి నేలమీద చతికిలబడ్డ ఆమె కుక్క చూపులు హఠాత్తుగా నా కాళ్ళ పక్కన అనారోగ్యంతో నీరసంగా కూర్చున్న జాకీమీద పడగానే, చటుక్కున లేచి నిల్చుంది. అంతవరకూ మడతలుబడి వేళాడుతున్నదాని చేట చెవులు సగం నిక్కబొడుచుకున్నాయి నిటారుగా!

మరుక్షణం జాకీ దృక్కులుకూడా దానిమీదపడి, కరెంటు తీగ తగిలినట్టు ఒక్కసారి లేచి నిల్చుంది. చూపులు చూపులు కలిపిన శుభవేళా .... అనుకుంటూ తోకలు రెండూ, విసనకర్రల్లా శరవేగంతో ఊగసాగాయి.

రిస్టువాచీ చూసుకున్నాను. సాయంత్రం ఏడున్నర! అది నగరంలో పేరు మోపిన వెటర్నరీ డాక్టర్ విఠల్‌రావు ఇల్లూ, కమ్ డిస్పెన్సరీ! పశువుల డాక్టర్ ఇంట్లో డిస్పెన్సరీ ఏమిటా? అని మీరు ఆశ్చర్యపోతున్నారా?

ఆయన గవర్నమెంటు డాక్టరే! ఐతే ఈ మధ్య మన కొత్త ప్రభుత్వం ప్రైవేట్ ప్రాక్టీస్‌ను కేవలం మనుషుల డాక్టర్లకే పరిమితం చేసింది గనక, వెటర్నరీ డాక్టర్లు ఎలాంటి ఆక్షేపణా లేకుండా నిక్షేపంగా ఇళ్ళల్లో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసుకోవచ్చు!

నిజానికి పశు వైద్యులకు ప్రైవేట్ ప్రాక్టీస్ వుండటం అసాధారణ విషయమే! ఐతే, హైదరాబాదు వంటి మహా నగరంలో ఇలా ప్రాక్టీసు పెట్టుకుంది కూడా ఈయనొక్కడే, నగరాల్లో నివసించేవారిలో అధికశాతం కొత్త వున్నవాళ్ళే;

అన్నది కాదనలేని నగ్నసత్యం! ఉన్నవాళ్ళ దగ్గరే ధనం కుప్పలు తెప్పలుగా మూలుగుతూ వుంటుంది గనక, ఆ డబ్బు ఎవరికి తినబెట్టాలో తోచక వారు ఇళ్ళల్లో కుక్కల్నీ, నక్కల్నీ, కోతుల్నీ, పిల్లుల్నీ, కుందేళ్ళనీ, ముంగిసల్నీ పెంచి పోషిస్తుంటారు.

అవి ఏ కాస్త తుమ్మినా, దగ్గినా వారి ప్రాణం తల్లడిల్లి పోతుంది గనక, పశువుల డాక్టర్ అవసరం యెంతైనా వుంటుందిక్కడ. ఈ కిటుకు కనిపెట్టిన విశ్రాంవు ప్రత్యే కించి అలాటివారి కోసమే ఈ డిస్పెన్సరీ తెరిచాడు. ఆ విధంగా ఆయన ప్రాక్టీసు మూడు టాబ్లెట్లూ, ఆరు ఇంజ క్షన్లలా సాగిపోతోంది సలక్షణంగా!

"మన వంతు యెప్పుడొస్తుందో?" అంది ఆమె నా వైపు చూస్తూ అసహనంగా.

"నాకన్నా ముందే ఒకతను పంజరంలో రెండు పెంపుడు కుందేళ్ళను తీసుకొచ్చాడు. లోపల వాటిని పరీ క్షిస్తున్నారాయన. ఇక రావచ్చు. కొద్దిసేపట్లో" అన్నాను ఇంకేమనాలో తోచక.

ఆమె మాటి మాటికీ తలతిప్పి, తెరిచి వున్న కాంపౌండ్ గేటువైపు చూస్తోంది. మొహంలో విషాద ఛాయలు ప్రస్ఫు టంగా వ్యక్తమౌతున్నాయి. అంత అందమైన స్త్రీ అటు వంటి కుక్కకోసం అంతలా విచారపడుతుండటం ఎందుకో నచ్చలేదు నాకు.

"ఏమైంది మీ కుక్కకు?" అడిగాను ఆమెతో మాటలు పొడిగించడానికి ఆ కుక్కనే ఆధారం చేసుకుంటూ.

"రెండు రోజుల్నించీ ఏమీ తినడంలేదు. సరిగ్గా నిద్ర పోవడంలేదు. రాత్రంతా ఒకటే మొరుగుతూ నన్ను నిద్ర పోనివ్వడం లేదు. దాని ఆకలంతా ఏమైందో మరి!"

అంది.

నాతో మాట్లాడుతున్నా ఆమె కళ్ళుమాత్రం మాటి మాటికీ కాంపౌండ్ గేటువైపే మళ్ళుతున్నాయి. ఎవరికోస మైనా యెదురు చూస్తోందా? దాని ఆకలి మరో విషయం మీదికి మళ్ళిన సంగతి మీరెలా గ్రహించగలరు మేడమ్? అనుకుంటూ నవ్వుకున్నాను మనసులో.

అంతలో, రాణీ అనబడే ఆ పూబోణీ కుక్క అంత వరకూ జాకీని చూస్తూ హొయలు ఒలకబోసిందల్లా, ఇప్పుడు హఠాత్తుగా నాలిక, బైటికి పెట్టి గుర్రుమంటూ యెగశ్వాస పీల్చసాగింది.

అది జాకీమీద ఎక్కడ దాడిచేసి రక్కేస్తుందో అని భయపడ్డాను. నా భయాన్ని ఆమె పసిగట్టకుండా, సిగరెట్ అంటించే నెపంతో లేచి, జాకీని వరండా స్తంభం చాటుకు తీసికెళ్ళి, సిగిరెట్ తీసి అంటించాను.

సరిగ్గా అదే క్షణంలో కాంపౌండ్ గేటుగుండా ఎవ్వరో వరండావైపు వస్తున్న అడుగుల శబ్దం వినిపించి, స్తంభం చాటునించి కొద్దిగా అటు తొంగిచూశాను. నలభై ఏళ్ళుంటా యతనికి. బాగా కత్తిరించుకున్న చిన్న జుత్తు, గుబురు కనుబొమలు, గుండ్రని గుమ్మడికాయను పోలిన తల, నున్నగా గీసుకున్న గెడ్డం. పైన చారల బనీను. కింద నల్ల పాంటు. బలమైన చేతులు. నల్లగా అంబోతులా వున్నాడు మనిషి.

అతని చూపులు వరండాలో బెంచీమీద కూర్చున్న ఆమె మీదే వుండటంవల్ల స్తంభం చాటునున్న నన్ను గమనించ లేదు. అతన్ని చూడగానే ఆమె భయంతో ఒక్కసారి లేచి నిల్చుంది. "ఇక్కడకూడా దాపురించావా? వెళ్ళు.... లేకుంటే అరుస్తాను.... కేకలు పెడతాను...."

అతడామె మాటలు పట్టించుకోకుండా, చటుక్కున చెయ్యి పట్టుకుని, "రా, నీతో పనుంది. బైట మాట్లాడుకుందాం!" అంటూ ఆమెను గేటువైపు లాగసాగాడు.

ఆమె గింజుకుంటోంది. శక్తికొద్దీ పెనుగులాడుతోంది "వదులు. వదుల్తావా లేదా?"

అతను వదల్లేదు. పైగా, విషపునవ్వు నవ్వుతూ, "ఎంత గింజుకున్నా లాభంలేదు. అరిచి యెందర్ని పోగు చేసినా ఎవ్వడూ నిన్ను రక్షించలేడు" అన్నాడు పట్టు వదలకుండా.

అంతవరకూ ఆ తతంగం చూస్తున్న ఆమె కుక్క ఒక్కసారి గుర్రుమని, అతని మీదికి లంఘించింది. మరుక్షణం నా చేతిలో వున్న జాకీకూడా అటు వెళ్ళడానికి గింజుకోసాగింది. నేను మరేమీ యోచించకుండా, వదిలేశాను జాకీని.

ఎందుకంటే, నేనామెను రక్షించడానికెళ్తే, ఆ ఆంబోతు ఏ మడతకత్తో తీసి నామీద దాడిజేసే ప్రమాదం లేకపోలేదు. పైగా, వాడి శరీరాన్ని విడదీస్తే నాబోటి ఇద్దరు ప్రాణులు తయారౌతారు. కసరత్తు చేసి కండలు పెంచుకున్న అటువంటి రౌడీతో, పొద్దంతా కుర్చీలో కూలబడి, ఫైళ్ళతో కుస్తీ పట్లు పట్టే నాలాంటి ఆఫీసు పురుగు యెలా పోట్లాడగలడు?

అందుకే, ఆ భారాన్ని జాకీ నెత్తిన పడేసి, స్తంభం చాటున నక్కి చూడసాగాను. కుక్కలు ఒకటికి రెండైతే, మనిషిని పోస్ట్‌మార్టం చెయ్యడానికి డాక్టర్‌గానీ, కత్తులూ కటార్లు గానీ అవసరం వుండదు. అదే జరిగింది సరిగ్గా!

చేజిక్కిన అవకాశాన్ని జారవిడవకుండా, ఆమె ఆడకుక్క ముందు తన మగ ప్రతాపం చూపి తీరాలనే పట్టు

దలతో ఆ వ్యక్తిమీద చిఱుతలా లంఘించి, పళ్ళతో అతని పిక్కను కరిచింది జాకీ. రెండు కుక్కలూ ఒకేసారి దాడి చేసేసరికి అతను బెంబేలు పడిపోయాడు.

ఆ పెనుగులాటలో అంతవరకూ ఆమె చేతిలో వున్న హాండ్‌బ్యాగ్ కిందపడి తెరుచుకుంది. మరుక్షణం నా కళ్ళు ఆశ్చర్యంతో విప్పారాయి. అందులో నిండి వున్నవి మరేమో కాదు. వంద రూపాయల నోట్ల కట్టలు!

ఆమె చటుక్కున వంగి, బైటపడ్డ నోట్ల కట్టల్ని బ్యాగ్ లోకి తోసి, దాన్ని చేతిలోకి తీసుకుంది. మరుక్షణం ఆ వ్యక్తి కుడికాలెత్తి కరవబోతున్న ఆడకుక్కని ఒక్క తన్ను తన్ని ఆమె చేతిలోంచి బ్యాగ్ ఊడలాక్కుని గేటు వైపు పరుగుతీశాడు.

దాంతో నా జాకీ అతన్ని వెంబడించడానికి అటు పరిగెత్తబోయింది. అంతలో, దెబ్బతిన్న రాణీ తేరుకుని, జాకీ చుట్టూ తిరగసాగింది వాణ్ని వెంబడించొద్దని హెచ్చరిస్తున్నట్టు. నేను చటుక్కున స్తంభం చాటునించి ఇవతలికి వచ్చాను.

ఆమె చూపులు నామీద పడగానే మెరుపులా నన్ను సమీపించి, "మీ పేరు తెలుసుకోవచ్చా?" అడిగింది రొప్పుతూ.

చెప్పాను.

ఆమె మరేమీ మాట్లాడకుండా చటుక్కున తన రాణి గొలుసు నా చేతిలో పెట్టి, గేటువైపు పరుగుతీసింది. ఊహించని ఆ పరిణామానికి అవాక్కయి అటే చూస్తుండి పోయాను రాతి బొమ్మలా!!

కుక్కలు రెండూ అప్పటికే నా చుట్టూ రెండు ప్రదక్షిణలు చేశాయి. దాంతో, వాటి గొలుసులు రెండూ చిక్కుల

పడి నా కాళ్ళకు చుట్టుకున్నాయి. కుక్కల్ని అటూ ఇటూ తిప్పుతూ గొలుసుల్ని నెమ్మదిగా విడదియ్యసాగాను.

ఐతే, నా మస్తిష్కం మాత్రం ఆమెగురించీ, ఆమె వదిలి వెళ్ళిన కమ్మని ఉడుకుళాం వాసన గురించే ఆలోచిస్తోంది. అంతలో, హఠాత్తుగా నా ఆలోచనలు చెదిరిపోయాయి. అవి చెదిరిపోడానికి ముఖ్య కారణం, బైట రోడ్డుమీద వినిపించిన పెద్ద పేలుడు శబ్దం.

ఆ శబ్దం నాకు సుపరిచితమైనదే! ఒంటరివాణ్ని గనకా, తరుచూ ఇంగ్లీష్, హిందీ, తెలుగు సినిమాలు తెగ చూస్తుంటాను గనకా, ఆయా సినియాల్లో పేలే పిస్తోలు ప్రేలుళ్ళ శబ్దాన్ని ఎవరు పసిగట్టలేరు?

ఇప్పుడు వినిపించిన శబ్దం కూడా పదహారణాల పచ్చి పిస్తోలు శబ్దమేనని ప్రమాణపూర్వకంగా చెప్పగలను. మరు క్షణం నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. కొంపదీసి, ఆ కిరాతకుడు ఆమె రావడం చూసి, పిస్తోలుతో కాల్చి చంప లేదు కదా? అని.

ఆ ఆలోచన రాగానే భయం, దుఃఖం ఒక్కసారి ఉవ్వెత్తున లేచి పడ్డాయి నా మనసులో. క్షణం క్రితం నాముందు సజీవ శిల్పసుందరిలా కదలాడిన ఒక అప్సరస, మరుక్షణం శవంగా మారిపోవడమా? అనుకుంటూ కుమిలిపోసాగాను.

అంతలో డాక్టర్ విశ్రాంతావు ఉరుకూ పరుగులతో వచ్చాడు లోపలినించి. "ఏం జరిగింది? ఏమిటా చప్పుడు?" అంటూ.

చెప్పాను. అంతవరకూ జరిగిందంతా.

"రండి. వెళ్ళి చూద్దాం!" అంటూ వేగంగా గేటువైపు నడిచాడాయన.

కుక్కల్ని అక్కడే వదిలి, ఆయన్ననుసరించాను.

అప్పటికే కొద్ది దూరంలో రోడ్డుమీద ఓ చోట జనం గుమి గూడుతున్నారు. నా గుండె ఇప్పుడు మరింత వేగంగా కొట్టుకోసాగింది. ఆ గుంపును సమీపించి, జనాన్ని చీల్చు కుంటూ లోపలికెళ్ళి, నేలమీద చూపి నిర్ఘాంతబోయాను!

రోడ్డు కిరుపక్కలా వెలుగుతున్న ఫ్లోరోసెంట్ లైట్ల కాంతిలో నేలమీద పడున్న శరీరం నేనూహించినట్టు ఆమెది కాదు! అంతక్రితం ఆమెమీద దౌర్జన్యం చేసిన రౌడీది!!

అప్పుడే మెరుపులా తళుక్కుమంది నా బుర్రలో, ఆమె చేతిలోంచి అతను లాక్కుపోయిన హ్యాండ్ బ్యాగ్! దాని కోసం చుట్టూ కలయజూశాను. ఎక్కడ కనిపించలేదు!

ఇతన్ని చంపింది ఆమేనా? తన కుక్కను నా కప్పగించి వెంటనే రోడ్డుమీదికి వచ్చి, అతన్ని కాల్చేసి, తన బ్యాగ్ అందుకుని పారిపోయిందా? గుడ్ ....గాడ్! అంత అంద మైన సుకుమార స్త్రీ ఒక మగాణ్ని నడి బజార్లో నిలువునా పిస్తోలుతో కాల్చి చంపగలదని కలలోకూడా ఊహించ లేదు నేను.

డాక్టర్ నా భుజం తట్టి, "రండి. పోలీసులకు ఫోన్ చేద్దాం!" అన్నాడు.

తలూపి, మౌనంగా అతని వెంట డిస్పెన్సరీవైపు నడి చాను. వరండాలో కుక్కలు రెండూ పరస్పరం మెడలు నాక్కుంటున్నాయి.

"ఈ కుక్క ఆమెదేనా?" అడిగాడు డాక్టర్.

తలూపాను.

ఆయన లోపలికెళ్ళి, ఐదు నిమిషాల తరవాత బైటికి వచ్చి, "పోలీసులకు ఫోన్ చేశాను. కాసేపట్లో వచ్చేస్తారు. ఆ లోపల మీ కుక్కను పరీక్షించాలి. ఏమైంది దానికి?" అడిగాడు.

"ఉదయం వీధిలో ఎవరో, ఏదో తెచ్చి పారేస్తే తిన్నదిట. వెంటనే నాలుగైదు వాంతులు చేసుకుందిట. అప్పటి నించీ చాలా నీరసంగా వుంది. సాయంత్రం నేను ఇంటి కెళితే నౌఖరు చెప్పాడు. వెంటనే మీ దగ్గరికి తెచ్చాను."

ఆయన సాలోచనగా తలూపి, "ఎలర్జీ అయినట్టుంది." అంటూ లోనికెళ్ళి నాలుగు మాత్రలూ, సిరంజిలో ఇంజక్షన్ తీసుకొచ్చాడు.

జాకీ నోరు తెరిపించి. మాత్రలు దాని నోట్లో వేసి, పిరుదులో ఇంజక్షన్ ఇచ్చాడు.

బైట మూగివున్న జనం పరస్పరం మాట్లాడుకుంటున్న మాటలు లీలగా వినిపిస్తున్నాయి మాకు. అంతలో, అక్కడ జీపు వచ్చి ఆగిన శబ్దం వినిపించింది.

పది నిమిషాల తరవాత ఓ పోలీస్ ఇనస్పెక్టర్, ఇద్దరు కానిస్టేబుళ్ళూ కాంపౌండ్లోకి వచ్చారు.

"మీరేనా ఫోన్ చేసింది?" అడిగాడు ఇన్స్పెక్టర్.

డాక్టర్ తలూపి, నా గురించీ, నేనాయనకు చెప్పిన వివరాల గురించీ ఇన్స్పెక్టర్‌కు వివరించాడు.

ఇన్‌స్పెక్టర్ నామీద ఎడతెరిపి లేకుండా ప్రశ్నల వర్షం కురిపించసాగాడు. నాముందు జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పానతనికి.

ఇన్‌స్పెక్టర్ అరచేతిమీద రూలుకర్ర కొట్టుకుని, "ఇంత పెద్ద నగరంలో ఆ స్త్రీ ఆచూకీ తియ్యడం సామాన్య విషయంకాదు." అంటూ చటుక్కున ఆమె కుక్కవైపు చూశాడు.

"ఆఁ! వెరీ సింపుల్. ఈ కుక్కను ఫాలో అవుతూ ఆమె ఇల్లు కనుక్కోవచ్చు" అంటూ కానిస్టేబుల్ని చూసి, "దాన్ని పట్టుకో!" అన్నాడు.

కానిస్టేబుల్ ముందుకు వచ్చి, కుక్కను పట్టుకో బోయాడు. అంతే! అది కాళ్ళకింద స్ప్రింగులున్నట్టు ఒక్క ఎగురు ఎగిరి, గేటువైపు బాణంలా దూసుకు పోయింది.

"అరెరె!" అంటూ కానిస్టేబుల్ అక్కడికి చేరేలోగా, అది రోడ్డునపడి అరక్షణంతో అదృశ్యమైపోయింది.

"యూ ఫూల్!" అరిచాడు ఇన్‌స్పెక్టర్.

కానిస్టేబుల్ చూపులు నేల కరిచాయి.

"వచ్చి చాలాసేపైంది. ఇక నాకు సెలవిప్పిస్తారా?" అడిగాను ఇన్‌స్పెక్టర్‌ని.

"ఆల్‌రైట్! అవసరమైతే మళ్ళీ మిమ్మల్ని కలుసుకుంటాం! మీ చిరునామా చెప్పండి" అన్నాడు నోట్‌బుక్ తెరుస్తూ.

చెప్పాను.

నోట్ చేసుకుని, "ఇక వెళ్ళండి" అన్నాడు.

డాక్టర్ ఫీజు చెల్లించి, బ్రతుకు జీవుడా అనుకుంటూ అక్కణ్నించి బైటపడ్డాను.

2

నా వెంట జాకీ వుండటంవల్ల కాలినడకనే ఇల్లు చేరక తప్పలేదు. వరండాలో కూర్చుని నాకోసం ఎదురు చూస్తున్నాడు నౌఖరు శంకరయ్య.

"ఇంత ఆలస్యమైందేమిటి బాబూ? మందు పుచ్చుకో డానికి మారాంచేసిందా జాకీ? ఇప్పుడే వంట పూర్తయింది. రండి, భోంచేద్దురుగాని" అంటూ నా చేతులోంచి గొలుసందుకున్నాడు.

అంతలో, వెనక-"కుంయ్, కుంయ్!" మన్న చప్పుడు వినిపించి, చటుక్కున వెనుదిరిగి, నివ్వెరబోయాను.

రాణీ!

గట్టిగా తోకూపుకుంటూ మా దగ్గరికి వస్తోంది.

"ఇదెక్కడిది బాబూ?" అడిగాడు శంకరయ్య నోరు తెరిచి.

"డాక్టర్ ఇంటిదగ్గర జాకీతో దానికి జోడు కుదిరింది. మా వాసన పసిగడుతూ ఇక్కడివరకూ చేరి వుంటుంది. లోపలికి తీసికెళ్ళు" అన్నాను ఉదయం పోలీసుల కప్పగిద్దామని.

శంకరయ్య దాని గొలుసందుకుని లాగబోయాడు.

అంతవరకూ కుఁయ్, కుఁయ్ మంటున్నదల్లా ఒక్కసారి గుర్రుమంది.

వెంటనే గొలుసు వదిలి వెనక్కి తగ్గాడతను.

"నువ్వు జాకీని లోనికి తీసుకెళ్ళు. దాన్ని బాత్‌రూంలో బిగించి వస్తాను. రేపు ఎవరి కప్పగింగాలో వారి కప్పగిద్దాం!" అన్నాను దాని గొలుసందుకుంటూ.

శంకరయ్య జాకీతో లోనికెళ్ళిపోయాడు.

రాణీని ఇంట్లోకి తీసుకెళ్ళి, నా బెడ్‌రూంకు అటాచ్ వున్న బాత్‌రూంలో వదిలి తలుపు మూశాను.

"భోజనం తియ్యమంటారా బాబూ?" అడిగాడు శంకరయ్య.

తలూపాను వాష్‌బేసిన్‌లో చేతులు కడుక్కుంటూ.

రాత్రి పదిగంటల వరకూ బాత్‌రూంలో బంధించబడ్డ రాణీ కూనిరాగాలు తీస్తూ, కాళ్ళతో తలుపును గీరుతూ నానా రభసాచేసి, ఇక బైటపడే సూచనలు కనిపించడం లేదనుకుందేమో, కిమ్మనకుండా ఊరుకుంది.

భోజనం చేసి, పక్కమీద వాలాను. శంకరయ్య బైట చావిడిలో పడుకుంటాడు. పక్కమీద వాలగానే, నా ఆలో

చనలన్నీ ఆమె చుట్టే కందిరీగల్లా పరిభ్రమిస్తున్నాయి.

చాలా సేపటికి నిద్రాదేవి కనికరించి నన్ను సుషుప్తావస్థలోకి తీసికెళ్ళింది.

నిద్రపోయినా, ఆమె నా కలలోనూ ప్రత్యక్షమైంది. మస్తిష్కమనే టెలివిజన్ స్క్రీన్‌మీద రంగు రంగుల దృశ్యాలు ఒకదానివెంట మరొకటి కదిలిపోతున్నాయి. అప్పుడు చూశాను ఆ చిత్రమైన స్వప్నం.

అది ఓ గుడి ప్రాంగణం! ఆ ప్రాంగణంలో కళాత్మకంగా నిర్మించిన ఓ కళ్యాణ మంటపం! మంటపమంతా పచ్చని మామిడి తోరణాలతో, అరటి బోదెలతో రంగు రంగుల బల్బులతో కనుల విందుగా అలంకరించి వుంది!

ఓపక్క వేదపండితులు మంత్రాలు ఉచ్ఛరిస్తున్నారు మరోపక్క సన్నాయి పితూరీలు మోగుతున్నాయి. వారి మధ్య హోమగుండం ముందు పెళ్ళిపీటలపైన నేనూ, ఆమే కూర్చుని వున్నాం!

అంతలో పండితులు మంగళసూత్రం వుంచిన వెండి పళ్ళెం నా ముందుకు చాచి, మూడు ముళ్ళు వెయ్యమని పురమాయించారు. నేను మంగళసూత్రం అందుకుని లేచి, ఢమ ఢమ వాయిద్యాల మధ్య ఆమె మెళ్ళో మంగళసూత్రం కట్టేశాను.

అంతలో, గర్భగుడిలో వేలాడుతున్న ఇత్తడి గంటలు వాటంతటవే మర్రి ఊడలా ఊగుతూ గణగణ మ్రోగ సాగాయి.... ఆ శబ్దానికి చటుక్కున నా నిద్ర మేల్కొంది.

ఐనా, ఇంకా ఆ గణ గణ శబ్దం వినిపిస్తూనే వుంది. ఇంకా కలగంటున్నానా? అనుకుంటూ చెవులు రిక్కించాను. కలకాదు. నిజమే! గదిలో ఆగకుండా మోగుతున్న కాలింగ్ బెల్ శబ్దమది!

చటుక్కున లేచి కూర్చుని, మంచం పక్క టీపాయ్ మీది టైంపీస్ వైపు చూశాను. రాత్రి రెండు గంటలు. ఇంత రాత్రి ఎవరొచ్చారబ్బా? అనుకుంటూ లేచి, తలుపు వైపు నడిచాను. అప్పుడు జ్ఞాపకం వచ్చింది.

రెండు రోజుల క్రితం హోస్పేట నుంచి నా మిత్రుడు రాసిన ఉత్తరం: ఈ రోజు హైదరాబాదు వస్తున్నట్టూ, నా దగ్గరే బస చెయ్యబోతున్నట్టూ రాశాడు. బహుశా, అతనే అయుంటాడనుకుంటూ, గడియ లాగి తలుపు తెరిచి కొయ్యబారిపోయాను.

గుమ్మంలో నిల్చున్నది నా స్నేహితుడు కాదు.

ఆమె!

కలకాదు కదా? అనుకుంటూ కళ్ళు నలుపుకుని మరీ చూశాను.

సందేహం లేదు.

ఆమే!!

"మీరా!?" అనగలిగాను మరో మాట పెగలక.

తలూపింది

ఐతే, ఇప్పుడామె మొహం మొదటిసారి నేను చూసినట్టు అరవిరిసిన లేగులాబీలా లేదు. పసివాడి, రేకులు రాలిన రోజా పుష్పంలా వుంది. ఆ కళ్ళల్లో ఇప్పటికీ ఆ భయం, బెదురూ స్పష్టంగా ద్యోతకమౌతున్నాయి. నిద్రాహారాలు లేక బాగా డస్సిపోయినట్టు తోస్తోంది

"రండి, లోపలికి రండి," అన్నాను తలుపు కడ్డు తొలుగుతూ.

ఆమె లోపలికి వచ్చి, చటుక్కున తలుపు మూసేసింది.

"నా అడ్రస్ యెలా తెలిసింది మీకు?" అడిగాను ఆశ్చ

ర్యంగా.

"మీ పేరు ఆధారంగా టెలిఫోన్ డైరెక్టరీ తిరగేసి తెలుసుకున్నాను."

"కుక్కను నా కప్పగించి, ఆ వ్యక్తిని చంపి, హఠాత్తుగా ఎక్కడికి పారిపోయారు? ఇంతవరకూ ఎక్కడున్నారు?" అడగాను చాలా నిర్మొహమాటంగా.

భయంతో ఆమె కళ్ళు విప్పారాయి. "ఆ వ్యక్తిని నేను చంపానా. అబద్ధం!"

"పోలీసులు మాత్రం అలాగే అనుకుంటున్నారు."

"నిజం! నేనతన్ని చంపలేదు. అదే నిజమైతే ఇలా మీ యిల్లు వెదుక్కుంటూ ఇక్కడికి వచ్చేదాన్నా!"

"మరి యెవరు చంపారు?"

ఆమె గట్టిగా నిశ్వాస వదిలి, చెప్పసాగింది. "సాయంత్రము ఆరున్నర ప్రాంతంలో భోజనం చెయ్యాలనే ఉద్దేశంతో మలక్ పేట చౌరస్తా దగ్గరున్న ఓ ఇరానీ హోటల్లో కెళ్ళాను. ఓ పక్క వరసగా కట్టివున్న కేబిన్స్‌లోని ఓ కేబిన్‌లో కూర్చున్నాను. రాణీ నా వెంటనే వుంది.

బేరర్ వచ్చాక ఆర్డరిచ్చి, ఎదురు చూడసాగాను. అంతలో సరిగ్గా నా పక్క కేబిన్ తలుపు కిర్రుమంటూ తెరుచుకుంది. ఎవరో కూర్చుంటున్న చప్పుళ్ళు వినిపించాయి. ఆ తరవాత తగ్గుస్వరంలో మాటలు కూడా వినిపించసాగాయి.

ఆ స్వరాలని బట్టి, ఇద్దరు ముగ్గురు మగవాళ్ళై వుంటారని ఊహించాను. వద్దనుకున్నా వారి మాటలు నాకు వినిపిస్తూనే వున్నాయి. ఆ మాటల్నిబట్టి ఉదయం పదకొండు గంటల ప్రాంతంలో వారు బొల్లారం కంటోన్మెంట్ దగ్గరున్న ఓ జాతీయ బ్యాంకును దోచుకుని, వాటాలు పంచు

కోదంలో తర్జన భర్జన పడుతున్నారని గ్రహించాను....”

పక్కలో నాటుబాంబు పేలినట్టు అదిరిపడ్డాను. “ఏమన్నారూ? బొలారంలోని బ్యాంకునా?”

“ఔను.”

మై....గాడ్! అదే బ్యాంకులో నేను మేనేజర్‌గా పని చేస్తున్నాను....ఉదయం పదకొండు గంటలకు నా స్వహస్తాలతో సేఫ్‌లోంచి తీసి, క్యాషియర్ కిచ్చిన లక్షా యాభై వేల నగదునే వాళ్ళు దోచుకున్నది!

అప్పుడు బ్యాంకులో అట్టే రద్దీలేదు. ఐదారుగురు కష్టమర్లు వుండివుంటారు. అంతలో హఠాత్తుగా మొహాలకు చేతిరుమాళ్ళు చుట్టుకున్న ముగ్గురు ఆగంతకులు బ్యాంకులో ప్రవేశించి, కత్తులూ, పిస్తోలూ క్యాషియర్ని చూపి బెదిరించి, తోలు బాగ్‌లో డబ్బు నింపుకుని, మమ్మల్ని హెచ్చరిస్తూ పారిపోయారు.

నేను వెంటనే పోలీసులకు ఫోన్ చేశాను. అప్పటినించీ సాయంత్రం ఐదు గంటలవరకూ ఆ గొడవలోనే మునిగి తేలి, ఇంటికి వస్తే జాకీ జబ్బుపడ్డ సంగతి చెప్పాడు నౌఖరు. దాన్ని డాక్టర్ ఇంటికి తీపికెళ్తే మీరు తటస్థపడ్డారక్కడ. ఎంత విచిత్రం. మా బ్యాంకును దోచుకున్న దొంగలే హోటల్లో మీకు తటస్థపడ్డారు!”

“వాళ్ళే అయుంటారు మరి!”

“తరువాతేం జరిగింది?” అడిగాను ఆత్రుతగా.

“వారి మాటల్ని అర్థం చేసుకోగానే చెప్పలేని భయం వేసింది నాకు. అటువంటి గుండెలు తీసిన గజదొంగలకు నేను కేవలం ఒకే ఒక్క అడుగు దూరంలో వున్నానన్న ఆలోచన రాగానే గజగజ వణికిపోయాను.

అంతలో రాణీ తన పంజాలతో, కేబిన్ పార్టిషన్ చెక్కను గట్టిగా గీరసాగింది. నా ప్రాణాలు పైనే పోయాయి. లేచి పారిపోదామనుకుంటుండగానే వాళ్ళు ముగ్గురూ పార్టిషన్ చెక్కమీంచి నా కేబిన్‌లోకి తొంగి చూశారు. నా గుండె లవిసిపోయాయి.

వాళ్ళు తమ కేబిన్‌లోంచి బైటికి రాకముందే, టేబిల్ మీదుంచిన నా హేండ్‌బ్యాగ్ అందుకుని రాణీ గొలుసు పట్టుకుని బైటికి పరుగుతీశాను. అక్కడే పెద్ద పొరపాటు జరిగిపోయింది.

అరిచి గోలపెట్టి వుంటే ఆ సమయంలో అక్కడ కూర్చున్న వాళ్ళంతా కలిపి, ఆ దొంగల్ని పట్టుకునే వారే! అయితే భయంవల్ల నా ఇంగిత జ్ఞానం చచ్చిపోయిందప్పుడు. ఒంట్లో వున్న శక్తి కొద్దీ హోటల్లోంచి బయటపడి, గబ గబ నడుస్తూ ముందుకు సాగిపోయాను.

కొద్దిదూరం వెళ్ళి, చటుక్కున వెనుదిరిగి చూస్తే నా అనుమానం నిజమే అయింది. వాళ్ళు ముగ్గురూ నా వెనకే వస్తున్నారు. దాంతో నాకు ముచ్చెమటలు పోశాయి. సుడి గాలిలా ముందుకు దూసుకెళ్ళాను.

కాసేపయ్యాక పరిసరాలని పరిశీలిస్తే జన సమ్మర్దంలేని వీధిలోకి వచ్చానని తెలిపింది. ఎటు వెళ్ళాలా అని అటూ ఇటూ పరికించాను. అప్పుడు పడింది నా దృష్టి డాక్టర్ విశ్రాలావు ఇంటి బోర్డుమీద. మరేమీ ఆలోచించకుండా ఆ ఇంట్లోకి దూరాను. అక్కడ కనిపించారు మీరు వరండా లోని బెంచీమీద కూర్చుని....”

“ఐతే ఆ వ్యక్తిని ఎవరు చంపివుంటారు?”

“వాడి అనుచరుడే చంపాడనుకుంటాను.”

“ఎందుకూ?”

"వాళ్ళు హోటల్ కేబిన్‌లో కూర్చుని డబ్బు పంపకం విషయంలో తర్జన భర్జన పడుతున్నారు. అందులో ఒకడు ఆ పథకం తానే తయారుజేశాననీ, దోపిడీలో కూడా రిస్కు తానే ఎక్కువ తీసుకున్నాననీ, అందుకని వాటాలో తనకు ఎక్కువ మొత్తం రావాలనీ పేచీ పడుతున్నాడు.

ఆ వ్యక్తి బహుశా, మీ ముందు నాపై దౌర్జన్యం చేసిన వాడే అయుంటాడు. ఆ పెనుగులాటలో నా హాండ్‌బ్యాగ్ కిందపడి తెరుచుకుంది. అందులోంచి బైటపడ్డ .నోట్ల కట్టల్ని చూడగానే వాడి కళ్ళు మెరిశాయి.

నన్ను వదిలేసి, బ్యాగందుకుని పారిపోయాడు. దాంతో నా బ్యాగ్‌ను ఎలాగైనా వాడినించి తిరిగి సంపాయించాలన్న పట్టుదల వచ్చి, దాణీని మీ కప్పగించి, బైటికి పరిగెత్తాను. అదే క్షణంలో బైట నిల్చున్న వాడి అనుచరుల్లో ఒకడు వాణ్ణి షూట్‌చేసి, నా బ్యాగందుకున్నాడు.

ఆ దృశ్యాన్ని చూడగానే భయంతో నా గుండె లవిసి, ఎదురుగా కనిపించిన సందులోపడి పరుగుతీశాను...."

"ఐతే! తిన్నగా ఇంటికెళ్ళకుండా, పోలీసుల్ని కలుసుకోకుండా ఇంతవరకూ ఏం జేస్తున్నారు?"

"భయాతిశయంవల్ల నా మెదడు పూర్తిగా మొద్దుబారిపోయింది. అంతేకాదు, వాళ్ళ దగ్గరున్న నా హాండ్ బ్యాగ్‌లో నా పేరూ, ఇంటి చిరునామా కూడా ఉన్నాయి. దాని ఆధారంగా వాళ్ళు నా ఇంటికి వచ్చి, నన్నెక్కడ చంపేస్తారోనని బెదిరి ఇంటి కెళ్ళలేదు.

బ్యాంకు దోపిడీ జేసింది వాళ్ళేనని నాకు తెలియటమే గాక, వారి మొహాలు కూడా నేను చూశాను గనక, నన్ను తమదారి కడ్డం తొలగించి, సాక్ష్యం లేకుండా చేసుకోవా

ఆ దోపిడీ దొంగ!” అంది ఆమె వణికే కంఠంతో.

“పిచ్చి పిచ్చిగా వాగక! నోరు మూసుకుని పద బైటికి:” అంటూ ఆమెను సమీపించబోయాడతను.

ఆమె మెరుపులా నా వెనక్కి వచ్చి, “మధుసూధన్ గారూ! నన్ను రక్షించండి. డాక్టర్ ఇంటి ముందు ఆ వ్యక్తికి చంపింది కూడా వీడే! వీడి దగ్గర రివాల్వర్ కూడా వుంది” అంది గట్టిగా నా భుజం పట్టుకుంటూ.

బాత్‌రూంలో వున్న రాణీ తన యజమానురాలి కంఠం గుర్తు పట్టిందేమో, గట్టిగా మొరుగుతూ, పంజాలతో తలుపుమీద బాదసాగింది.

“నువ్వు బుద్ధిగా వినే ఘటంలాలేవు. నిన్ను ఎలా దారికి తేవాలో నాకు తెలుసు” అంటూ అతను జేబులోకి చెయ్యి పోనిచ్చి, వెంటనే బైటికి తీశాడు.

ఆ చేతిలో ఇప్పుడు నల్లగా నిగనిగ మెరుస్తోంది ఓ పిస్తోలు!

పరిస్థితి ఆ విధంగా విషమించేసరికి, నాలో తెగింపు వచ్చేసింది. మెరుపులా ఆమెను లాగి, పక్కనే వున్న గోద్రెజ్ టేబిల్ వెనక్కి నక్కాను.

అదే సమయంలో రాణీ పంజా దెబ్బలకు ముందే వదులుగా వున్న బాత్‌రూం తలుపు బోల్టు టక్ మంటూ కిందికి జారింది. మరుక్షణం పంజాతో తలుపు లాగి, చిఱుతలా గదిలోకి దూకింది రాణీ!

అంతే!

“ఢాం!” అన్న శబ్దంతో గది మారుమోగింది.

గదిలోకి దూకిన రాణీ గజం ఎత్తు ఎగిరి, దయనీయంగా అరుస్తూ నేల కూలింది.

“అదే సమయంలో, అ....బ్బా!” అంటూ ఆ ఆగంత

ఆ దోపిడీ దొంగ!" అంది ఆమె వణికే కంఠంతో.

"పిచ్చి పిచ్చిగా వాగక! నోరు మూసుకుని పద బైటికి!" అంటూ ఆమెను సమీపించబోయాడతను.

ఆమె మెరుపులా నా వెనక్కి వచ్చి, "మధుసూధన్ గారూ! నన్ను రక్షించండి. డాక్టర్ ఇంటి ముందు ఆ వ్యక్తికి చంపింది కూడా వీడే! వీడి దగ్గర రివాల్వర్ కూడా వుంది" అంది గట్టిగా నా భుజం పట్టుకుంటూ.

బాత్‌రూంలో వున్న రాణీ తన యజమానురాలి కంఠం గుర్తు పట్టిందేమో, గట్టిగా మొరుగుతూ, పంజాలతో తలుపుమీద బాదసాగింది.

"నువ్వు బుద్ధిగా వినే ఘటంలాలేవు. నిన్ను ఎలా దారికి తేవాలో నాకు తెలుసు" అంటూ అతను జేబులోకి చెయ్యి పోనిచ్చి, వెంటనే బైటికి తీశాడు.

ఆ చేతిలో ఇప్పుడు నల్లగా నిగనిగ మెరుస్తోంది ఓ పిస్తోలు!

పరిస్థితి ఆ విధంగా విషమించేసరికి, నాలో తెగింపు వచ్చేసింది. మెరుపులా ఆమెను లాగి, పక్కనే వున్న గోద్రెజ్ టేబిల్ వెనక్కి నక్కాను.

అదే సమయంలో రాణీ పంజా దెబ్బలకు ముందే వదులుగా వున్న బాత్‌రూం తలుపు బోల్టు టక్ మంటూ కిందికి జారింది. మరుక్షణం పంజాతో తలుపు లాగి, చిఱుతలా గదిలోకి దూకింది రాణీ!

అంతే!

"ఢాం!" అన్న శబ్దంతో గది మారుమోగింది.

గదిలోకి దూకిన రాణీ గజం ఎత్తు ఎగిరి, దయనీయంగా అరుస్తూ నేల కూలింది.

"అదే సమయంలో, అ....బ్బా!" అంటూ ఆ ఆగంత

కుడు కూడా నేలకూలడం విని, నిర్ఘాంతపోతూ లేచి నిల్చున్నాను.

శంకరయ్య చేతిలో దుడ్డుకర్ర పట్టుకుని నిల్చున్నాడు. "లోపల జరుగుతున్న గందరగోళానికి నా నిద్ర మేల్కొంది బాబూ! చప్పుడు కాకుండా లేచి చూస్తే వీడు మిమ్మల్ని బెదిరిస్తూ కనిపించాడు. దుడ్డుకర్రతో పిల్లిలా వచ్చి, తలమీద ఒక్క వేటు వేశాను."

"చాలా మంచి పని చేశావ్! సమయానికి వచ్చి మా ప్రాణాలు కాపాడావు. పాపం, రాణీ తొందరపడి తన ప్రాణాలు పోగొట్టుకుంది. చూడు వెధవ చచ్చాడేమో!" అన్నాను కింద పడున్న ఆగంతకుణ్ణి చూస్తూ.

శంకరయ్య వాడి చెయ్యి పట్టుకుని చూసి, "చావలేదు. స్పృహ తప్పాడు" అన్నాడు.

ఆమె రాణి శవం ముందు కూర్చుని, దాని వీపు నిమురుతూ వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ఆలస్యం చేస్తే వాడు స్పృహలోకి రావచ్చనుకుంటూ గబగబ టీపాయ్‌మీద టెలిఫోన్ని సమీపించాను. పోలీస్ స్టేషన్‌కి రింగ్ చేసి,పట్టరాని ఉద్వేగంతో చెప్పాను. ఉదయం మా బ్యాంకును దోచుకున్న దొంగల్లో ఒకడు యాదృచ్ఛికంగా ఇప్పుడు నా ఇంట్లో స్పృహతప్పి పడున్నాడు.

క్షణాల్లో తన సిబ్బందితో వస్తున్నానని చెప్పాడు స్టేషన్ ఇంఛార్జి.

రిసీవర్ పెట్టేసి, కుక్క శవం ముందు కూర్చుని ఏడుస్తున్న ఆమెను సమీపించి, సానుభూతిగా భుజం తట్టి లేపి, సోఫాలో కూర్చోపెట్టాను.

అంతలో బైట జీపువచ్చి ఆగిన శబ్ద వినిపించింది. ఓ ఇన్‌స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుళ్లూ బిలబిల వచ్చారు లోప

లికి. కింద పడున్న వ్యక్తిని చూడగాచే ఇన్‌స్పెక్టర్ కను బొమలు ముడివడ్డాయి.

"వీడు మాకు బాగా తెలును. ఇదివరకు రెండు మూడు సార్లు దొంగతనం కేసుల్లో జైలు కెళ్ళొచ్చాడు" అంటూ కింద పడున్న పిస్తోలందుకుని, కానిస్టేబుల్ కందించాడు.

అంతలో శంకరయ్య గ్లాసుతో నీళ్ళు తీసుకొచ్చి, వంగి వాడి మొహంమీద చల్లాడు. రెండు నిమిషాల తరవాత కొద్దిగాకదిలి, నెమ్మదిగా కళ్ళు తెరిచాడతను. చుట్టూనిల్చున్న పోలీసుల్ని చూడగానే మళ్ళీ స్పృహ తప్పబోయాడు.

ఐతే ఇన్‌స్పెక్టర్ ఒడుపుగా వాడి కాలర్ పట్టి, నేల మీంచి లేపి నిల్చోబెట్టాడు. కానిస్టేబుళ్ళు వాడి దుస్తులు సోదాచేస్తే తొడుక్కున్న జర్కిన్ లోపల నోట్లకట్టలూ, జేబులో మడతబెట్టిన ఆమె హాండ్‌బ్యాగ్ బైటపడ్డాయి.

"నా డబ్బు! నా బ్యాగ్!" అంటూ ఒక్క ఉదుటున సోఫాలోంచి లేచిందామె.

అంతవరకూ జరిగిందంతా ఇన్‌స్పెక్టర్‌కు వివరించాను. అతను ఆ బ్యాగ్‌లోవున్న చిరునామానూ, డబ్బునూ లెక్క చూపి, "ఈ డబ్బు ఆమెదేనా?" అడిగాడు ఆగంతకుణ్ణి.

వాడు తలూపాడు నీరసంగా.

"ఐతే, బ్యాంకు నించి దోచుకున్న డబ్బెక్కడ దాచారు?" అడిగాడు ఇన్‌స్పెక్టర్ వాడి డొక్కలో కుమ్ముతూ.

"డబీర్‌పురా దగ్గరున్న నా రూంలో దాచాం!"

"నీ మరో అనుచరు డెక్కడున్నాడు?"

"అక్కడే నా కోసం ఎదురుచూస్తున్నాడు."

ఇన్‌స్పెక్టర్ జేబులోంచి కఫ్స్ తీసి, వాడి చేతులకు బిగించి, నన్ను చూస్తూ, "రేపు మీ ఇద్దరి స్టేట్‌మెంట్స్

తీసుకోడానికి పిలిపిస్తాం!" అన్నాడు.

తలూపాను.

కుక్క శవాన్నీ ఆగంతకుణ్ణీ జీపులో వేసుకుని వెళ్ళిపోయారు వాళ్ళు.

ఆమె తేలిగ్గా ఊపిరి వదిలి, తన బ్యాగందుకుని సోఫాలో చతికిలబడింది.

"ఇంత డబ్బు తీసుకుని యింట్లోంచి బైటికెందుకొచ్చారు మీరు?" అడిగాను ఆమె కెదురుగా కూర్చుంటూ.

"ఈ డబ్బు నా భర్తది! బ్యాంకు ద్వారా ఈ రోజే నాకు లభించింది."

"భర్తా!?" అన్నాను ఆశ్చర్యంతో ఆమె బోసిమెడను చూస్తూ.

ఆమె చూపులు దించుకుని, "ఒకప్పుడు నేను వివాహితనే. కానీ, ఇప్పుడు విధవని!! రెండు నెలల క్రితం నా భర్త గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు" అంది శోకతప్త స్వరంతో.

"ఐ....సీ!" అనగలిగాను గుండెమీది బరువేదో తొలగిపోయినట్టు.

తలెత్తి నావైపు చూపిందామె. "ఇంట్లో ఆడవాళ్ళెవరూ లేనట్టున్నారు. మీ ఆవిడ ఊరెళ్ళారా?"

నవ్వి—"నేనింకా బేచిర్ని!" అన్నాను రవంత సిగ్గుపడుతూ.

"అలాగా!" అంటూ నిట్టూర్చి, "మీరు మగవారు. ఆడదాని తోడు లేకున్నా ఈ సమాజంలో నిక్షేపంగా మనగలరు....మగతోడూ, రక్షణా కోల్పోయిన స్త్రీ ఎన్ని అవస్థలూ, ఇక్కట్లూ అనుభవించాల్సి వస్తుందో ఇప్పుడు స్వానుభవంతో తెలుసుకున్నాను. అందుకే....అందుకే....

ఓ నిర్ణయం తీసుకోదలిచాను" అంది.

"ఏమిటా నిర్ణయం? ..." అడిగాను కుతూహలంగా.

* * *

ఇంకా ఏం రాయమంటారు?

ఆమె నిర్ణయం వినగానే నా హృదయవీణను ఎవ్వరో సుతిమెత్తగా మీటినట్టు తోచింది. కారణం, నా నిర్ణయం కూడా అదే గనక! బహూశా, విధి నిర్ణయం కూడా అదే అయుంటుందనుకుంటాను.

అందుకే, ఇప్పుడు మేమిద్దరం అపరిచితులం కాము. వివాహ బంధంలో ముడిపడ్డ ఆలూమగలం!

ఆ విధంగా ఆ రాత్రి నేను కన్నకల అక్షరాలానిజమైంది. చిత్రంగా లేదూ?

అన్నట్టు యింతవరకూ ఆమె పేరే తెల్పలేదు కదూ మీకు?

లత!—శ్రీలత!!! □

ఎలా ఛచ్చేది??



మల్లెపూల మంచం

జొన్నలగడ్డ రామలక్ష్మి

ఎవరో తలుపు తట్టగానే ఆమె ఒక్క పరుగున వెళ్ళి తలుపు తీసింది. తలుపుతీసేక ఎదుట కళ్ళబడిన వ్యక్తిని చూసి నీరసపడిపోయింది.

"లక్ష్మీకాంతం మీ పేరే కదండీ—" అన్నాడతను.

"అవును—" అన్నదామె.

"టెలిగ్రాం—" అన్నాడతను.

ఒక్కసారి ఆమె గుండె అదిరింది. ఇప్పుడు టెలిగ్రాం ఏమిటి? ఎవరిదగ్గర్నుంచి?

"నువ్వే చదువు—అందులో ఏముందో?—" అన్నదామె.

అత డామెవంక జాలిగా చూసి—"మీకు ఇంగ్లీషు రాదా?" అన్నాడు.

"పోనీ అలాగే అనుకో—ముందు అందులో ఏముందో చదువు—"

"ఫాదర్ సీరియస్....అంటే...."

"అర్థం చెప్పక్కర్లేదు—ఇది నా టెలిగ్రాం కాదు. ఎందుకంటే నాకు తండ్రే కాదు—ఆ వరసవాళ్ళెవ్వరూ బ్రతికిలేరు—" అన్నది లక్ష్మీకాంతం.

"మరి లక్ష్మీకాంతం మీరే నన్నారు...." అన్నాడతను.

"ఏదీ ఆ అడ్రసు ఒకసారి నన్ను చూడనీ...." అంటూ టెలిగ్రాం అతడివద్ద నుంచి తీసుకుని చూసి—"నాయనా నీకు ఇంగ్లీషు సరిగా రాదా?" అన్నది.

"ఏమయిందండీ?" అన్నాడు మెసెంజర్.

"ఇది నాకు కాదు: లక్ష్మీకాంతంగారిది. మా యింటికి కుడివైపునుంచి నాలుగో యిల్లు. దీనిమీద MR. S. లక్ష్మీకాంతం అని వుంటే నువ్వు MRS లక్ష్మీకాంతం అని చదివినట్లున్నావు—" అన్నది లక్ష్మీకాంతం.

మెసెంజర్ ముఖం యింత చేసుకుని వెళ్ళిపోయాడు. ఎదుటివాళ్ళ సత్తా తెలుసుకోకుండా మరెన్నడూ తన తెలివి ప్రదర్శించకూడదని అతడు గ్రహించాడు.

లక్ష్మీకాంతం తలుపులు వేసుకుని మరోసారి టైము

చూసుకుని — "అయినా అత దప్పుడే యెందుకు వస్తాడూ—యింకా రెండు గంటలు టయిముంది?" అను కున్నది.

కానీ ఆమె అసహనంతో బాధపడుతున్నది.

ఈ రోజు ఎలాంటిది? జీవితంలో మళ్ళీ యిలాంటి రోజు యెదురురాదు. తన మనసుకు నచ్చిన మగవాడికి తన సరస్వం అప్పగించుకోబోతున్నది. ఎన్నేళ్ళుగానో తీరని కోరికలకు ఈ రోజు రూపకల్పన చేయబోతున్నది.

ఆమెకు సత్యమూర్తి గుర్తుకు వచ్చాడు.

ఏనాటి సత్యమూర్తి?

తను కాలేజీలో చదివే రోజుల్లో అతణ్ణి ఆరాధించింది. అతడు తన్ను ప్రేమించాడు. ఒకరు లేకుండా ఒకరు బ్రతికే దెలా అనుకున్నారు. పెద్దలు ఈ వివాహానికి అంగీక రించలేదు. ప్రేమికులు విడిపోయారు.

ఒకర్ని విడిచి ఒకరు బ్రతకలేమనుకున్నారు. కానీ పదేళ్ళు గడిచినా యిద్దరూ బ్రతికి వుండడమే కాక ఎంతో ఆరోగ్యంగా కూడా వున్నారు.

అనుకోకుండా రెండురోజుల క్రితం ఒక పెళ్ళిలో ఒకరి నొకరు కలుసుకున్నారు.

ఇద్దరూ కుటుంబాలతోనే కలుసుకున్నారు.

అప్పుడు లక్ష్మీకాంతానికి అనిపించింది—యిన్నాళ్ళూ తను బ్రతికింది ఓ బ్రతుకేనా అని!

అలాగని భర్త ఆమెకు ఏ లోటూ చేయడంలేదు. ఆమెకు డబ్బు, హోదా, అందమయిన పిల్లలు—అన్నీ అమిరాయి.

అయితేనే—మనసులో తీరని కోరిక ఒకటి వున్నది. సత్యమూర్తిని చూడగానే ఆ కోరిక పురి విప్పింది. ఒక్క–

సారి.... సత్యమూర్తితో!

అదేం ఆశ్చర్యమో సత్యమూర్తికికూడా లక్ష్మీకాంతాన్ని చూడగానే అటువంటి కోరికే కలిగింది. ఇంకా ఆశ్చర్యమేమంటే తన స్నేహితురాలికి వివాహమైనదని తెలిసుండీ కూడా అతడెలాగో ఏకాంతాన్ని సంపాదించి ఆమెకు తన కోరికను తెలియబర్చాడు.

లక్ష్మీకాంతం అతడిని సానుభూతితో అర్థం చేసుకున్నది. ఆమె సానుభూతిని పెంచే విశేషాలనేకం ఆమెకు అప్పైన తెలిశాయి. అందుకే ఆమె అవకాశంకోసం ఎదురు చూస్తున్నది.

ప్రస్తుతం పిల్లలిద్దరూ ఊళ్ళో లేరు. తాతగారింటికి వెళ్ళారు.

లక్ష్మీకాంతం వాళ్ళనెప్పుడూ అలా ఒంటిగా పంపలేదు. ఇద్దరూ మగపిల్లలు. పెద్దవాడి వయసు ఏడు. రెండోవాడి వయసు ఆరు. వాళ్ళు తల్లిని విడిచి వుండలేరు. కానీ సత్యమూర్తికోసం ఆమె వాళ్ళను తాతగారింటికి పంపేసింది.

ఈ రోజు తను చేసిన ఏర్పాట్లు చూపి సత్యమూర్తి దంగైపోతాడు.

లక్ష్మీకాంతం పడకగదికి నడిచింది. గదిలో అడుగు పెట్టగానే కమ్మని పరిమళం. ఆ పరిమళం అదో రకం మత్తును కలిగించగా—"అయ్యో—సత్యమూర్తీ—నీవు అప్పుడే రాలేదా?" అనుకున్నది.

గదిలో విశాలమైన మంచం. ఆ మంచంమీద వాటిపై మెత్తటి ఫోం బెడ్సు. మల్లెపువ్వులాంటి తెల్లటి దుప్పటి. మత్తెక్కించే మల్లెపూవు. గదిలో వున్నది కృత్రిమమైన సెంటు పరిమళమయితే యిది సహజమయిన అద్భుత పరి

మళం.

లక్ష్మీకాంతానికి వివాహమైన తొలి రోజున కూడా యింత అద్భుతానుభూతి కలుగలేదు. ఈ రోజు యేదో థ్రిల్. అది మాటలకే కాదు—మనసుకు కూడా అందడం లేదు.

అయితే ఆమెకు తెలుసు!

తను తప్పు చేస్తున్నది. తన కిద్దరు పిల్లలున్నారు. భర్త వున్నాడు. సమాజంలో హోదా వున్నది. ఒకనాటి సత్యమూర్తికోసం ఈనాడు అన్నింటినీ వదులుకునేందుకు సిద్ధమవుతున్నది.

అందుకు కారణం లేకపోలేదు. కారణం తలుచుకున్నపుడల్లా ఆమెకు తను తప్పు చేయడం లేదన్న భావం కలుగుతున్నది.

సత్యమూర్తి, తను శారీరకంగా ఒకటికాకపోయినప్పటికీ మానసికంగా భార్యాభర్తలను మించి దగ్గరకు వచ్చారు ఆ రోజుల్లో? భావిజీవితం గురించి ఎన్నో కలలు కన్నారు. తమ కలలు నిజమవుతవని ఆశపడ్డారు.

లక్ష్మీకాంతానికి అడ్వెంచర్ అంటే యిష్టం. సత్యమూర్తికీ అంతే!

అయితే అప్పుడు పెద్దలచాటు పిన్నలు కావడం వలన ఏమీ చేయలేక పోయారు. ఇప్పుడిద్దరు తమకు తామే పెద్దలు.

అయితే....

ఒక్కసారి సత్యమూర్తితో కలిసేక అది పాపమే అవుతుంది. ఇంతవరకూ జీవితంలో తను ఏ పాపమూ చేయలేదు. తను తప్పుచేసినా సరే పాపి పాత్రం కాకూడదు. అందుకు ఏం చేయాలి?

పాపాన్ని పాపంతోనే కడగాలి.

అంటే మరో పాపం చేయాలి.

తనను పాపిని చేసిన ఆ మనిషిని.... ....

"పాపం.... శేఖర్...." అనుకున్నది లక్ష్మీకాంతం.

శేఖర్ ఆమె భర్త.

లక్ష్మీకాంతం మంచంమీద తలగడను కాస్త కదిపింది. తలగడ క్రిందకు చేయి పోనిచ్చింది. ఆమె కోరిన వస్తువు చేతికి తగిలింది. సంతృప్తితో ఆమె కళ్ళు మెరిశాయి. ఆమె ఆ వస్తువును బయటకు లాగింది.

ఒక్కసారి కళ్ళు జిగేల్‌మన్నాయి.

అది ఆరంగుళాల పొడుగున్న చిన్న కత్తి.

పాపం.... శేఖర్ ఇలా జరుగుతుందని ఊహించనైనా ఊహించడు.

లక్ష్మీకాంతం కత్తిని మళ్ళీ తలగడ క్రిందకు తోసేసింది.

2

అతడు ఉప్పురికార్డరు కట్టేశాడు.

చాలా అసహనంగా వున్నదతనికి. టైము చూసుకుని— "ఆఖరికి సెకండ్ల ముల్లు కూడా కదుల్తున్నట్లనిపించడం లేదు—" అనుకున్నాడు.

"సత్యమూర్తీ! తప్పు చేయడానికి కూడా ఇంత అసహనమా?" అన్నదతడి మనసు.

"తప్పు...." అతడు నవ్వుకున్నాడు.

"నేను తప్పంటూ చేస్తే అది కాంతాన్ని వదులుకోవడమే...."

"కాదు.... నీకు పరస్త్రీ వ్యామోహం....—" అన్నది మనసు.

"నాకు పరస్త్రీ వ్యామోహమా?" సత్యమూర్తి ఆత్మ విమర్శ చేసుకున్నాడు.

తను, లక్ష్మీకాంతం ఎన్నోసార్లు ఏకాంతంలో ఒకరి కొకరు దగ్గరగా వున్నప్పుడు తనెప్పుడూ తొందరపడి ఆమెను ప్రోత్సాహించలేదు. ఆమె ఆడది....తను జాగ్రత్త తీసుకోవడం ఆశ్చర్యంలేదు! మగవాడిగా తను ఆమెకు మించి జాగ్రత్త తీసుకున్నాడు.

అది స్త్రీ వ్యామోహమా?

అటుపైన వివాహమయ్యేక ఆమెను తప్ప మరో స్త్రీని కళ్ళ జూడలేదు. అందులోనూ తనకు అవకాశాలు కూడా వచ్చాయి. అందులోనూ ఆఫీసులో మిస్ జూలీ వున్నది. ఆమెకు శీలంమీద, వివాహంమీద ఏమాత్రం నమ్మకంలేదు. అది యెందరో మగవారికి అదృష్టమయింది. ఆ అదృష్టాన్ని తను స్వీకరించలేదు. స్వీకరించాలని అనుకోలేదు. ఆ అదృష్టం పోగొట్టుకున్నానని కూడా అనుకోలేదు. అసలది అదృష్టమనే గుర్తించలేదు

ఎక్కడుంది స్త్రీ వ్యామోహం తనలో!

లక్ష్మీకాంతాన్ని చూడగానే తన మనసు పురి విప్పిన నెమలిలా ఆడుతుంది. ఆమె తనకోసమూ, తనామె కోసమూ పుట్టారు. పెద్దలకు భయపడి అప్పట్లో యిద్దరూ చాలా పెద్ద పొరపాటు చేశారు. ఇప్పుడు దిద్దుకునే అవ కాశం వచ్చింది.

అయితే సత్యమూర్తి అంతరాత్మ అతడిని ఆగకుండా వేధిస్తూనే వున్నది.

"ఒకప్పుడు మీరిద్దరూ యెంతో చనువుగా వుండే వారు. అయితే శారీరకంగా ఒకటి కాలేకపోయారు. అది తీరని కోరికగా నిన్ను వేధిస్తున్నది. ఆ కోరిక తీరితే ఏమీ

వుండదు. అయితే ఆ కోరికలో తప్పు వున్నది...."

"తప్పు....తప్పు...." అనుకున్నాడు సత్యమూర్తి.

తను తప్పుచేస్తే ఆ తప్పును బ్రతకనివ్వడు. తప్పు చేసినవాడిగా తను బ్రతకలేడు. ఎందుకంటే జీవితంలో తనకూ కొన్ని ఆశయాలున్నాయి. ఆ ఆశయాలే సమాజంలో తనని మంచివాడిగా నిలబెట్టాయి.

వివాహితుడయిన ఓ పురుషుడు భార్య కాకుండా పర స్త్రీతో సంబంధం పెట్టుకోవడం తప్పు. ఆ తప్పుకు తనింకో నిర్వచనం ఇస్తున్నాడు. తను తప్పు చేస్తే ఆ స్త్రీ జీవించి వుండదు. అప్పుడు తను పాపి కాడు.

విప్లవకారుడు విజయం సాధిస్తే—దేశద్రోహి అన్న ముద్ర తొలగి దేశభక్తుడవుతాడు. తనూ అదే సూత్రం వర్తింపజేస్తాడు.

సత్యమూర్తి తన యెదుటనున్న బీరువా తెరిచాడు. అందులోంచి ఓ వస్తువు తీశాడు.

కత్తి తళతలా మెరిసింది.

"ఆమె చిన్నె గుండెలో ఎన్నో ఇముడ్చుకుంది. ఇప్పుడు నిన్ను...." అనుకున్నాడు సత్యమూర్తి. అయితే "పాపం నిర్మల...." అని కూడా అతడనుకోకుండా వుండలేకపోయాడు.

3

తలుపు చప్పుడు విని పరుగుపెట్టలేదు లక్ష్మీకాంతం. టైము చూసుకుని—"ఇంకా గంట టైముంది. అతడు ముందుగా రాడు...." అనుకున్నదామె.

నిరుత్సాహంగా వచ్చి తలుపు తీసి—"మీరాః" అన్నదామె.

శేఖర్—ఆ సమయంలో వస్తాడని ఆమె ఏమాత్రమూ అనుకోలేదు.

"మీ రీ వేళ ఆఫీసు నుంచి వచ్చేసరికి పన్నెండవుతుందని అన్నారు...."

"ఏం ముందుగా వస్తే డిజప్పాయింట్ అయ్యావా?" అన్నాడు శేఖర్.

"మీరు వస్తే నేను డిజప్పాయింట్ కావడమా?" అన్నది లక్ష్మీకాంతం. ఆమె యెంతో అమాయకంగానూ బాధగానూ అన్నదా మాటలు.

శేఖర్ ఆమెను దగ్గరగా తీసుకుని—"నీ మనసు చాలా సున్నితం. తెలిసుండీ నేనలాంటి తప్పు చేస్తుంటాను. నిజానికి నేను నిన్ను డిజప్పాయింట్ చేయడానికి వచ్చాను" అన్నాడు.

"ఏమిటండీ" అన్నది ఆమె కంగారుగా.

"కాంతం—ఈ రాత్రంతా నేను ఇంటికి రాను" అన్నాడతను.

ఆమె కన్నుల్లో మరింత బాధను ప్రకటించింది.

"ఎందుకూ అని అడగవేం?" అన్నాడతను.

"అడగడ మెందుకు? మీకు ఎన్నో ముఖ్య వ్యవహారాలుంటాయి. తగినంత కారణం లేనిదే మీరు నన్నువిడిచి వుండరని నాకు తెలుసు" అన్నదామె.

అతడామెను నుదుటిమీద చుంబించి—"నిన్ను భార్యగా పొందడం నా అదృష్టం. ఈ అదృష్టాన్ని నేను పూర్తిగా ఉపయోగించుకుంటున్నట్లు లేదు" అన్నాడు.

లక్ష్మీకాంతం నిట్టూర్చింది.

అతడు బెడ్ రూంవైపు నడిచాడు. లక్ష్మీకాంతం కంగారుగా—"అటు యెందుకు?" అన్నది.

"నా సిగరెట్ లైటర్ మరిచిపోయాను."

"మీరు వచ్చింది దానికోసమే అనుకుంటాను" అన్నదామె.

అతడికా లైటర్ ఆరో ప్రాణం. అదెప్పుడూ జేబులో వుండితీరాలి. అయితే అతడు కాస్త పరధ్యానం మనిషి. చాలాసార్లు అది మరిచి వెడుతూండడమూ, ఆఫీసులో ఇబ్బందిగా ఫీలవడమూ జరుగుతూండేది.

"నేనెందుకు వచ్చానో నీకు తెలుసు. నేనాలశ్యంగా వచ్చే మాటైతే అది నేనే నీకు స్వయంగా చెప్పాలి...." అన్నాడు శేఖర్.

"లైటర్ నేను తెచ్చి యిస్తాను. మీరు యిక్కడే వుండండి" అన్నదామె.

బెడ్ రూంలో ఏర్పాట్లు అతను చూస్తే....ఇంకేమైనా వుందా?

శేఖర్ అక్కడే ఆగిపోయాడు. లక్ష్మీకాంతం లోపలకు వెళ్ళింది. ఆమె దురదృష్టమో ఏమో—ఆమెకది దొరక లేదు.

ఇంకో క్షణంలో—"ఏమిటి ఆలస్యం!" అంటూ అతడు బెడ్ రూంలో అడుగుపెట్టి దెబ్బ తినేశాడు.

ఏమిటి—ఇది తన బెడ్రూమేనా?

గదిలో అడుగుపెట్టగానే ఊహాతీతమైన వాతావరణం.

అక్కడ అన్నింటికీ మించి అతడినాకర్షించినది. మల్లె పూల మంచం. ఆ మంచానికి కాస్త దూరంగా లక్ష్మీకాంతం.

ఆమె ఎదురుచూపులు చూస్తున్నది.

ఎవరికోసం.... ఈ ఏర్పాట్లన్నీ ఎవరికోసం....

తన భార్య పడక గదిని ఇంత మనోహరంగా అలంక

రించగలదా? గదిలో ఇటువంటి వాతావరణాన్ని సృష్టించ గలదా?

ఈ విషయం అతడికి కలలోకూడా స్ఫురించినట్లు లేదు.

"లక్ష్మీ...." అన్నాడతడు.

లక్ష్మీకాంతం మాట్లాడలేదు. తనెప్పుడూ ఇంట్లో యిలాంటి ఏర్పాట్లు చేయలేదు. ఇలా చేయడం ఇదే మొదటిసారి....దీనికి అతడేమనుకుంటాడు. తనేం సమాధానం చెప్పాలి?

"ఏమిటిదంతా?" అన్నాడు శేఖర్.

పట్టుబడిన దొంగలా ముఖం పెట్టిందామె. తేలుకుట్టిన దొంగలా మౌనం వహించిందామె.

శేఖర్ ఆమెను సమీపించి ఆమె తలమీద చేయిపెట్టాడు "నేను నిన్ను నిర్లక్ష్యం చేస్తున్నానుకదూ" అన్నాడు బాధగా.

లక్ష్మీకాంతం మాట్లాడలేదు.

"ఈ రోజు ఉదయం పిల్లలూరికి వెళ్ళారు. ఇంట్లో నువ్వొకతెవే వున్నావు. ఈరోజే నేను రాత్రి కింటికి రాకూడదనుకున్నాను" అన్నాడతడు బాధగా — "చాలా రోజులుగా నేను నిన్ను నిర్లక్ష్యం చేస్తున్నాను. అయితే నన్నాకర్షించాలని నీవు మథనపడుతున్నట్లు ఈరోజే గ్రహించాను."

"ఎలా?" అన్నదామె.

"ఈ ఏర్పాట్లు చూస్తే తెలియండంలేదూ!"

మొదటిసారిగా ఆమెకు భర్తమీద జాలికలిగింది. వెర్రి వాడు — ఈ ఏర్పాట్లన్నీ తనకే అనుకుంటున్నాడు.

"ఈ ఏర్పాట్లు మీకోసమేనని ఎందుకనుకుంటున్నారూ?" అన్నదామె అప్రయత్నంగా.

అతడు పకపకా నవ్వేసి—"నా లక్ష్మి ఈ ఏర్పాట్లు నా కోసం కాక వేరెవరికోసమైనా చేస్తుందని సాక్షాత్తూ ఆ భగవంతుడే వచ్చి చెప్పినా నమ్మను" అన్నాడు.

ఆమె దెబ్బతిన్నది. భర్తకు తనమీద యెంత నమ్మకం, నిజంగా ఈ ఏర్పాట్లు తనకోసం కాదని అతడికి తెలిస్తే ఏమైపోతాడు?

అంతలోనే ఆమె మనసు రాయిగా మారింది. ఇటువంటి తీయని మాటలు తనను మళ్ళీ బానిసను చేస్తాయి. తన కోరికకు యెదురు తిరిగాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ తన నిర్ణయం మారకూడదు. అంతా పథకం ప్రకారం జరిగిపోవాలి.

"మీరు లైటర్‌కోసం వచ్చారు" అన్నదామె.

"అది తలగడ క్రింద వుంచిన గుర్తు" అంటూ అతడు తలగడను కదుపబోయాడు. ఆమె కంగారుగా అతడిని వారించింది.

"ఏం?" అన్నాడతను.

"ఒక అరగంట క్రితమే—నేను మంచం దులిపి వేశాను.... అక్కడేమీ లేదు" అన్నదామె. ఆమె భయం వేరే వున్నది. అతడు కత్తిని చూస్తాడేమోనని ఆమె భయం.

అప్పుడామెకు లైటర్ ఎక్కడున్నదీ గుర్తుకువచ్చింది. పక్కవేసినపుడు తలగడ క్రిందనుంచి తీసి డ్రెస్సింగు టేబిల్ అరలో పెట్టిందామె.

అతడికి లైటర్ అందింది.

శేఖర్ వెళ్ళిపోతూ — "రేపు తప్పకుండా మంచాన్నిలాగే మళ్ళీ అలంకరించాలి. మంచి అవకాశాన్ని పోగొట్టుకున్నానన్న భావం నాలో కలగకూడదు" అన్నాడు.

4

సత్యమూర్తి మరోసారి టైము చూసుకుని—"ఇంకా అరగంట వున్నది" అనుకున్నాడు.

తన భార్య నిర్మల ఎవరో స్నేహితురాలిని కలుసుకోవాలని చెప్పి అరగంట క్రితమే బయటికి వెళ్ళిపోయింది. అయితే ఆమె కలుసుకోబోయే ఆ స్నేహితురాలెవరో అతడికి తెలుసు—శేఖర్.

"సత్యమూర్తి నిట్టూర్చాడు.

నిర్మల అతడిని యెప్పుడూ అనుమానించదు. అతడన్నా అతడి సంస్కారమన్నా ఆమెకు అంతులేని గౌరవమున్నది. అయితే ఆమెలో ఒక్కటే లోపం!

ఏ మగవాడైనా ఆమె తప్ప వేరే లోకం లేదని చెప్పి నమ్మించగలిగితే—ఆమె అతడికి దాసురాలై పోతుంది. ఆడదానిలో అటువంటి బలహీనత వుంటే-దాన్ని ఉపయోగించుకునేందుకు చాలామంది ప్రయత్నిస్తారు. ఎంతమంది అలా ప్రయత్నించారో, విజయం సాధించారో అతడికి తెలియదు.

అసలతడామెగురించి ఎప్పుడు పట్టించుకున్నాడు గనుక.

లక్ష్మీకాంతం తనకు కాకుండా పోయిందన్న బాధ అతడి మనసు నావహించుకున్నది. అతడు నిర్మలతో నిర్లిప్తంగా కాపురం చేశాడు.

పెళ్ళయిన రెండేళ్ళకు వాళ్ళకు ఓ బాబు కలిగాడు. అప్పటికీ సత్యమూర్తి నిర్లిప్తత మారలేదు.

ఓ రోజున నిర్మల అతడితో అన్నది—"నాలో ఏం లోపమున్నది? మీరు నాగురించి ఎందుకు పట్టించుకోరు?"

"నా స్వభావమే అంత—ఇంతకంటే ఎక్కువగా నేనెవరినీ పట్టించుకోలేను" అన్నది సత్యమూర్తి జవాబు.

"ఇందువల్ల ఓ ప్రమాదముంది. నా మనసు ఆదరణను కోరుతోంది. ఆదరణ మీనుంచి లభించాలన్నది నా కోరిక. అలా జరుగకపోతే ఆదరణ యెట్నుంచి లభిస్తే అటువైపు నే నాకర్షించబడతాను. అది నా బలహీనత. నా బలహీనతను మీరే అదుపు చేయండి. అదుపు చేయకపోతే—ప్రోత్సహించిన వారౌతారు."

సత్యమూర్తి ఆమె మాటలు పట్టించుకోలేదు.

ఆమె అదుపు తప్పింది. సత్యమూర్తి అదీ పట్టించుకోలేదు.

అయితే నిర్మల బరితెగించినదానిలా తిరగలేదు. ఆమె ఏం చేసేదో తెలియదు కానీ సత్యమూర్తికి మాత్రం ఆమె ప్రవర్తన అనుమానాస్పదంగా కనబడలేదు. అతను తన్ను అనుమానించడం లేదనీ—మందలించడం లేదనీ ఆమె బాధపడుతున్నది.

ఇప్పుడతడు మొదటిసారిగా ఆమెను అనుమానించాడు. ఆమె హోటల్ గదిలో నిన్న శేఖర్‌ను కలుసుకొనడం చూశాడు. అతడితో సంతోషంగా గడపడమూ చూశాడు.

అప్పుడు అతడిలో ఏ భావాలూ కలుగలేదు.

వెంటనే అతడు లక్ష్మీకాంతాన్ని కలుసుకున్నాడు. ఇద్దరి కాపురాలూ ఒకలాగే వుంటున్నట్లు గమనించాడు. చివరికీ ఒప్పందానికి వచ్చారు.

నిజానికి ఇదే తనకు తొలిరేయి. యాంత్రికమైన శరీరాల కలయిక తొలిరేయి అనిపించుకోదు. మనసారా కోరుకుంటున్న ప్రియురాలితో ఏకాంతం.... అబ్బ....ఎన్నాళ్ళకు లభించింది....

ఆపైన....

సత్యమూర్తి పాంటు జేబు తడుముకున్నాడు.

5

"జీవితంలో ఎన్నడూ ఇటువంటి అసహనం ఎరుగను" అనుకున్నది లక్ష్మీకాంతం విసుగ్గా. సత్యమూర్తి వస్తానని చెప్పిన టైముదాటి అరగంటైంది. అతడింకా రాలేదెందు వల్లనో?

ఈరోజు సత్యమూర్తి, తను—ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటారు. ఒకరికొకరు ఆత్మీయులుగా మారిపోతారు.

ఆపైన ఇద్దరూ కలిసి ట్రావెలర్సు బంగళాకు వెడతారు.

అక్కడ సత్యమూర్తి అన్ని ఏర్పాట్లూ చేశాడు.

శేఖర్, నిర్మల రహస్యంగా ఎవరికీ తెలీకుండా ఈరోజు రాత్రి అక్కడ గడుపుతారు. తాను భర్తను, అతడు భార్యను హత్యచేస్తారు. జీవితంలో ఇన్నేళ్ళ ఆనందం నుంచి తామిద్దరనూ దూరం చేసినందుకు వాళ్ళమీద ఏర్పడిన కసి అలా తీర్చుకుంటారు. శవాలుకూడా రాత్రికి రాత్రి మాయం చేయబడతాయి.

"ఈ పథకంలో ప్రమాదముంది. పాపం....సత్యమూర్తి —అయినా నాకోసం ఇందుకొప్పుకున్నాడు...." అనుకున్నది లక్ష్మీకాంతం.

ఆ తర్వాత....

కొన్నాళ్ళకు తామిద్దరమూ వివాహం చేసుకుంటారు....

మరోసారి టైము చూసుకున్నది లక్ష్మీకాంతం. ఆమె కనులు వాచీ ముళ్ళ పొజిషన్నుని అవగాహన చేసుకునే లోగానే తలుపు చప్పుడయింది.

ఆమె పరుగున వెళ్ళి తలుపు తీసింది.

"లక్ష్మీ...." అంటూ అతడు ఒక్క అంగలో ఆమెను

బలంగా కౌగలించుకున్నాడు. ఆమె ఉక్కిరిబిక్కిరయింది. అయితే అంత ఉక్కిరి బిక్కిరిలోనూ ఆమెకు ఓ విషయం అర్థమయింది.

ఆ పిలుపు అతడిదికాదు. ఆస్పర్శ అతడిదికాదు. మరి....

ఇతడు తన భర్త శేఖర్!

కానీ ఈ పిలుపులోనూ, ఈ స్పర్శలోనూ తేడా వున్నది.

"నీవు నాకోసం ఇంతగా తపిస్తూంటే మూర్ఖుడినై తప్పు దారులు తొక్కలేను. లక్ష్మీ! ఈ క్షణం నుంచీ నేను నీ వాడిని. గతాన్ని మర్చిపోదాం. నేనీ రాత్రి ఓ గొప్పపని చేసి వచ్చాను. నన్ను కోరివచ్చిన స్త్రీకి నీ ఔన్నత్యాన్ని వివరించి నిన్ను వదులుకోలేనని చెప్పి పంపాను. నాకోసం నీవు తయారుచేసిన ఆ మల్లెపూల మంచాన్ని ఈరోజు మన మిరువురం సార్థకం చేద్దాం" అన్నాడు శేఖర్.

లక్ష్మీకాంతం ఆశ్చర్యంగా వింటున్నది. తనకోసం ఈ మంచం అలంకరించానని భ్రమపడ్డంవల్ల అతడిలో యింత మార్పు వచ్చిందా? అంటే తను అతడిపట్ల శ్రద్ధ వహించక పోవడంవల్లనే అతడు పక్కదారులు పట్టాడా? ఇప్పుడతడి కౌగిలిలో ఎంత కాంక్ష వున్నది? ఆ కాంక్ష అతడి శరీరపు వేడినుంచి పుట్టినది కాదు. ఆ కాంక్షలో తనమీద అభిమానం, ఆత్మీయత వున్నవి.

అసలైన భార్యాభర్తల అనుబంధమిది!

లక్ష్మీకాంతానికి తన పొరపాటు అర్థమయింది. ఉన్నట్లుండి ఆమె మనసునుండి సత్యమూర్తి వైదొలగాడు. బహుశా నిర్మల కలుసుకోగా సత్యమూర్తిలోనూ అటువంటి మార్పే వస్తుందేమో!

ఆరోజు రాత్రి లక్ష్మీకాంతం తయారుచేసిన మల్లెపూల మంచం సార్థకతను సంతరించుకున్నది. □

మాయమైన మనిషి

పి. అరుణ

ఆమె యేడవటమే ధ్యేయంగా పెట్టుకున్నట్టు మళ్ళీ యేడవటం మొదలు పెట్టింది.

విసుగనిపించింది. ఆమె కష్టంలోనే మునిగి వుంది. ఆదుర్దా పడుతోన్నది. నిజమే .... అసలు విషయాన్ని

పూర్తిగా చెప్పకుండా ఏడిస్తే నాకెలా వుంటుంది?

"ప్లీజ్.... యేడవకండి.... అంతా వివరంగా చెప్పండి" అన్నాను విసుగ్గా మొహంపెట్టి.

"క్షమించండి డిటెక్టివ్‌గారూ! నా ఏడుపు మీకు విసుగును కలిగిస్తోంది. అయినా యేడవక తప్పటం లేదు. నా యేడ్పు విషయంలో కొంచెం ఓర్పు వహించండి" అన్నది రిక్వెస్టు చేస్తున్నట్టు.

"సరే. మీ యేడుపు ఆగిపోయిన తర్వాతనే మీరు చెప్పదల్చుకొన్నది వివరంగా చెప్పండి."

టేబిల్‌మీది సిగరెట్టు పెట్టె తీసి లైటర్‌తో ఓ సిగరెట్టు వెలిగించాను.

ఆమె కర్చీఫ్‌తో కళ్ళను తుడుచుకుని ఓసారి నాకేసి చూసింది. అప్పుడు ఆమె యేడుపు ఆపుకొనే ప్రయత్నంలోనే వున్నది.

ఐదు నిముషాల క్రితమే ఆమె నా గదిలోకి వచ్చింది. వస్తూనే తను గొప్ప కష్టంలో వున్నట్టూ తనకు నేను సహాయపడాలనీ అనేసి వెంటనే యేడవటం మొదలు పెట్టింది.

"ఇక చెబుతారా?" అన్నాను.

"సారీ....మీకు కొంచెం ఇబ్బంది కలిగించాను. ఇప్పుడు నా దుఃఖం ఆగిపోయింది. నేనెందుకు వచ్చానో చెబుతాను" అని ఆమె ఇలా చెప్పటం మొదలుపెట్టింది:

"నా పేరు శైలజ. నాకు మార్కండేయులుతో ఎనిమిదేళ్ళ క్రితం పెళ్ళయ్యింది. ఆయనకు ఒక ఫాన్సీ షాపు, నాలుగు భవనాలు వున్నాయి. ఆయన రెండ్రోజులనించి కనిపించటంలేదు. అందుకే మీ దగ్గరకు వచ్చాను" అన్నది.

"పోలీసు రిపోర్టు ఇచ్చారా?" అని అడిగాను.

"ఇవ్వలేదు. మీరు ఇవ్వమంటే ఇస్తాను. పోలీసులు సరిగా ఇన్వెస్టిగేట్ చేసి ఆయన్ని వెతికి తీసుకువస్తారని నాకు నమ్మకం లేదు. అందుకే రిపోర్టు యివ్వలేదు" అన్నది శైలజ.

"సరే... నాకు ఆ కేసుగురించిన వివరాలు చెప్పండి. రెండ్రోజుల క్రితం ఆయన ఎన్ని గంటలకు యిల్లు వదిలి వెళ్ళిపోయాడు? వెళ్ళేముందు తను ఎక్కడికి వెళుతున్నదీ మీకు చెప్పాడా?"

ఆమె ఒక్క నిమిషం ఆలోచించి "రెండ్రోజుల క్రితం మధ్యాహ్నం ఒంటి గంటకు ఆయన ఇంట్లోనించి బయల్దేరాడు. ఆయనకి యెక్కడికయినా బయల్దేరినప్పుడు నాతో చెప్పే అలవాటు లేదు. అలా వెళ్ళిన మనిషి ఇంతవరకూ తిరిగి రాలేదు. నాకు భయంగా వున్నది" అన్నది మళ్ళీ కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుని—

"మీరెందుకు భయపడుతున్నారు? మీరిలా భయపడటానికి తగిన కారణ మేదయినా వున్నదా?"

"భర్త ఇల్లువదిలి రెండురోజుల తర్వాతకూడా ఇంటికి తిరిగి రాకపోతే యే భార్య భయపడకుండా వుంటుంది?" అన్నదామె—

"నా ఉద్దేశం అదికాదు....ఆయన ఏదయినా వూరు వెళ్ళి వుండవచ్చు హటాత్తుగా—మీతో చెప్పే అవకాశం ఆయనకు దొరకలేదేమో."

"ఎంత అవకాశం దొరకలేదని అనుకున్నా యెక్కడినించయినా మా ఇంటికి ఫోన్ చెయ్యవచ్చు. ఫోన్‌చేసే అవకాశం కూడా లేదంటే నేను ఒప్పుకోను"

"సరే....మరోలా అనుకోవద్దు ఈ ప్రశ్న అడుగుతున్నందుకు—ఇంతకీ ఆయన కేరెక్టర్ యెలాంటిది? మీకు

తెలిపి ఆయనకు ఇతర ఆడవాళ్ళతో సంబంధాలున్నాయా?" అనడిగాను సిగరెట్‌ను యాష్‌ట్రేలో నొక్కి——

నేనలా అడగ్గానే ఆమె మొహం అదోలా అయింది. నావైపు సూటిగా చూస్తూ "ఆయన్ని ఈ విషయంలో అనుమానించటమంటే శ్రీరాముడిని అనుమానించటమే అవుతుంది డిటెక్టివ్‌గారూ....ఆయనకు పరాయి ఆడవాళ్ళ మీద యెటువంటి వ్యామోహమూ లేదని నేను నమ్మకంగా చెప్పగలను. ఆయన రాత్రిళ్ళు రెండు గంటలకు ఇంటికి వచ్చినా నన్ను నిద్ర లేపకుండా వుండలేరు. ఆయనకు నామీద వున్న ప్రేమకు యింతకంటే సాక్ష్యం యింకేం కావాలి?" అన్నది.

బలవంతంగా వస్తున్న నవ్వును ఆపుకున్నాను.

"రాత్రి రెండు గంటల సమయంలో మిమ్మల్ని నిద్ర లేపిన కారణంగానే ఆయనకు యితర స్త్రీలతో సంబంధం లేదని మీరు నిర్ణయించుకున్నారా?" అన్నాను.

"కాదు. ఇంకా కొన్ని పరీక్షల్లో కూడా ఆయన నెగ్గాడు. ఎలాగంటే మాకువున్న ఫాన్సీ షాపుల్లో సేల్స్‌గరల్స్‌గా ఇద్దరు అమ్మాయిలు పని చేస్తున్నారు. వాళ్ళిద్దరినీ నేను చూశాను. అందంగానే వుంటారు. ఆయన వాళ్ళిద్దరితో ఏదయినా సంబంధం పెట్టుకుంటాడేమోనని తెలుసుకోటానికి ఆ షాపుల్లో పనిచేసే ఇద్దరు మనుషులను నియమించాను. వాళ్ళు మూడు నెలలు ఆయన్ని గమనించి వాళ్ళ గురించి ఆయన ఏ విధమైన ఆసక్తినీ చూపటంలేదని నాతో చెప్పారు. అందువల్లనే నేను ఆయన్ని నమ్మాను. కాబట్టి మీరు యీ యాంగిల్‌లో ఆలోచించవలసిన అవసరంలేదు" అని చెప్పేసింది.

"సరే. మీరు చెప్పినదానికి నేను ఒప్పుకుంటున్నాను.

మరో యాంగిల్‌లో యిప్పుడు ఆలోచించక తప్పదు. అదే శత్రువుల యాంగిల్. మార్కండేయులుగారికి శత్రువులు వున్నారా?"

"శత్రువులు అనగానే ఆమె ఉలిక్కిపడి "నాకు తెలిసి ఆయనకు శత్రువులు లేరు. ఆయన వ్యాపారం కూడా ఎవరికీ పోటీ వ్యాపారం కాదు. కాబట్టి ఆయనను శత్రువులు లేనట్టే" అన్నది.

ఆశ్చర్యంగా అనిపించింది.

ఆయన ఏకపత్నీవ్రతుడు. ఆయన అజాతశత్రువు. మరి రెండ్రోజుల క్రితం యిల్లు వదిలి వెళ్ళిన మనిషి ఏమయ్యాడు?

ఏమో! ఏదయినా కావచ్చు. పరిశోధన జరిపితే కాని ఏ విషయమూ తెలియదు.

"ఆల్‌రైట్. ఈ కేసును నేను తీసుకుంటున్నాను. వీలైనంత త్వరలో మీ భర్తను ఎక్కడవున్నా వెతికి తీసుకువచ్చి మీ ముందు వుంచుతాను" అన్నాను.

"థాంక్‌యూ డిటెక్టివ్. మీ ఫీజు ఎంతయినా ఫర్వా లేదు. నాకు ఆయన కావాలి. భారత ఆడదానికి మొగుడే కదా ఎదురుగా వుండే దేవుడు. ప్రస్తుతానికి మూడువేలు తీసుకోండి. తర్వాత ఎంత కావాలో అడిగి తీసుకోండి" అని ఆమె నాకు హాండ్ బ్యాగ్‌లోనించి డబ్బు తీసి ఇచ్చింది.

తర్వాత "మీరు అడుగుతారని నాకు తెలుసు. అందుకే ఇవి కూడా తీసుకువచ్చాను" అని మార్కండేయులు పాస్ పోర్టు సైజు ఫోటో—ఫ్యాన్సీ షాపుల ఎడ్రసులు వున్న చిన్న స్లిప్ కూడా ఇచ్చింది. దాని వెనుక ఆమె యింటి ఫోన్ నెంబర్ కూడా వున్నది ఎడ్రసుతో—

"ఇక మీరు వెళ్ళండి. నేను మీకు ఫోన్ చేసి ఎప్పటి సమాచారం అప్పుడు అందజేస్తాను" అన్నాను.

ఆమె మరోసారి నాకు థాంక్స్ చెప్పి యేడుపు పొంగి వస్తుండగా గబగబా బయటకు వెళ్ళిపోయింది.

2

'రోజా ఫాన్సీ ఎంపోరియం' ముందు స్కూటర్ దిగాను.

షాపులోకి నడిచాను. ఓ గంట క్రితం వరకు బాగా వర్షం కుర్సి ఆగిపోవటంవల్ల జనం ఇంకా షాపింగ్‌కి బయల్దేరలేదు.

అందుకే ఆ షాపు ఖాళీగా వుంది.

"ఏం కావాలి?" అడిగిందో అమ్మాయి.

మగవాళ్ళను మత్తెక్కించే అందం. పుష్టిగా, బలంగా వుంది. మంచి వంటిరంగు. బాగా అలంకరించుకున్నది. ఇలాంటి అందమైన సేల్సుగర్ల్‌ని యేమీ చెయ్యకుండా వదిలిపెట్టాడంటే ఆ మార్కండేయులు నిజంగా శ్రీరామ చంద్రుడే అనుకోవాలి.

"మార్కండేయులు కావాలి" అన్నాను.

"ఆయన ఊళ్ళోలేరు" అన్నదా అమ్మాయి.

"ఎక్కడికి వెళ్ళాడు?"

"తెలీదు"

"ఎప్పుడొస్తాడు?"

"తెలీదు. ఆయన ఎక్కడికి వెళుతున్నదీ ఎవ్వరితోనూ చెప్పలేదు" అన్నాడో యువకుడు! అతను కూడా ఆ షాపు లోనే పని చేస్తున్నాడు.

అప్పుడు నేను నా పరిశోధనకు కావలసిన వివరాలను సేకరించటం మొదలుపెట్టాను.

"ఆయన భార్య నా సహాయం కోరింది. మీరు నేను అడిగే ప్రశ్నలకు సరయిన జవాబులు యిస్తే ఆయన ఎక్కడ వున్నాడో నేను తెలుసుకోగలుగుతాను...."

"అడగండి. ఆయన మాయమైపోవటం మాకూ్కడా బాధగా వున్నది" అన్నాడతను.

"ఆయనకు ఎవరయినా శత్రువులు వున్నారా?"

"లేరు."

"ఈ మధ్య ఆయన ఎవరితోనైనా గొడవపడిన సంఘటన ఏదయినా మీకు తెలుసా?"

"అవును. వారం రోజుల క్రితం ఈ షాపులోనే ఓ గొడవ జరిగింది" అని అతను ఆమెకేసి చూశాడు.

ఆ అమ్మాయి తల దించుకున్నది.

"ఫర్వాలేదు చెప్పు. నువ్వు చెప్పే విషయం నా పరిశోధనకు సహకరించవచ్చు" అన్నాను.

అప్పుడు అతను "వారం రోజుల క్రితం సాయంత్రం మా షాపుకు ఒకాయన వచ్చాడు. సెంటు బాటిల్ కావాలని అడిగాడు. ఈ అమ్మాయి బాటిల్ ఆయనకు ఇచ్చింది. ఆయన బాటిల్‌ని అందుకుంటూ అమ్మాయి చేతిని పట్టుకున్నాడు. మా సేల్స్‌గర్ల్ అరిచి అతన్ని తిట్టింది. అప్పుడు ప్రొప్రయిటర్ ఇక్కడే వున్నాడు. ఆయనకు ఈ విషయం తెలియగానే ఆ కస్టమర్ చెంపమీద బలంకొద్దీ కొట్టాడు. ఆయన కిందపడ్డాడు. తర్వాత లేచి మా ప్రొప్రయిటర్‌గారి అంతు చూస్తానని కేకలు వేసుకుంటూ వెళ్ళాడు" అన్నాడు.

"గుడ్. ఇంతకీ ఆ కస్టమర్ ఎవరో నీకు తెలుసా?"

"తెలుసు. ఈ రోడ్డు చివర ఓ నీలంరంగు డాబా ఇల్లు వుంది. ఆ ఇంట్లోనే వుంటాడాయన. ఆయన పేరు జోగి

రాజు. ఆయనకు భార్యలేదు. టూత్ పౌడర్ ఇండస్ట్రీ వుంది."

అతనికి థాంక్స్ చెప్పి బయటకు వచ్చాను.

నిముషం తర్వాత జోగిరాజు ఇంట్లో వున్నాను. నేను వెళ్ళేసరికి ఆయన ఇంట్లోనే వున్నాడు.

నన్ను నేను పరిచయం చేసుకుని తర్వాత "రోజా ఫాన్సీ ఎంపోరియం ప్రొప్రయిటర్ మార్కండేయులును మీరేం చేశారు?" అని అడిగాను.

ఆయన సన్నగా-చాలా బలహీనంగా వున్నాడు.

"నేనేమీ చెయ్యలేదు" అన్నాడాయన.

"ఆయన అంతు చూస్తానని బెదిరించారు కదూ."

"అవును. బెదిరించాను. అప్పుడు నేను బాగా తాగి వున్నాను. అందువల్లనే మైకంలో ఆ సేల్స్‌గర్ల్ చెయ్యి పట్టుకున్నాను. మైకం వదిలిన తర్వాత ఆలోచిస్తే నేనెంత తప్పుచేశానో అర్థమయింది. అందుకే మార్కండేయులు నన్ను కొట్టినా ఆయన్ని నేనేమీ చెయ్యదల్చుకోలేదు" అన్నాడు జోగిరాజు.

ఆయన నిజమే చెబుతున్నాడని అనుకున్నాను. బయటకు వచ్చాను.

స్కూటర్ దగ్గర నిల్చుని ఓ సిగరెట్టు కాల్చిన తర్వాత నా పరిశోధన మళ్ళీ ఏ వైపునించి మొదలు పెట్టవలసింది నిర్ణయించుకున్నాను.

ఇంట్లో నించి బయటకు వచ్చిన మార్కండేయులు షాపుకు వచ్చి అక్కడనించి మూడుగంటలు కావస్తున్నప్పుడు వెళ్ళిపోయాడు.

అంటే ఎక్కడికి పోయాడు?

ఎలా పోయాడు?

నడిచి వెళ్ళాడా? ఆటోరిక్షాలో వెళ్ళాడా!

అక్కడికి దగ్గర్లోనే ఆటోరిక్షా స్టాండు వున్నది.

వెళ్ళాను.

నాలుగు ఆటోలు వరుసగా ఆగివున్నాయి.

జేబులోనుంచి మార్కండేయులు ఫోటోతీసి ఆటో వాళ్ళకి చూపించి "రెండు రోజుల క్రితం సాయంత్రం మూడు గంటల సమయంలో ఈ ఫోటోలో వున్న మనిషి మీ ఆటోలో ఎక్కాడా?" అన్నాను.

నలుగుర్లో ఓ మనిషి "అవును సార్! ఈయన రెండు రోజుల క్రితం సాయంత్రం నా ఆటోలో ఎక్కాడు. గవర్నరుపేటలో ఒక ఇంటిముందు దిగాడు" అన్నాడు హుషారుగా.

గట్టిగా గాలి పీల్చుకున్నాను. పరిశోధన యిప్పటికి సరయిన దార్లో పడింది.

"నువ్వు ఆ యింటిని నాకు చూపాలి" అన్నాను జేబులోనించి పదిరూపాయిల నోటును తీసి అతని చేతికి యిచ్చి.

"రండి సార్" అన్నా డతను సంతోషంగా.

పదినిముషాల తర్వాత అతను నాకు ఆ యింటిని చూపించాడు.

ఆ ఇంటికి బయట తాళం వేసివున్నది.

పక్కనే ఉన్న పోర్షన్‌లో ఆ ఇంట్లో ఎవరు ఉంటున్నారని ఎంక్వయిరీ చేశాను.

గిరిజ అనే ఓ పాతికేళ్ళ యువతి ఒంటరిగా ఆ ఇంట్లో

వుంటోంది. ఆమె మహిళా సూపర్ బజార్‌లో పని చేస్తోంది. రెండ్రోజుల క్రితం రాత్రి ఎనిమిది గంటలప్పుడు ఆమె ఓ మగాడితో కలిపి ఎయిర్ బ్యాగ్ భుజానికి తగిలించుకుని బయటకు వెళ్ళిపోయింది. ఆమెతో వెళ్ళిన మగాడు మార్కండేయులని అతని ఫోటోని చూపి పక్కపోర్షన్‌లో వున్న భార్యాభర్త సులభంగా చెప్పారు.

కేసు తేలిపోయినట్టే—శైలజ చెప్పినట్టు మార్కండేయులు రాముడు కాదు కృష్ణుడు.

పాతికేళ్ళ గిరిజతో కలిపి ఎక్కడికో హనీమూన్‌కు వెళ్ళివుంటాడు. అలా వెళ్ళిన అతనికోసం వెతకటం అంటే అంత సులభమైన పనికాదు. కాని—అంతకంటే సులభమైన ఆలోచన ఒకటి తట్టింది.

వెంటనే ఓ దినపత్రిక ఆఫీసుకు వెళ్ళాను.

మార్కండేయులు ఫోటో యిచ్చి అతని ఆచూకీ తెలిపినవాళ్ళు నా ఫోన్ నెంబర్‌కు తెలియబరిస్తే ఐదువందల రూపాయలు యిస్తానని ప్రకటన ఇచ్చాను—నా ఫోన్ నెంబర్‌తో—

3

ఉదయం ఎన్మిమిదిన్నర అయింది.

ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తాను.

"ఈ రోజు పేపర్లో మార్కండేయులనే మనిషి గురించి ప్రకటన వేయించింది మీరేనా?" అడిగారు ఎవరో,

"అవును. నేనే. అతను మీ దగ్గర వున్నాడా?" ఆత్రంగా అడిగాను.

"ఉన్నాడు. నేను హైద్రాబాద్ నించి మాట్లాడుతున్నాను. 'టాప్‌లెస్' హోటలు మూడొందల మూడు

రూం దగ్గరకు రండి. అక్కడ నేను మీ కోసం ఎదురు చూస్తూ వుంటాను. నా పేరు కైలాస్. ఐదు వందలూ మరచిపోకుండా తీసుకురండి" అన్నాడతను.

"గుడ్. అక్కడే వుండండి. నేను మధ్యాహ్నం రెండు గంటలయ్యేసరికి అక్కడ వుంటాను" అని ఫోన్ పెట్టేశాను.

నా ఐడియా ఫలించింది.

వెంటనే హైద్రాబాద్‌కు బయల్దేరాను.

ఒకటీ నలభై కి టాప్‌లెస్ హోటలు రూం నెంబర్ మూడొందల మూడు తలుపు కొట్టాను.

తెరుచుకుంది.

ఎదురుగా ఓ లావుపాటి మనిషి కనిపించాడు.

"మీరేనా కైలాస్" అన్నాను.

"అవును రండి." అంటూ అతను అడ్డు తప్పుకున్నాడు.

లోపలకు వెళ్ళాను.

బెడ్‌మీద వెల్లికింతలా పడుకునివున్నాడు మార్కండేయులు. అతని కాళ్ళు చేతులు కట్టేసివున్నాయి.

పక్కనే వున్న కుర్చీలో ఓ పాతికేళ్ళ యువతి భయంగా చూస్తూ కూర్చుని వున్నది-ఆమె గిరిజ.

కైలాస్ అన్నాడు, "ఉదయం పేపర్లో ప్రకటన చూశాను. నేను ఈ ఎదురుగా వున్న రూములో వుంటున్నాను. ఇతన్ని గుర్తుపట్టి వచ్చి అతనికి ఈ ప్రకటన ఫోటో చూపించాను. అంతే, వీళ్ళిద్దరూ గబగబా ఇక్కడినించి పారిపోయే ప్రయత్నం చేశారు. నాకు అయిదు వందలూ పోతాయని ఇతన్ని ఇలా కట్టి పడేశాను."

"సర్లే. ముందు ఆయన కట్లు తీసెయ్యి" అన్నాను.

క్షణం తర్వాత మార్కండేయులు బంధవిముక్తుడైనాడు.

వెంటనే కైలాస్‌కు ఐదువందల రూపాయిలు యిచ్చి "ఇక మీరు వెళ్ళిపొండి" అన్నాను.

అతను నాకు థాంక్స్ చెప్పి వెళుతూ "సారీ ఫర్ ది ట్రబుల్ ఐ గేవ్ యూ" అని మార్కండేయులుక్కూడా చెప్పి హుషారుగా పాట పాడుకుంటూ వెళ్ళిపోయాడు.

"ఏమిటిదంతా?" అన్నాడు మార్కండేయులు.

అదేమిటో ఆ కేసు ఏమిటో అతనికి క్లియర్‌గా చెప్పాను.

"మైగాడ్. నేను ఏదైనా వూరు వెళ్ళుతున్నట్లు చెప్పకుండా రావటం యెంత పొరపాటైంది. ఐతే నేనిలా గిరిజతో కలిపి వచ్చినట్టు శైలజతో చెబుతారా?" అన్నాడు భయంగా—

"చెప్పక తప్పదు. అది నా ధర్మం" అన్నాను.

"ప్లీజ్. ఆమెతో ఈ విషయం చెప్పకండి. శైలజ దృష్టిలో నేను శ్రీరాముడిగానే వుండాలి. అందుకని నన్ను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు భయపెట్టి డబ్బు పొందాలనే ఉద్దేశంతో ఈ హోటల్ గదిలో బంధించారని చెప్పండి. అలా చెబితే నేను మీకు ఐదువేలు ఇస్తాను. ప్లీజ్" అన్నాడు దీనంగా.

ఐదువేలూ తీసుకొని ఆ భార్యాభర్తల మధ్య కలతలు లేకుండా చేసే బాధ్యత నాకు తప్పలేదు. □

మౌనప్రశ్నలు

బొమ్మిడి అచ్చారావు

ఎవరో నన్ను పేరు పెట్టి పిలవడంతో చటుక్కున వెను తిరిగి చూశాను.

ఎవరో యువతి! నాకేసి చూసి నవ్వుతోంది.

ఎక్కడో చూసినట్టుంది. కాని గుర్తు రావడంలేదు.

అసలు ఆమె నన్ను పిలవలేదేమో! నేనే భ్రమపడ్డానేమో!

కాని భ్రమ కాదని ఆమె తేల్చేసింది. నా దగ్గరగా నడచి వచ్చింది. "మీరు శేఖర్ కదూ?" అన్నది.

"అవును. అయామ్ సారీ. మీరెవరో గుర్తు రావడం లేదు" ఆమె నొచ్చుకుంటుందేమోనని ఓ పక్క చిన్న గిల్టీ కాన్షస్‌నెస్.

ఆమె నవ్వేసింది. "నేనండీ, రాధాబాయిని. మీతో హైస్కూలువరకు చదివాను, ఒకటే క్లాసు. మీరు మా క్లాసుకి మోనిటర్‌గా కూడా చేశారు" అన్నదామె.

ఆఁ! గుర్తొచ్చింది. ఈమె పదిహేనేళ్ళ క్రితం నాతో కలిసి చదువుకుంది. ఇద్దరం పెద్దాపురం లూథరన్ మిషన్ స్కూల్లో చదువుకున్నాం. పదిహేనేళ్ళ కాలం తక్కువదేం కాదు. అదీకాక, అప్పుడు పూర్తిగా పరిణతి చెందని మనసులు. ఎదుగుతున్న మనుషులు. పదహారేళ్ళ వయసులు.

అందునా ఆడపిల్ల కాలంతోబాటు అమ్మ, అమ్మమ్మ అయిపోవటానికి ఈ పదిహేనేళ్ళు చాలు! వయసు తెచ్చిన హుందాతనంతో నిండుగా, పొందికగా, గంభీరంగా సాగిపోయే జీవనదిలా వున్నదామె.

"ఇప్పుడు గుర్తొచ్చానా? అమ్మయ్య, బతికించావు" అన్నదామె చిత్తడిగా నవ్వుతూ.

ఒకప్పుడు ఆమె చిరునవ్వుకోసం, ఆమె కడగంటి వీక్షణం కోసం తపించని కుర్రాడు స్కూల్లో లేడు! ఆమెకు వచ్చినన్ని ప్రేమలేఖలు బహుశా ఏ అమ్మాయికీ ఎప్పుడూ వచ్చివుండవు. ఆమె చాలా స్పోర్టివ్‌గా తీసుకుని వాటిని చించిపారేసేది.

లేకుంటే స్ట్రిక్టుకు మారుపేరయిన మా హెడ్మాష్టరు

చెవిదాకా యీ సంగతి వెళ్తే నాలుగేళ్ళపాటు ఆ విద్యార్థి డిబార్ కావలసిందే! ప్రకాశం హెడ్మాష్టరంటే అంత హడలు. అంతకు మించి భక్తి గౌరవం వుండేవి విద్యార్థుల్లో. ఇప్పుడలాంటి మాస్టార్లే కరువయిపోయారు!

"పెళ్ళయిందా? పిల్లలా?" అనడిగింది.

"అయింది. ముగ్గురు" చెప్పాను.

నీకయిందా అని అడగాలనుకుని ఆ ప్రయత్నం విరమించుకున్నాను.

"మా వారు ఈ వూళ్ళోనే యింజనీరుగా పని చేస్తున్నారు. రెండేళ్ళయింది ఈ వూరొచ్చి. మిమ్మల్ని 'నువ్వు' అని పిలవొచ్చునా?" అన్నది నవ్వుతూ.

చదువుకునే రోజుల్లో ఎన్నడూ 'మీరు' అని మన్నించుకోలేదు. కాలం గడిచి, వయసు మీదపడిన చిన్ననాటి స్నేహానికి కోరి పాత్రలుండవు.

"దానికేం భాగ్యం? అలాగే పిలవండి" అన్నాను.

"నన్ను 'మీరు' అనొద్దు. నువ్వు అని పిలవొచ్చు" కళ్ళలోకి చూస్తూ మనోహరంగా నవ్వింది.

ఎందుకో ఆ నవ్వు నా మనసుని తాకలేకపోయింది. ఈమె అతి చనువు తీసుకోవటం లేదుకదా అనిపించింది ఓ క్షణం. మళ్ళీ చిన్ననాటి చనువుతో ఆమె ఆప్యాయంగా ఆత్మీయంగా ప్రవర్తిస్తుంటే నేను పెడర్థాలు తీసుకుంటున్నా ననిపించింది.

"మీ యింటికి రమ్మని పిలవలేదు...." అన్నది నిష్ఠూరం ధ్వనించే కంఠంతో.

"అలాగే తప్పకుండా రా! ఎప్పుడొస్తావు?"

"ఎప్పుడు రమ్మంటావు?"

"నీ ఇష్టం, ఎప్పుడొచ్చినా సరే! ఇదుగో నా అడ్రసు"

విజిటింగ్ కార్డిచ్చాను.

"అబ్బో, ఆఫీసరు రేంక్‌లో వున్నావన్నమాట! నాకు తెలుసు నీవు చాలా పెద్ద హోదా సంపాదిస్తావని. చదువు కునే రోజుల్లో నీకన్న బ్రిలియంట్ స్టూడెంట్ స్కూల్లో మరొక డుండేవాడు కాదు."

ఆమె ప్రశంసల వర్షం నాకు చాలా యిబ్బందిగా తయారయింది. చివరి పాపకు పాలడబ్బా తెమ్మని రాజ్యం ఆఫీసు కొచ్చేముందు చెప్పింది. అందుకని యీ ఫ్యాన్సీ షాపులో దూరాను—అనుకోకుండా రాధాబాయి తటస్థపడి నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈమెను యింటికి తీసుకువెళ్ళా లన్నా బాధే! ఈమె అతిచనువు చూసి రాజ్యం అపార్థం చేసుకున్నా ఆశ్చర్యంలేదు.

రాజ్యం సంగతి నాకు తెలుసు. ఆమెకు నామీద అపార మైన నమ్మకం, గురి! నేను దారి తప్పనని ఆమెకు బాగా తెలుసు. కావాలని యెవరైనా నామీద కల్పించి చెప్పినా, చెప్పినవాళ్ళనే చివాట్లు వేస్తుంది. నేను నిజంగా దారి తప్పినా, తప్పానని నేనే చెప్పినా నమ్మదు! 'మిమ్మల్ని ఈ వయసులో వరించివచ్చే ఆడదెవత్తి వుంటుంది, పోని స్తురూ!' అని నవ్వేస్తుంది తేలిగ్గా, హాయిగా.

అదిగో, ఆ నమ్మకమే నన్ను అడ్డదార్లు తొక్క నివ్వదు. శీలం అనేది ఆడదాని కెంత ముఖ్యమో, మగ వాడికీ అంతేనని నమ్మేవాడిలో నేను ప్రథముడ్ని. భార్యాభర్తల్లో ఒకరిపట్ల మరొకరికి సదవగాహన వుంటే ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా వారిద్దరి దాంపత్యజీవితం నందనవనంలా గుబాళిస్తుందని నాకు అనుభవ పూర్వకంగా తెలిసిన నిజం!

"నేను వెళ్తాను. మావారు వచ్చేవేళయింది!" అంటూ

వీడ్కోలు తీసుకుని రాధాబాయి వెళ్ళిపోయింది.

పిల్లలెందరో కనుక్కోలేదు—యెక్కడుంటుందో చెప్పలేదు! నా అడ్రసు పట్టుకు తీసుకుంది. ఎంతయినా ఆడది కదా! ఆమెకుండే యిబ్బందులు, పరిధులు ఆమెకుంటాయి.

ఎంత సోషల్‌గా మూవ్ అయే సొసైటీ లేడీసయినా వాళ్ళు తమచుట్టు కొన్ని గిరులు గీసుకుని నియమనిబంధనలేర్పరచుకుంటారనిపించింది నా కా క్షణంలో.

2

"ఇంతాలస్యమయిందేం? ఎక్కడ పెత్తనాలు చేస్తున్నారు!" గుమ్మంలో అడుగు పెట్టగానే శ్రీమతి అథార్టీతో కూడిన పలకరింపు.

"ఓ అమ్మాయి కనిపిస్తేనూ మాట్లాడుతూ వుండిపోయాను."

"ఎవరా అమ్మాయి?" రాజ్యం కంఠంలో ఆసక్తి లేదు.

"చిన్ననాటి స్నేహితురాలు—"

"ఇంటికి తీసుకురాకపోయారా మరి?"

"నీకు భయపడి తీసుకురాలేదు."

"నేను రాక్షసినా, భూతాన్నా భయపడటానికి?"

"అదేం కాదనే భయం. ఎంతైయినా సగటు ఆడదానివి కదా! ఆ అమ్మాయి చాలా అందగత్తె. అసూయపడిపోతావని తీసుకురాలేదు."

"మీకు అమ్మాయిలతో మాట్లాడే ధైర్యం కూడానా! పోదురూ, బడాయి!"

"రామచంద్రా! నిజం చెప్పినా నమ్మవా?"

"నిజం చెప్పితే నమ్ముతాను, మీరు జోక్ వేస్తు

న్నారు...."

"అమ్మాయితో మాట్లాడానని చెప్పటం జోకా?"

"ఎవరైనా చెపితే జోక్ కాదు. మీరు చెపితేనే జోక్! అయినా నాకు తెలీకడుగుతాను, మీకు అమ్మాయిలతో మాట్లాడేటంత ధైర్యమెక్కడిది? ఆడవాళ్ళు కనిపిస్తే ఆమడ దూరం పోతారు. ముఖంలోకి ధైర్యంగా చూపి మాట్లాడలేరు. మొన్న పక్కింటామె అనుకుని నాకు దూరంగా తొలగి పారిపోలేదూ? అయ్యో రామా, నేనే నండీ అని పిలిచేవరకు. 'నువ్వా హిహిహి' అంటూ వెర్రి నవ్వు నవ్వారు. మీ సంగతి నాకు తెలియదేమిటి?"

"బాబోయ్ తీరికూచుని నీతో పెట్టుకున్నా నేమిటి, అసుర సంధ్యవేళ? టీ నీళ్ళు తగలెయ్యి మహారాణీ నా ముఖాన!"

"నీళ్ళ టీ కాక పాల టీ యెక్కడ్నించి వస్తుంది? పాలలో నీళ్ళు కలపటానికి నీళ్ళులేక నీళ్ళలో కొన్ని పాల చుక్కలు కలుపుకొచ్చేస్తున్నాడు మన పాలవాడు."

రాజ్యం జోక్‌కి నవ్వనివాడిది పాపం!

3

"ఎవరొచ్చారో చూడండి" అన్నది రాజ్యం ముందు గదిలోకి వచ్చి.

లోపల వంట గదిలో యెవరో స్త్రీమూర్తి జాడ పొడ కట్టింది. నా మాట విని ఆమె ముందు గదిలోకి వచ్చింది. రాధాబాయి!

"హల్లో, నువ్వా? ఏమిటిలా వచ్చావు?" అన్నాను పలకరింపుగా.

"ఏం రాకూడదా?" అన్నది నిష్ఠూరత ధ్వనించేలా.

నేను తడబడ్డాను—"అబ్బే, యేదో అలవాటుగా

అడిగేశాను, అంతే! రమ్మని నేనే కోరాను కదా!" అన్నాను.

"వచ్చి చాలాసేపయింది. వచ్చినప్పట్నుంచి మన బేబీతో ఒకటే ముచ్చట్లు. పెద్దవాడు, రెండోవాడు స్కూల్నించి వచ్చినప్పట్నించీ 'ఆంటీ ఆంటీ' అంటూ వదలి పెట్టడం లేదు...." గబ గబా చెప్పుకుపోతోంది రాజ్యం.

రాధాబాయి నేను కూచున్న మంచంమీదే ఓ చివరకు కూచుంది. నాకేమో చాలా యిబ్బందిగా మొహమాటంగా వుంది. అది రాజ్యం, నేను నిద్రించే మంచం, దానిమీద పక్క కాస్త నలిగినా సహించదు రాజ్యం. పిల్లలెవరైనా పొరపాటున దానిమీది కెక్కితే వాళ్ళకాపూట దేహశుద్ధి తప్పదన్నమాటే!

అలాంటి రాజ్యం రాధాబాయి మంచంమీద నాకు దగ్గరలో కూచున్నా యేమీ అనుకోలేదంటే చిత్రమే మరి! అయినా యీ రాధాబాయి కేం పిగ్గు లేదు! పెళ్ళయి సంసారం చేసుకుంటున్న నాకు అంత దగ్గరగా కూచుని లేని పోని సమస్యలు సృష్టించటం దేనికి? అదీగాకుండా రాజ్యం ముందరా కుప్పిగంతులు?

రాజ్యం జీడిప్పు పకోడీ వేడి వేడిగా తెచ్చి నాముందుంచింది.

"రాధాబాయి కిచ్చావా?...." అన్నాను ఏదో అనాలికదా అని!

"మర్యాద ముందు పుట్టి ఆ తర్వాత నేను పుట్టానని మా అమ్మ అంటుండేది. మా పుట్టింటి పేరే 'మర్యాద' వాళ్ళు మర్చిపోయారా?"

రాజ్యం వాగ్ధాటికి ఆనందంగా తల వంచేస్తుంటాను ఓడిపోయిన వీరుడిలా.

ఓ అరగంట కులాసాగా కబుర్లు చెప్పి రాధాబాయి వెళ్ళిపోయింది. వెళ్ళేముందు 'మీరిద్దరూ మా యింటికి తప్పకుండా రావాలిసుమా!' అని ఆజ్ఞాపిస్తున్న ధోరణిలో ఆహ్వానించి వెళ్ళిపోయింది.

"ఆమె యెక్కడుంటుందో అడ్రసు చెప్పిందా?" అన్నాను.

రాజ్యం నోరు నొక్కుకుని, "బావుంది సంబడం, మీ ఫ్రెండు కదా, మీకు అడ్రసు తెలియదా?" అన్నది.

"ఫ్రెండయినా చాన్నాళ్ళ తర్వాత మొదటిసారిగా మొన్ననే కలిశాం కదా! అదీ నడి రోడ్డుమీద—ఆమె అడ్రసు నాకెలా తెలుస్తుంది?" అన్నాను.

"సరే, యీసారి వచ్చినప్పుడు కనుక్కుంటా లెండి!" అన్నది.

"అయినా వాళ్ళింటికి మన మెందుకు పోనిద్దూ. ఏదో మాటవరసకి పిలిచి వుంటుంది. నిజంగా రమ్మనే మని షయితే అడ్రసు చెప్పి వుండేది."

"మీ కన్నీ శంకలే! ఏదో తొందరలో మరచిపోయి వుండొచ్చు కదా! మగ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు!" రాజ్యం అలా రాధాబాయిని వెనకేసుకొస్తుంటే రాధాబాయి యెంతగా నా భార్యను ఆకట్టుకున్నదో అర్థమయింది నాకు. వాళ్ళిద్దరికీ గతంలో అసలు పరిచయమే లేదు. కాని యిప్పుడు, జన్మ జన్మాంత బంధ మున్నంత సన్నిహితం అయిపోయారు.

ఎంతయినా ఆడవాళ్ళు!

4

"ఈ రోజు మా యింటికి తీసుకుపోవటానికి వచ్చాను" అన్నది రాధాబాయి.

నేను ఆఫీసు నుండి బయటికొచ్చి స్కూటర్ స్టార్టు చేస్తున్న సమయంలో ఎక్కడినుంచో ప్రత్యక్షమయింది.

"ఏమిటి సర్‌ప్రయిజ్?" అన్నాను స్టార్టు చేసే ప్రయత్నం ఆపుజేసి.

"సర్‌ప్రయిజింగ్ చేస్తే థ్రిల్లింగ్‌గా వుంటుంది కదూ, అందుకని! నే నేది చేసినా అలాగే చేస్తాను!"

"బాగానే వుందిగాని! మీ స్నేహితురాలు లేకుండానా?"

"నా స్నేహితురాలా? ఆమె ఎవరు?"

"ఇంకెవరు? నా భార్య."

"ఓ రాజ్యలక్ష్మిగారా? ఆమెని నీతో మరోసారి ఆహ్వానిస్తాను. ఇప్పుడు నీ కొక్కడికే ఆహ్వానం!"

"ఇది అన్యాయం! నాకన్న కూడా ఆమె నీ కెంతో క్లోజ్ అయింది."

"అఫ్‌కోర్స్! ఆమె నీ తర్వాతనే, నీ కారణంగానే కదా నాకు దగ్గరయ్యింది!...."

"అబ్బ, వాదన పట్టుకుంటే వదలవు. మరి యిద్దరం ఎలా వెళ్తాం? నాకు స్కూట రుండిపోయిందే! నువ్వే ఆటోలో రా, నేను ఫాలో అవుతాను."

"ఎందుకంత భయం? నేను నీ వెనక కూచుంటే నువ్వు మైలపడిపోతావా? నీ ఏకపత్నీవ్రతం మంట కలిపిపోతుం దని భయమా?"

ఆమె మాటలకి నొచ్చుకున్నాను. మరీ యింత ముఖం మీద కొట్టి మాట్లాడుతుం దేమిటి—అనిపించింది.

"అదేం లేదు రాధా! పెళ్ళయినదానివి, నీకు ఇబ్బందిగా

వుంటుందని! చూసేవాళ్ళకు బావుండదనీ అలా అన్నాను."

రాధ మనోహరంగా నవ్వింది.

మరో పది నిమిషాల్లో ఆమె యిస్తూన్న డైరెక్షన్ ప్రకారం స్కూటర్ని ఆమె యింటిముందు ఆపాను.

చిన్న డాబా. ఇండిపెండెంటుగా వుంది. చుట్టూ కాంపౌండ్ వాల్, గేటు వున్నది. లోపలి ఆవరణలో చక్కటి పూలమొక్కలు కుండీల్లో పెరుగుతున్నాయి. సాయంకాలపు చల్లగాలికి తల లూపుతున్నాయి. సన్నజాజి పందిరి సువాసనలతో గుబాళిస్తోంది.

"రా!" అన్నది నవ్వుతూ.

ఆమె వెంట లోపలికి వెళ్ళాను. ఇంట్లో యెవరూ వున్న జాడ లేదు. ఆమే తలుపు తీసి లోపలికి తీసుకు వెళ్ళింది.

హాల్లో కూచోబోతుంటే వారించి, "ఇక్కడ కాదు లోపల కూచుందాం, రా!" అన్నది. అనుసరించాను.

సరాసరి బెడ్ రూంలోకి తీసుకువెళ్ళింది.

"అలా కూచో!" అన్నది బెడ్ చూపిస్తూ. నేను సంకోచించాను. డన్ లప్ పిల్లోస్, బెడ్ వున్న డబల్ కాట్. పైన తెల్లటి మల్లెపూవును ధిక్కరించే దుప్పటి. పైన సన్నజాజి పూలు అక్కడక్కడ చల్లి వున్నాయి.

మత్తెక్కించే వాతావరణం!

ఆమె నా బెడ్ మీద కూచున్నంత తేలిగ్గా నేను ఆ బెడ్ మీద కూచోలేకపోయాను. ముళ్ళమీద కూచున్నట్టు ఒదిగి ఒదిగి కూచున్నాను.

"ఎందుకంత భయం? నీలో చిన్నప్పటి స్థానే భయం, గాంభీర్యం, ముసలితనం చోటు చేసుకున్నట్టు కనిపిస్తోంది. ఫ్రీగా మూవ్ కావటంలేదు."

"అబ్బెబ్బె, అదేం లేదు, అదేం లేదు...." అన్నాను పొడిగా.

ఆమె డిజైన్డ్ గాజుగ్లాసుతో ఫ్రిజ్ నుంచి నారింజరసం షర్బతు చేసి తెచ్చింది.

తీసుకున్నాను. తనూ ఓ గ్లాసు తీసుకుంది.

తర్వాత కొన్ని ఆపిల్సు తెచ్చింది.

"ఇలాగే తింటావా, ముక్కలు కోసి నోటి కందిం చాలా?" అన్నది చిలిపిగా.

నిజంగా అన్నంత పనీ చేస్తుందేమో నని భయం వేసింది. "ఒద్దు, నేనే ముక్కలు కోసుకు తింటాను" అంటూ ట్రేలో వున్న ఫ్రూట్ కటింగ్ నైఫ్ తీసుకున్నాను.

ఆమె నవ్వింది. "అదీ, అలా బుద్ధిమంతుడిలా చెప్పి నట్టు వినాలి. మొహమాట పడకూడదు. నా దగ్గిర తిన టానికి నీ కెందుకు సంకోచం?...." అన్నది దగ్గరగా కూచుంటూ.

సీలింగ్ ఫేన్ తిరుగుతున్నా చెమట్లు పడుతున్నాయి. ఎందుకో రాధాబాయి ఆతిధ్యం నాకు సుఖంగా లేదు. అను క్షణం రాజ్యమే గుర్తొస్తోంది. ఆమె కన్యాయం చేయటం లేదుకదా అనిపించింది.

నా ఊహల్లోకి కూడా మరో ఆడది రావటం నాకు పూర్తిగా నచ్చని పని.

"నేనిక వెళ్తాను" లేచాను.

"అప్పుడే. కాసేపుండరాదూ?" అన్నది లేస్తున్న నన్ను చేత్తో పట్టి గుంజుతూ.

చటుక్కున పక్కమీద పడిపోయి డెకొలాం వున్న ఫ్రేం పట్టుకుని ఆపుకున్నాను. తల కొట్టుకొని పగిలేదే!

అంతా మొండి సరసం!

తలుపులు దగ్గరగా వేసింది. నేను కంగారుగా మళ్ళీ లేచాను. "ఎందుకు తలుపులు వేస్తున్నావు!....." అన్నాను.

"వీధిలోకి అంతా బాహాటంగా కనిపిస్తున్నాం. మా వారు వచ్చే టైం అయింది. పరిచయం చేస్తాను. కాస్త ఆగకూడదా?" అన్నది గోముగా.

"ఈ సారి వచ్చినపుడు! నువ్వే ఆయన్ని తీసుకుని మా యింటికోసారి రా!" అంటూ తలుపులు తెరుచుకుని బయట పడ్డాను.

గేటు వరకు వచ్చి చేయి ఊపింది.

హడావిడిగా స్కూటర్ స్టార్టుచేసి ముందుకి వురికించాను.

5

తెల్లవారలేదు. తలుపుమీద టకటక చప్పుడు!

రాజ్యం లేచి తలుపులు తెరిచింది.

ఎదురుగా పోలీసులు!

"ఆర్. శేఖరంగారి యిల్లు యిదేనా?" అడుగుతున్నారు?

"అవునండి, ఎందుకు?" అన్నది రాజ్యం.

"ఉన్నాడా ఆయన?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

నేను ముసుగుతీసి పడేసి మంచంమీది నుండి లేచి వచ్చాను.

"రాధాబాయి అనబడే నీ ప్రియురాలి భర్తను హత్య చేసిన నేరానికి నిన్ను అరెస్టు చేస్తున్నాను" అన్నాడు ఇన్‌స్పెక్టర్ కిఫ్స్ పైకి తీస్తూ.

రాజ్యం గొల్లుమన్నదీ.

"ఏమిటండీ యిదీ? ఏమీటీ ఘోరం?" అన్నది నన్ను కౌగలించుకుని.

మా యిద్దర్నీ దాటుకుని లోపలికి వెళ్ళి వంకీకి తగిలించివున్న నా పేంటు జేబు తడిమాడు ఇన్ స్పెక్టర్. ఏవో కాగితాలు పైకి తీశాడు.

నేను వింతగా చూస్తున్నాను.

"ఈ ఉత్తరాలు మీ దగ్గరికెలా వచ్చాయి?" అడిగాడు ఇన్ స్పెక్టర్.

నేను మొదటిసారి చూస్తున్నాను వాటివంక.

అవి రాధాభాయి భర్త సత్యం నా పేర రాసినట్టున్న ఉత్తరాలు. తన భార్యతో నేను తిరుగుతున్నాననీ, అది తను సహించి వూరుకునేదిలేదనీ, ప్రతీకారం చేస్తాననీ ఒక దానిలో రాసివుంది.

మరోదానిలో, నువ్వు నన్ను హత్య చేస్తానని బెదిరించిన ఉత్తరం అందింది. "తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు. ముందు నీ అంతు నేను చూస్తాను, చేతనైతే రక్షించుకో!" అని వున్నది.

"ఈ ఉత్తరాలు మొదటిసారిగా యిప్పుడే చూస్తున్నాను నేను!" అన్నాను. నా గొంతు పోడారిపోయింది. ఎవరో నన్ను బాగా ట్రాప్‌చేశారు. హత్య కేసులో ఇరికించేశారు. నేనెవరికీ అన్యాయం చెయ్యలేదు. ఎవరితోను శత్రుత్వం పెట్టుకోలేదు.

"నేనీ హత్య చెయ్యలేదు. నాకేం తెలియదు" అన్నాను ఆవేశంగా. నేను హంతకుడినా? సంఘంలో మర్యాదగా, హోదాగా బతుకుతున్న నేను, ముగ్గురు పిల్లలతో, అనుకూలవతి అయిన భార్యతో ఎవరి జోలీ సొంఠీ లేని నేను

ంతకుడిగా రేపు నలుగురికీ ఎలా మొహం చూపించను?
భార్యా బిడ్డల గతేమిటి? నాకు ఏడుపు వచ్చేస్తోంది.

"ఈ ఆఫీసు ఫైలు నీదేనా?" ఓ ఫైలుతీసి చూపించాడు
ఇన్‌స్పెక్టర్. అది నా స్కూటర్ ఎటాచీలోది. ఇతనికెలా
వచ్చింది? నా బుర్ర గిర్రున తిరిగింది.

నిన్న సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేటపుడు దీన్ని
వెంట తెచ్చాను — మర్నాడు యింటినుంచి సరాసరి ఓ
మీటింగ్‌కి హాజరు కావలసి వుంది. మళ్ళీ ఆఫీసుకి
పోనక్కర్లేకుండా ముందు జాగ్రత్తకు తెచ్చుకున్నాను.
దీన్ని తీసే అవకాశం ఒక్కరికే వుంది. ఆ ఒక్కరు రాధా
బాయి!

"అంతేకాదు, హత్యచేసిన కత్తి పిడిమీద, డెకొలాం
మంచం ఫ్రేంమీద, తలుపు హేండిల్‌మీద మరికొన్ని చోట్ల
నీ వేలిముద్రలు దొరికాయి. అవి నీవేనని రుజువు
చెయ్యటం పెద్ద కష్టమేంకాదు" అంటూ కానిస్టేబిల్సుకి
సైగచేశాడు ఇన్‌స్పెక్టర్.

నన్ను జీప్ దగ్గరకు నడిపిస్తుంటే రాజ్యం చేసిన
హృదయవిదారకమైన ఆక్రందన నేనెన్నటికీ మరిచిపోలేను.

రాధాబాయి యెంత తెలివిగా నన్ను ట్రాప్ చేసింది!
ఫ్రూట్ కటింగ్ నైఫ్‌మీద, డెకొలాం ఫ్రేంమీద, హేండిల్
మీద నా వేలిముద్రలు పడేలా జాగ్రత్తలు తీసుకుంది. నా
ఆఫీసు ఫైలుతీసి పడక గదిలో పడేసింది. భర్తని హత్య
చేసో, చేయించో ఆ నేరాన్ని ఆధారాలతోబాటు నామీదికి
నెట్టేసింది. హత్య చేయటానికి ఉపయోగించిన కత్తి
ఫ్రూట్ కట్టరే అయివుండాలి, అనుమానం లేదు!

నాకు తర్వాత తెలిసింది. గతరాత్రి పన్నెండు పన్నెండు
న్నర మధ్య హత్య జరిగినట్టు, కత్తితో పొడిచి చంపినట్టు,

ఆ సమయంలో అడ్డురాకుండా రాధాబాయికి క్లోరోఫాం మత్తుమందుతో స్పృహ తప్పించి బాత్‌రూంలో పారేసినట్టు—దొరికిన అన్ని ఆధారాలు హంతకుడిగా నన్నే నిరూపిస్తున్నట్టు!

నాకు అంతుబట్టని ఒకే ఒక సమస్య—తేలుకొండీ లాంటి ప్రశ్న. రాధాబాయి యెందుకిలా చేసింది? భర్తని హత్య చేయటానికి కారణమేమిటి? ఆ హత్య నామీద రుద్దటానికి నేనామెకు చేసిన ద్రోహమేమిటి?

6

మర్నాడు రాజ్యం నన్ను సెల్ దగ్గిర కలుసుకొంది. పదిరోజులుగా లంఖణాలు చేసినదానిలా జబ్బుపడిపోయిన దానిలా బాగా నీరసించిపోయి వుంది.

"ఏమండీ, ఏమిటీ ఘోరం? ఎవరు యీ ఘోరం చేశారు? నేను, మన పిల్లలు ఏమయిపోవాలి? మిమ్మల్ని మేము యెలా రక్షించుకోవాలి?" తలని కటకటాల కేసి బాదుకోబోయిన రాజ్యాన్ని వారించాను.

నేను హంతకుడ్ని కాదని త్రికరణశుద్ధిగా నా భార్య నమ్మింది—అంతే చాలు. నాకు ఉరిశిక్ష విధించినా బాధ లేదు.

చటుక్కున నా మెదడులో ఓ ఆలోచన మెరిసింది.

గతరాత్రి నేను తెల్లవారుఝామున రెండుగంటలవరకు టెలివిజన్ చూస్తున్నాను. నాతోబాటు మా యింటి చుట్టుపట్ల పోర్షన్లవాళ్ళు కూడా మా టీవీయే వినోదం పంచే సాధనం కావటంతో అందరూ మా యింట్లోనే చేరి చూస్తారు. వాళ్ళందరూ నేను రాత్రి పన్నెండు—పన్నెండున్నర మధ్య టీవీ చూస్తున్నట్టు సాక్ష్యం వున్నారు. నాకు బ్రహ్మాండమైన ఎలిబీ! హత్య జరిగింది రాత్రి పన్నెండు-

పన్నెండున్నర మధ్యనని డాక్టరు రిపోర్టులో వుంది. నంబర్ వన్!

నంబర్ టూ! నా జేబులో బెదిరింపు ఉత్తరాలున్న సంగతి ఇన్‌స్పెక్టర్‌తో యెవరు చెప్పారు? ఆ చెప్పిన వాళ్ళకి ఆ సంగతి ముందుగానే యెలా తెలుసు?

నంబర్ త్రీ! ఉత్తరాల్లోని దస్తూరి సత్యందేనా?

రాజ్యం చెవిలో యీ మూడు ప్రశ్నలు, ఒకటొకటి ఊదేశాను!

ఆ సమయంలో రాజ్యం కళ్ళల్లో మెదిలిన ఆశ్చర్యం, ఆనందం నేనెప్పటికీ మరిచిపోలేను.

"భగవంతుడు కరుణామయుడండీ! మీరు తప్పక విడుదలవుతారు. నా బొందిలో ప్రాణముండగా మీకు శిక్ష పడనివ్వను. మీ నిర్దోషిత్వాన్ని నిరూపిస్తాను" అన్నది రాజ్యం కళ్ళు తుడుచుకుంటూ. ఆమెలో కార్యదీక్ష, తరతరాల పాతివ్రత్య పవిత్రత ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి నాకు!

ఆ తర్వాత రెండు రోజుల్లోను రాజ్యం అనుకున్నది సాధించింది. ముఖ్యమంత్రిగారికి, కలెక్టర్‌కి, ఐ.జి.పి.కి టెలిగ్రాం ఇచ్చి యీ విషయంలో దర్యాప్తు తీవ్రతరం చెయ్యమని కోరింది. పెద్ద లందరూ రంగంలోకి వచ్చారు.

హత్య జరిగిన రోజు రాత్రి ఎన్నికల ఫలితాలు చెప్పటానికి టెలివిజన్ కేంద్రం వారు ప్రేక్షకులకు రెండు సినిమాలు చూపించారు టీ.వీ.లో. మధ్య మధ్య ప్రసారం ఆపి, ఎన్నికల ఫలితాలు చెప్తుండేవారు. అలా ఆ ప్రసారం తెల్లవారుజామున రెండు గంటల వరకు కొనసాగింది. అప్పటి వరకు సినిమా పిచ్చివున్న మా చుట్టుపట్లవాళ్ళు మా యింట్లో టీ వీ. చూస్తున్నారు.

వాళ్ళ మధ్య నేను! తిరుగులేని ఎలిబీ.

నా జేబులో ఉత్తరాలున్న విషయం రాధాబాయి ఇన్స్పెక్టర్‌తో చెప్పింది. దస్తూరి సత్యంది కాదు. ఆమె ప్రియుడు జాన్సన్‌ది! అతని ప్రలోభంలోపడి భర్తను అడ్డు తొలగించుకోవటానికి అతన్నే ఉపయోగించుకుని, స్నేహితుడినైన పాపానికి నన్ను హంతకుడిగా యిరికించింది.

హత్య చెయ్యబడ్డది ఫ్రూట్ కట్టర్‌తోనే. కత్తితో పొడిచి చంపినవాడు జాన్సన్!

నేను విడుదలయ్యాను. అప్పుడే తెలిసింది. ఎన్నికలో 'తెలుగుదేశం' ఘనవిజయం సాధించిందని! ఆంధ్రదేశానికి మంచి రోజులు వచ్చాయి. న్యాయం గెలిచింది! అందుకే నేను నిర్దోషిగా విడుదలయ్యాను. □



నల్లపిల్ల

ప్రతాప రవిశంకర్



ఆడిటోరియం అంతా జనంతో నిండిపోయి వున్నది.

ముందు వరుసలో అందాలరాణిని ఎన్నిక చేయవలసిన నిర్ణేతలు కూర్చుని వున్నారు.

అందాలరాణి పోటీల్లో పాల్గొనటానికి పన్నెండు మంది యువతులు అక్కడికి వచ్చారు. వారిలో స్వరూప కూడా వున్నది.

ఇప్పుడామె తన అందానికి తుదిమెరుగులు దిద్దుకుంటూ గ్రీన్ రూమ్‌లో కూర్చున్నది.

ఆమె చుట్టూ ఆమె స్నేహితులు అంతరంగికులైన ముగ్గురు నిల్చుని ఆమెకు అందం ప్రదర్శించటం గురించి సూచనలు ఇస్తున్నారు.

స్వరూపకు యిది మొదటి అనుభవం.

ఆమె ధరించిన దుస్తులు చాలా సాధారణమైనవి. ఆ దుస్తులలోనే ఆమె అందం నాలుగు రెట్లకు పెరిగిపోయిందని అక్కడ వున్నవారంతా అనుకున్నారు.

ఒక్కోసారి ఖరీదైన దుస్తులవల్ల కొంతమంది యువతుల అందం తగ్గిపోయే అవకాశం కూడా వుంటుందని స్వరూప ఉద్దేశం.

స్వరూప పెదవులు ఎర్రగా వున్నాయి. ఆమె తన పెదవులకు లిప్‌స్టిక్ పూత పూయలేదు. ఆమె నల్లని కళ్ళు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి.

ఆమె తన చేతికున్న గుండ్రటి వాచీకేసి చూసుకున్నది. ఏడున్నర కావస్తోంది.

గ్రీన్ రూంలో దీపం ప్రకాశవంతంగా వెలుగుతున్నది.

"ఇప్పుడు నీ మనసు ఎలా వున్నది?" ఓ స్నేహితురాలు అడిగింది స్వరూపను.

"గుండె వేగంగా కొట్టుకుంటోన్నది. ఈ అందాల రాణి పోటీల్లో నేను ఎన్నిక కాగలనా అనిపిస్తోంది" దిగులుగా చెప్పింది స్వరూప.

ఆమె భయానికి వాళ్ళు ముగ్గురూ నవ్వారు.

"పూర్ స్వరూ.... నువ్విలా దిగులుపడవలసిన అవసరం ఎంతమాత్రమూ లేదు. నువ్వే అందాల రాణివి. నీకు అందమే కాదు ఆకర్షణ కూడా వున్నది. నువ్వు స్టేజీమీదకు వయ్యారంగా నడుస్తూ వెళ్ళగానే ఆడిటోరియంలో అందరూ నువ్వే అందాలరాణివని వెర్రిగా అరుస్తారు" మరో ఫ్రెండ్ లావణ్య అన్నది.

స్వరూప గర్వంగా స్నేహితులకేసి చూపింది.

ఆడిటోరియంలో కోలాహలం బాగానే వినిపిస్తోంది. స్వరూప గుండె వేగంగా కొట్టుకుంటోంది.

ఆమెకు ఓ గంట క్రితమే స్టేజీమీద ఎలా నడవవలసిందీ, ఎవరో ఇద్దరు వచ్చి సూచనలిచ్చారు.

పది నిముషాలు గడిచాయి.

ఎవరో ఓ యువకుడు గ్రీన్ రూమ్‌లోకి వచ్చాడు. అతని చేతిలో ట్రే వున్నది. ట్రేలో 'మాస్' డ్రింకులు వున్నాయి.

అతను ట్రేను టేబిల్‌మీద వుంచి ఓ బాటిల్‌ను స్వరూపకు అందించాడు. తర్వాత మిగిలిన డ్రింకులను ఆమె ఫ్రెండ్స్‌కు ఇచ్చాడు.

మాస్ డ్రింకు బావుంది.

అతను వాళ్ళకు థాంక్స్ చెప్పి వెళ్ళిపోయాడు.

స్టేజీమీద ఓ లావుపాటి మనిషి అందాలరాణి పోటీలు మరికొన్ని నిముషాల్లో మొదలవబోతున్నాయని—పోటీల్లో పాల్గొనే అందగత్తెలు వరుసగా స్టేజీమీదకు వచ్చి అందరికీ అందాల విందు నియ్యబోతున్నారనీ చెప్పి వెళ్ళిపోయాడు.

పోటీ మొదలయింది.

ముందుగా ఓ యువతి స్టేజీమీదకు వచ్చింది. ఆమె అందం యెవర్నీ అంతగా ఆకర్షించలేకపోయింది. ఆమె

ఖరీరయిన దుస్తులు వేసుకున్నా సహజమైన అందం తక్కు వగా వుండటంతో ఆమెను చూపి నిర్ణేతలు పెదవి విరిచారు.

రెండో యువతి కూడా వచ్చి తన అందచందాలను అందరి ముందు మెలికలు తిరిగిపోతూ ప్రదర్శించి చేతులు జోడించి అందరికీ నమస్కరించి వెళ్ళిపోయింది.

పదిహేను నిముషాలు గడిచాయి.

స్వరూప ముఖంమీదకు చిరునవ్వును తెచ్చుకుని స్టేజి మీదకు బయల్దేరింది.

గ్రీన్‌రూంలోనించి స్టేజీమీదకు వచ్చింది.

అంతే—ఒక్కసారిగా ఆడిటోరియంలో జనం పెద్దగా అరిచారు. కేకలు పెట్టారు.

"బ్లాక్ క్వీన్....బ్లాక్ క్వీన్."

నిర్ణేతలు కూడా స్వరూపను చూపి విభ్రాంతికి లోనయ్యారు.

బంగారు రంగుతో వుండే ఆమె శరీరమంతా నల్లగా బొగ్గులా అయిపోయింది.

ఆడియన్స్ అరుపులతో భయపడి లోపలకు పరుగు దీసిన స్వరూప యెదురుగా అద్దంలో కనపడిన తన వికృత రూపాన్ని చూసుకుని కెవ్వున అరిచి స్పృహతప్పి పడి పోయింది.

2

స్వరూపకు స్పృహ వచ్చేసరికి ఆమె యెదురుగా తల్లి తండ్రి ఇద్దరు చెల్లెళ్ళు ఇంకా కొంతమంది స్నేహితులు కనిపించారు.

ఆమె, కళ్ళల్లోకి ఆశ్చర్యంగా చూస్తున్నారు.

స్వరూప కనురెప్పలు—కనుగుడ్లు—పెదవులు—పళ్ళ

కూడా నల్లగా మారిపోయాయి.

అందాలరాశి స్వరూప హటాత్తుగా నల్లటి దయ్యంలా మారిపోవటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఆమె తన చేతులను—వేళ్ళను చూసుకున్నది. తర్వాత మొహాన్ని చేతులతో దాచుకుని మవునంగా ఏడ్చింది.

తల్లి—తండ్రి ఆమెను ఓదార్చే ప్రయత్నం చేశారు.

ఇంతలో అక్కడికి డాక్టర్ వచ్చాడు.

అందరూ పక్కకు తప్పుకున్నారు.

"ఎలా వున్నది?" అడిగాడు డాక్టర్ స్వరూపని.

ఆమె వెంటనే మాట్లాడలేకపోయింది.

అదే ప్రశ్నను డాక్టర్ మళ్ళీ అడిగిన తర్వాత "మామూలుగానే వున్నది" అన్నది పూడుకుపోయిన గొంతుతో.

"వంట్లో ఏదయినా బాధగా—నొప్పిగా—వుందా?"

లేదన్నట్టు తల వూపింది.

"రియల్లీ వండర్!" అన్నాడు డాక్టర్ నుదుటిమీద వేలితో రుద్దుకుంటూ.

"అవును, డాక్టర్....మాకేమీ అర్థం కావటంలేదు. ఓ మనిషి యిలా వున్నట్లుండి రంగు మారిపోవటం సాధ్యమేనంటారా?" అన్నాడు స్వరూప తండ్రి.

"అదే నాకూ అర్థం కావటంలేదు. ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా జరిగినట్లు నేను వినలేదు."

"బంగారు బొమ్మ....అందాల రాణి పోటీల్లో ఎన్నిక కావాలని అనుకున్నది. కాని యిలా అయిపోయింది. అంతా మా దురదృష్టం. డాక్టర్....నన్ను పోలీస్ కంప్లయింట్ యివ్వమంటారా?" అన్నాడు ఆమె తండ్రి.

"పోలీసు కంప్లయింటా?"

"అవును."

"ఎందుకు?"

"మా అమ్మాయి యిలా వున్నట్టుండి బ్లాక్‌గా మారి పోవటానికి యేదో కుట్ర కారణం అనుకుంటున్నాను. అందాలరాణి పోటీల్లో పోటీ చేసేవాళ్ళు యెవరో తప్ప కుండా స్వరూప అందాల రాణిగా ఎన్నికవుతుందనే భయంతో ఇలా మార్చివుంటారని నాకు అనిపిస్తోంది.... ఏమంటారు?" అన్నాడాయన.

"నిజమే....మీ అనుమానం నిజమే కావచ్చు.... అమ్మాయ్! అక్కడ నువ్వు ఏదయినా తాగావా?" అడిగాడు డాక్టర్.

"అవును డాక్టర్....స్టేజీమీదకు వెళ్ళటానికి ముందు మాకు మాస్ డ్రింకు తీసుకువచ్చి ఎవరో యువకుడు ... తాగాను."

"మైగాడ్ ...అందులోనే ఏదో కలిపి వుంటుంది. సందేహం లేదు" అన్నాడు డాక్టర్.

"ఆ డ్రింక్ తాగిన తర్వాత నీకు మైకం వచ్చినట్టు అని పించిందా?" తండ్రి అడిగాడు.

"లేదు ఏమీ అనిపించలేదు. మామూలుగానే వుంది. అందుకే నేనేమీ అనుమానించలేక పోయాను" అన్నది స్వరూప.

"ఇక యిందులో సందేహించవలసింది యేమీలేదు. ఇది మాంత్రికుల యుగం కాదు—ఎక్కడో గుహలో వుండి మంత్రాలు చదివితే మనుషులు మారిపోవటానికి. ఇది సైన్సు యుగం—తప్పకుండా ఇది కుట్రవల్లే జరి గింది. అందువల్ల మీరు ఈ విషయం గురించి ప్రయివేటు

డిటెక్టివ్ జగదీష్‌ని కూడా సంప్రదించండి. ఎందుకంటే పోలీసులకంటే డిటెక్టివ్‌లు ఎక్కువ శ్రద్ధ—ఇంట్రస్టు తీసుకుంటారు" అన్నాడు డాక్టర్.

౩

"వెరీ ఇంట్రస్టింగ్ కేస్" అన్నాడు డిటెక్టివ్ జగదీష్ ఆయన చెప్పినదంతా విని.

"అవును. మీరు యీ విషయమై దర్యాప్తు చెయ్యాలి. నా కూతురు స్వరూప మళ్ళీ మామూలు మనిషిలా మారి పోయేట్టు చూడాలి" అన్నాడు రాఘవన్—స్వరూప తండ్రి.

"దర్యాప్తు చేస్తాను. నిజంగా ఇది కొంతమంది లేదా ఓ మనిషివల్ల జరిగినదయితే తప్పకుండా ఆ మనిషిని పట్టుకుని మీకు తెలియజేస్తాను. ఆ పైన మీ అమ్మాయి మామూలు మనిషిగా మారిపోయేదీ లేనిదీ నాకు సంబంధం లేని విషయం" అన్నాడు జగదీష్.

"అలాగే. అయితే మీరు కేసు ఒప్పుకున్నట్టే గదా?" అన్నాడు రాఘవన్.

"ఒప్పుకున్నట్టే. ఇప్పుడు నేను మీ అమ్మాయిని కలుసుకొని మాట్లాడతాను. వెళదామా?"

రాఘవన్ లేచి నిల్చున్నాడు.

బయటకు వచ్చిన తర్వాత జగదీష్ గది లాక్ చేసి వరండాలో వున్న స్కూటర్‌ని రోడ్డుమీదకు తీసుకొచ్చాడు.

పెద్ద భవనం ముందు ఆగింది స్కూటర్.

ఇద్దరూ లోపలకు నడిచారు.

ముందు గదిలో జగదీష్‌ను వుంచి లోపలకు వెళ్ళాడు రాఘవన్. స్వరూపతో మాట్లాడి రెండు నిముషాల తర్వాత జగదీష్‌ని ఆమె గదిలోకి తీసుకు వెళ్ళాడు.

డిటెక్టివ్‌ను చూడగానే స్వరూప తన మొహాన్ని అతనికి చూపలేక తలదించుకొన్నది.

ఆమె రూపాన్ని చూపిన అతను షాక్ తిన్నాడు. నల్లటి తారును శరీరానికి నాలుగయిదుసార్లు పెయింట్ చేసినట్టుగా వున్నదామె.

"డోంట్ వర్రీ. మీకు మళ్ళీ మామూలు రూపం వస్తుంది. మిమ్మల్ని యిలా రంగుమార్చిన వ్యక్తిని నేను పట్టుకుంటాను. బాధపడకండి. నేను అడిగే ప్రశ్నలకు జవాబులు యివ్వండి" అన్నాడు జగదీష్.

తల వూపింది స్వరూప.

డిటెక్టివ్ జగదీష్—స్వరూపను మొదటగా ఓ ప్రశ్న అడిగాడు.

"మీకు మాస్ డ్రింకులను సర్వ్‌చేసిన అతను సీసాలను మీ యెదురుగానే ఓపెన్ చేశాడా?"

"లేదు. ఓపెన్‌చేసిన సీసాలనే ట్రేలో తీసుకు వచ్చాడు."

"ఆ ట్రేలోని డ్రింక్‌లను మీరే తీసుకొన్నారా? అతను యిచ్చాడా?"

"అతనే యిచ్చాడు" అన్నది స్వరూప.

4

"రండి....కూర్చోండి" చిరునవ్వుతో డిటెక్టివ్ జగదీష్‌ను ఆహ్వానించాడు ప్రొఫెసర్ రాజాశివ.

ఆయన యెదురుగా సోఫాలో కూర్చున్నాడు జగదీష్.

"ఏమిటిలా వచ్చారు?" అడిగాడాయన.

ప్రొఫెసర్‌కీ జగదీష్‌కీ ఆర్నెల క్రితం ఓ కేసు గురించి పరిచయం జరిగింది. ఆ తర్వాత ప్రొఫెసర్ ఇంట్లో మాయమైన ఓ విలువైన నగను జగదీష్ పరిశోధన చేసి తిరిగి

దాన్ని ఆయనకు అప్పగించాడు.

"మీ దగ్గర కొన్ని విషయాలు తెలుసుకోవాలని వచ్చాను. ఈరోజు ఉదయం పేపర్లో వచ్చిన వార్త చూశారనుకుంటాను—రంగుమారిన ఓ అందాల అమ్మాయి గురించి.

"అవును. చదివాను. పాపం. ఆ అమ్మాయి బాగా డిస్పరేట్ అయివుండాలి" అన్నాడు ప్రొఫెసర్.

"ఇంతకీ ఆ వార్త మీకేమీ ఆశ్చర్యాన్ని కలిగించ లేదా?"

"అంతగా ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ఈ సైన్స్ యుగంలో అసాధ్యమైనదీ, ఆశ్చర్యమైనదీ ఏదీ లేదు."

"ఇంతకీ ఆ అమ్మాయి వున్నట్టుండి అలా నల్లగా మారి పోవటానికి కారణం ఏమై వుంటుందంటారు?"

"శరీర రంగును మార్చివేసే ద్రవాన్నిగానీ, గాస్‌ను గానీ ఆమెలో ప్రవేశపెట్టటం ద్వారా దాన్ని సాధించవచ్చు.

"కేవలం శరీరమే కాదు ప్రొఫెసర్. ఆమె కళ్ళు—పళ్ళుకూడా నల్లగా మారిపోయాయి."

"అన్నీ మారిపోవచ్చు."

ఆ యిద్దరూ ఇలా మాట్లాడుకొంటున్నప్పుడు ఓ తెల్లగా వున్న పిల్లి అక్కడకు వచ్చి ప్రొఫెసర్ పక్కనే సోఫా మీద కూర్చున్నది ఆ పిల్లి చాలా యెత్తుగా వున్నది. దాని కాళ్ళు బాగా పొడుగ్గా వున్నాయి. అదో ప్రత్యేకమైన జాతి పిల్లిలా వుంది.

"ప్రొఫెసర్. ఈ పిల్లి కాళ్ళు బాగా పొడుగ్గా వున్నాయి కదూ" అన్నాడు జగదీష్.

ప్రొఫెసర్ నవ్వి "అవును. ఇది ఇండియా పిల్లి కాదు ఇది కాలిఫోర్నియా పిల్లి. అక్కడినించి నా ఫ్రెండ్

డాక్టర్ భార్గవ రెండు చిన్న పిల్లిపిల్లల్ని తీసుకువచ్చాడు. ఒకటి నేను తీసుకున్నాను. రెండోదాన్ని ప్రొఫెసర్ బల దేవ తీసుకొన్నాడు. అన్నట్టు బలదేవ అంటే గుర్తు వచ్చింది. నాకంటే మీకు ప్రొఫెసర్ బలదేవ ఈ కేసు విషయమై బాగా సహాయపడగలడు. ఎందుకంటే అతను కొన్ని రకాలైన రంగుల వాయువుల గురించి పరిశోధనలు చేశాడు" అన్నాడు ప్రొఫెసర్.

"థాంక్యూ ప్రొఫెసర్. నాకు ఆయన యెడ్రసు యివ్వండి" అన్నాడు జగదీష్.

ఎడ్రసు తీసుకొని అక్కడినించి బయల్దేరి స్కూటర్ మీద యిరవై నిముషాల్లో ప్రొఫెసర్ బలదేవ యింటిని చేరుకొన్నాడు.

జగదీష్ లోపలకు వెళ్ళేసరికి ప్రొఫెసర్ హాల్లో కూర్చొని ఏదో మెడికల్ జర్నల్ చదువుతున్నాడు.

తనని పరిచయం చేసుకుని ఆయన ఎదురుగా సోఫాలో కూర్చొన్నాడు. తను యెందుకు వచ్చిందీ తనని యెవరు పంపించినదీ ఆయనతో చెప్పాడు జగదీష్.

ప్రొఫెసర్ బలదేవ చేతిలో వున్న జర్నల్‌ని పక్కన పడేసి "నేను కొన్ని రకాలైన వాయువుల గురించి పరిశోధన చేసిన మాట నిజమే. ఐతే యిలా మనుషుల శరీర రంగును మార్చివేసే వాయువుల గురించి యితర మందుల గురించి పరిశోధన చెయ్యలేదు. అందువల్ల ఈ విషయం గురించి నేనేమీ చెప్పలేను" అన్నాడు బలదేవ.

ప్రొఫెసర్ మాటలు వింటూ కిటికీలో నించి ఎదురుగా వున్న గదిలోకి చూస్తున్న జగదీష్‌కి టేబిల్ మీద కూర్చొని అతన్నే చూస్తున్న నల్లని పిల్లి కనిపించింది. దాని కళ్ళు కూడా నల్లగా వున్నాయి. దాన్ని కాళ్ళు పొడవుగా

వున్నాయి.

డిటెక్టివ్‌కు ఆశ్చర్యం కలిగింది. ప్రొఫెసర్ రాజాశివ-బలదేవ యింట్లోకూడా కాలిఫోర్నియా పిల్లి వుందని చెప్పాడు. ఆ పిల్లి తెల్లగా వుండాలి. ఇప్పుడు తను చూస్తున్నది కాలిఫోర్నియా పిల్లినే. కాని యిది నల్లగా వున్నది. కళ్ళు—పళ్ళుకూడా నల్లగా వున్నాయి.

అంటే?

ఒక్క నిముషమే ఆలోచించాడు జగదీష్.

అతనికి ఆ పిల్లికూడా స్వరూపలాగే రంగు మార్చబడిందని తెలిపింది.

నవ్వాడు జగదీష్.

"ప్రొఫెసర్. మీరు చెప్పిన అబద్ధాన్ని మీ నల్లపిల్లి కాదని చెబుతోంది. మనుషుల-జంతువుల శరీర రంగును నల్లగా మార్చివేసే మందును మీరు కనిపెట్టారు. దానితోనే ముందుగా మీ కాలిఫోర్నియా తెల్లపిల్లిని నల్లగా మార్చారు మీ ప్రయోగం రిజల్టు తెలుసుకోటానికి. తర్వాత అందాల రాణి పోటీల్లో పాల్గొంటున్న స్వరూపను నల్లగా మార్చారు అవునంటారా?" అన్నాడు అతను.

ప్రొఫెసర్ అతని మాటలకు కంగారుపడ్డాడు. అతను యేదో మాట్లాడబోయేంతలో కిటికీలోనించి పిల్లి హాల్లోకి దూకి బలదేవ దగ్గరకు వచ్చింది.

ఏమనుకున్నాడో యేమో ప్రొఫెసర్ డిటెక్టివ్‌కి అంతా చెప్పేశాడు.

"అవును డిటెక్టివ్. అందమైన స్వరూపను నేనే బ్లాక్‌గా మార్చివేశాను. ఆమెకు తన శరీర రంగు—తన అందం అంటే అంతులేని గర్వం. నాలుగేళ్ళ క్రితం

అనుక్షణం ప్రాణభయం

ప్రతాప రవిశంకర్



నందనరావు సరిగ్గా వారం రోజుల తర్వాత మద్రాసునించి వచ్చాడు. వచ్చి—ఆరోజు ఉదయం తొమ్మిదిన్నరకే ఆఫీసుకు వెళ్ళాడు.

అతను వెళ్ళేసరికి నందనరావు టేబిల్‌మీద ఓ ఇన్లాండు

అనుక్షణం ప్రాణభయం

ప్రతాప రవిశంకర్



నందనరావు సరిగ్గా వారం రోజుల తర్వాత మద్రాసునించి వచ్చాడు. వచ్చి—ఆరోజు ఉదయం తొమ్మిదిన్నరకే ఆఫీసుకు వెళ్ళాడు.

అతను వెళ్ళేసరికి నందనరావు టేబిల్‌మీద ఓ ఇన్లాండు

కవరు అతనికోసం యెదురు చూస్తోంది. ఆ కవరుమీద అతని పేరు, ఎడ్రసు రాసిన దస్తూరి అతనికి పరిచయమైన దిగా అనిపించలేదు.

అందుకే అతను కొంచెంగా ఆశ్చర్యపోయాడు. ఆశ్చర్యంతోనే కవరు చించాడు.

అందులో యిలా రాసి వున్నది:

—"డియర్ నందనరావ్....ప్రతి మగవాడూ తన భార్య తననే నమ్ముకుందనీ—తననే ప్రేమిస్తున్నదనీ—ఆరాధిస్తున్నదనీ అనుకుంటాడు—ఇది సహజం. కాని నీకు అసహజంగా అనిపించినా సహజమైన ఓ విషయం రాస్తున్నాను. నువ్వూ మగవాడివే కాబట్టి నువ్వుకూడా నీ భార్య రేవతి నిన్ను తప్పించి మరో మగవాడిని కన్నెత్తి చూడటంలేదని అనుకుంటున్నావు. కాని జరుగుతున్నది మరొకటి.

రేవతి మరో మగవాడితో సంబంధం పెట్టుకున్నది. ఆమె—అతనితో సుఖపడుతోంది. నాకు తెలిసిన ఈ నిజాన్ని నీకు రాయటం న్యాయమనిపించింది. ఆపైన నీ యిష్టానికి ఈ విషయాన్ని వదిలేస్తున్నాను—బై—నీ స్నేహితుడు."

ఆ ఉత్తరాన్ని చదువుతూ — ఆలోచిస్తూ చదివాడు నందనరావు.

పూర్తిగా చదివిన తర్వాత అతను ఒక్కసారిగా తన చుట్టూ చూసుకున్నాడు యెవరైనా వున్నారేమోనని—కాని అక్కడ యెవ్వరూ లేరు.

ప్యూను బయట వరండాలో నిల్చుని సిగరెట్టు కాల్చుకుంటున్నాడు.

నందనరావు కనుబొమ్మలు ముడుచుకు పోయాయి అతను ఆ కవరుమీది పోస్టు ముద్ర చూశాడు. మూడి

రోజుల క్రితమే ఆ ఉత్తరం అతని టేబిల్ మీదకు వచ్చింది.

తీక్షణంగా ఆలోచించాడు నందనరావు. ఆ ఉత్తరంలో రాసివున్న విషయం గురించి అతను వెంటనే ఒక నిర్ణయానికి రాలేకపోయాడు.

నిజంగా తన భార్య రేవతి మంచిదికాదా?

ఆమెకు మరో మనిషితో సంబంధం వున్నదా?

తన దృష్టిలో ఆమె మంచిదే—ఎప్పుడూ ఆమె మంచిది కాదేమో అనే ఆలోచన తనికి రాలేదు—అలా వచ్చేట్టు ఆమె యింతవరకు అంటే పెళ్ళయిన ఏడాదిలో యెప్పుడూ ప్రవర్తించలేదు. అలా ప్రవర్తించినట్టు తను యెప్పుడైనా అనుకున్నాదేమోనని నందనరావు కొన్ని నిముషాలు ఆలోచించాడు. కాని—అతనికి సూచనగాకూడా ఏమీ గుర్తుకు రాలేదు.

రెండునిముషాల తర్వాత అతను ఆ ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకొన్నాడు.

తన సీట్లో కూర్చొని టేబిల్ సొరుగులోనించి ఓ ఫైలు బయటకు తీశాడు. దానిమీద అర్జంట్ అని రాసివుంది.

నందనరావుకు పని చెయ్యాలని అనిపించలేదు.

జేబులోవున్న ఆ ఉత్తరం అటూ ఇటూ కదులుతున్నట్టు-తన భార్య రేవతి మంచిది కాదని ఘోష పెడుతున్నట్టు అనిపించటం మొదలుపెట్టింది.

ఒక్క విషయం అతన్ని బాగా ఆశ్చర్యపడేలా చేస్తున్నది—అది! తనకి ఈ ఉత్తరం రాసిన స్నేహితుడు యెవరు? అతను రాసినట్టుగా నిజంగా ఆ మనిషి తనకు స్నేహితుడు ఐతే అతని పేరు యెందుకు రాయలేదు?

హటాత్తుగా అతని కళ్ళముందు రేవతి కదిలింది.

ఆమె కళ్ళు చాలా అమాయకంగా వున్నాయి.

తొందరపడి ఈ విషయం గురించి రేవతిని అడగకూడ దని అనుకొన్నాడు నందనరావు.

ఆరోజు సాయంత్రం వరకు నందనరావు చాలా అసహ నంగా గడిపాడు ఆఫీసులో—ఆ తర్వాత సుహాసిని ఇంటికి వెళ్ళాడు.

2

తలుపులు తెరిచిన సుహాసిని—నందనరావును చూసి నవ్వి "నువ్వా రావ్" అన్నది.

"అవును. నేనే....ఇంకెవరయినా రావాలని యెదురు చూస్తున్నావా?" అన్నాడు.

"ఓల్డ్ జోక్ నందనరావ్....నిజానికి తలుపు కొట్టింది పనిమనిషేమో అనుకొన్నాను. ఎందుకంటే ఉదయంకూడా ఆమె రాలేదు" అన్నది తలుపులు మూసివస్తూ.

వచ్చిన తర్వాత ముందు గదిలో అతని యెదురుగా కూర్చొని "ఏమిటిలా వున్నావ్....ప్రయాణ బడలిక అనుకోవచ్చునా" అన్నది.

సుహాసిని ఎక్స్-వై-జడ్-డ్రయ్ క్లీనింగ్ షాపులో పని చేస్తోంది.

దాదాపు నెలా మూడు రోజుల క్రితం నందనరావుకి ఆమెతో పరిచయమయింది. కేవలం మూడు రోజుల్లోనే ఆ పరిచయం తనని ఆమె గదికి తీసుకు వెళ్ళేలా చేసుకున్నాడు అతను.

వారం రోజుల క్రితం నందనరావు—సుహాసినితో కలిసి మద్రాసు వెళ్ళాడు భార్యతో ఆఫీసు పనిమీద వూరికి వెళుతున్నానని చెప్పాడు. ఆ ప్రోగ్రామ్‌ని సుహాసిని ఫిక్స్ చేసింది. తనకు మద్రాసు చూడాలని బాగా కోరికగా వుందని రెండుసార్లు అతనితో చెప్పిన తర్వాత అతను తల

వూగించక తప్పలేదు.

ఇప్పుడు ఏమిటలా వున్నావని సుహాసిని అడిగినతర్వాత నందనరావు ఒక్క నిముషం ఆలోచించి జేబులోనించి ఆ కవర్ని బయటకు తీసి ఆమెకు యిచ్చాడు.

అందుకుంటూ ఆ ఉత్తరాన్ని "ఏమిటిది? నీ బంధువుల్లో ఎవరైనా ఈ లోకంనించి పోయారా?" అని అడిగింది.

"చదువు సుహాసినీ....నీకు తెలుస్తుంది" అన్నాడు అతను సీరియస్‌గా—

ఆమె చదివింది.

చదివిన తర్వాత గొప్పగా ఆశ్చర్యపడింది. ఆ తర్వాత అతనికేసి చూస్తూ "ఎవరీ స్నేహితుడు?" అని అడిగింది.

తెలీదని తల వూపాడు నందనరావు.

"ఈ విషయాన్ని నాకు యిన్ని రోజులనించి యెందుకు చెప్పలేదు?" అన్నది సుహాసిని.

"ఈరోజు ఉదయమే కదూ నేను ఈ ఉత్తరాన్ని చూపింది."

"అయితే ఈ ఉత్తరం చూసేవరకు నీకు నీ భార్య మంచిది కాదనే విషయం తెలీదా?"

"జోక్ చేస్తున్నావా?" కోపంగా అడిగాడు అతను.

అతని కళ్ళు ఎరుపు రంగును క్రమంగా పులుము కుంటున్నాయి.

'సుహాసిని తనని హేళన చేస్తోన్నదా?' అనే ఆలోచన అతనిలో కలిగింది.

"కాదు. సీరియస్‌గానే అడుగుతున్నాను" అన్నదామె సీరియస్‌గా.

"ఈ ఉత్తరం రాకముందే కాదు. ఈ ఉత్తరాన్ని చది

విన తర్వాత కూడా నేను నా భార్యను అనుమానించలేక పోతున్నాను" అన్నాడు.

అతని మాటలు వినగానే సుహాసినికి ఏదో ఆలోచన వచ్చినట్లనిపించి "ఒకమాట. నువ్వు మంచివాడివి కాదని. నాతో నీకు సంబంధం వుందనీ నీ భార్యకు తెలుసునా? ఆమె నిన్ను అనుమానిస్తున్నదా?" అడిగింది.

ఆమె అలా అడగటంవల్ల అతను కలవరపడినా వెంటనే "లేదు. మన గురించి ఆమెకు తెలీదు. నా భార్య నన్ను అనుమానించటంలేదు" అన్నాడు.

అప్పుడు సుహాసిని నవ్వింది.

"నీకు నవ్వు నిజంగా వస్తోన్నదా?" అడిగాడు నందనరావు.

"అవును రావ్....చాలా సింపుల్ లాజిక్. నమ్మకానికి ఇనుపతెరలు ఎప్పుడూ అడ్డుగానే వుంటాయి. నీ భార్య నిన్ను అనుమానించటంలేదు. కాని నువ్వు మంచివాడివి కాదు. అలాగే నువ్వు నీ భార్యను అనుమానించటంలేదు. కాని ఆమె కూడా మంచిది అవకపోవచ్చు కదూ."

"సుహాసినీ" పెద్దగానే అరిచాడు నందనరావ్.

ఆమె చటుక్కున లేచివెళ్ళి స్టీలుగ్లాసుతో చల్లగావున్న నీళ్ళు తెచ్చి అతనికి ఇచ్చింది.

అతను నీళ్ళు తాగిన తర్వాత "వెళ్ళు నందనరావ్. నీ భార్యనే అడిగి అంతా తెలుసుకో. నిజం ఎప్పుడూ వూహలకు, పిచ్చి ఆలోచనలకు అతీతంగానే వుంటుంది" అన్నది.

రెండు నిముషాల తర్వాత అతను రోడ్డుమీద నడుస్తున్నాడు.

3

ఆ రాత్రి నందనరావు తన భార్యను ఆ ఉత్తరం గురించి అడగలేదు. ఆమెను ముందుగా గమనించాలని అనుకున్నాడు.

గమనించాడు కూడా—ఆమె ఎప్పటిలా చలాకీగాలేదు. మవునంగా వున్నది. అతనితో మాట్లాడటానికి అంతగా యిష్టపడటం లేదని అతను చాలా సులభంగానే గ్రహించాడు.

కాని ఆమె ఎందుకు అలా వున్నదని అతను ఆమెను అడగలేదు.

ఆ మరురోజు నందనరావు ఆఫీసుకు వెళ్ళాడు. పదకొండు గంటల సమయంలో ప్యూను అతనికి ఓ ఇన్లాండ్ కవరు తీసుకువచ్చాడు. కవరుమీద దస్తూరి చూడగానే ఆ ఉత్తరం కూడా ఆ స్నేహితుడి దగ్గర్నించే వచ్చిందని అనుకున్నాడు.

అలా అనుకున్న తర్వాత ఆ ఉత్తరాన్ని తన సీట్లో కూర్చుని చదవదల్చుకోలేదు.

అతను బయటకు వచ్చాడు.

ఆ కవరు ఓపెన్ చేశాడు.

అందులో ఇలా వున్నది:

—"నందనరావ్. నీ భార్య మంచిదో—కాదో అడిగి తెలుసుకున్నావా? ఒకవేళ ఆమెను అడిగితే తను మంచిది కాదని ఆమె చెబుతుందా? నువ్వు అడిగినా ఆమె ఒప్పుకుంటుందా? ఐనా ఈ రాత్రికి అడిగి చూడు.

మన ఆలోచనలకు వ్యతిరేకంగా ఆమె తను మంచిది కాదని ఒప్పుకుందనుకో—అప్పుడు నువ్వు ఏం చేస్తావు? ఆమెను వదిలిపెడతావా? లేకపోతే నిన్ను మోసం చేసి

నందుకు ఆమెమీద కసి తీర్చుకుంటావా? ఏదో ఒకటి నిర్ణ యించుకో....

ఎందుకంటే ఆమె నిజంగానే మంచిదికాదు. రేపయినా నువ్వు ఈ విషయాన్ని నమ్మక తప్పదు—బై—నీ స్నేహితుడు.”

తల గిర్రున తిరుగుతున్నట్టు అనిపించింది నందన రావుకి—

'ఎవరీ స్నేహితుడు? ఎందుకు తనని యిలా పదేపదె హెచ్చరిస్తున్నాడు?'

నిజంగా తన భార్య మంచిది కాదా? ఇంత గట్టిగా రాస్తున్నాడంటే అతని దగ్గర ఏవో ఆధారాలు వుండితీరాలి.

ఎవరతను?

తన భార్యకు ఒకప్పటి ప్రియుడా?

అంటే—ఆమె మంచిది కాదనటంలో తను సందే హించవలసింది ఏదీలేదు.

ఏమయినా తను ఈ విషయంలో నిర్లక్ష్యం చూప కూడదు.

రేవతిని అడగాలి.

నిజాన్ని తెలుసుకోవాలి—

నందనరావు పని చెయ్యలేకపోయాడు.

తనికి ఒంట్లో బాగుండలేదని మేనేజర్‌కి చెప్పి ఇంటికి వచ్చాడు.

రేవతి ముందు గదిలో మంచంమీద పడుకుని వున్నది. ఆ సమయంలో ఇంటికి వచ్చిన భర్తను అనుమానంగా చూసింది.

అతను కూడా ఆమెను అనుమానంగా చూసి “నేను యిప్పుడు వస్తానని వూహించలేదు కదూ?” అన్నాడు

అదోలా—

ఆమె లేచి కూర్చున్నది.

"ఇంతకీ నేను ఈ టైములో ఇంటికి ఎందుకు వచ్చానో తెలుసా?" అని అడిగాడు.

రేవతి మాట్లాడలేదు.

"నువ్వు ఇంట్లో ఒక్కదానివే వున్నావా? నీతో మరో మగవాడు కూడా వున్నాడా? అని తెలుసుకోవటానికి వచ్చాను.

ఆమె ఉలిక్కిపడి షాక్ తగిలినట్లు - నిముషం తర్వాత తేరుకుని "మీకు మతిపోలేదు కదా" అని అడిగింది కోపంగా—

"ఇప్పటివరకూ పోలేదు. తర్వాత నువ్వు చెప్పే నిజం మీద ఆ విషయం ఆధారపడి వుంటుంది. ముందు ఈ ఉత్తరాలు చదువు. ఆ తర్వాత నిజం చెప్పు" అని రెండు ఉత్తరాలను ఆమెమీదికి విసిరాడు.

ఆ ఉత్తరాలను చదివి ఆమె చలించలేదు. కనీసం ఉలికి పడలేదు.

"ఈ ఉత్తరాల్లో వున్నది నిజం కాదు" అన్నది.

"నిజం కానప్పుడు-నువ్వు మంచిదాని వయినప్పుడు నీ గురించి యిలా రాయాల్సిన అవసరం ఎవరికి వుంటుంది?" అని అడిగాడు.

"ఏమో! నాకు తెలీదు."

"తెలీదంటే నేను వదలను. నిన్ను చంపయినా నిజం తెలుసుకుంటాను" అన్నాడు ఉత్తరాలను లాక్కుని జేబులో పెట్టుకుని....

"నిజం తెలుసుకోటానికి నన్ను చంపి ఉపయోగంలేదు. మీ అడ్డు తొలగించుకోవాలనుకుని నన్ను చంపాలనుకుంటే

నేనేమీ చెయ్యలేను" అన్నది.

ఆ మాటలకు నందనరావు ఉలిక్కిపడి "నీ ఉద్దేశం ఏమిటి?" అన్నాడు.

"మీకు—మీతో కలిసి తిరుగుతున్న ఆడదానికి నేను అడ్డంగా వుంటాననే ముందుగానే మీరు నా మీద ఇలాంటి నిందను వేసి నా నోరు మూయించాలని చూస్తున్నారు" అన్నది.

"ఎవరు చెప్పారు నీకు ఈ విషయం?"

"ఎవరు చెప్పినా ఇది నిజం కదూ?" అతన్నే అడిగింది.

"యూ డెవిల్. నా మీద నువ్వు గూఢచారులను నియమించావన్న మాట. నీ అంతు చూస్తాను" అని ఈడ్చి ఆమె చెంపమీద కొట్టాడు అతను.

ఆమె తూలి వెళ్ళి గోడకు కొట్టుకుని కింద పడిపోయింది.

నందనరావు బయటకు వచ్చి సుహాసిని యింటికి బయలుదేరాడు.

4

మూడోరోజు నందనరావుకి ఇన్లాండ్ కవరు రాలేదు. గులాబిరంగు కవరు వచ్చింది. కవరు మారినా దానిమీది దస్తూరి మారలేదు.

చించిన కవర్లోనించి ఓ ఫోటో బయటకు వచ్చింది. దాన్ని చూడగానే అతని నవనాడులు స్తంభించి పోయినాయి.

అందులో అతని భార్య ఓ యువకుడి చేతిలో పువ్వులా నలిగిపోతోంది. ఇద్దరూ నగ్నంగా వున్నారు. ఎక్కడో తేలిపోతున్నారు.

అతడికి చెమటలు క్రమ్మాయి.

గబగబా ఫోటోని కవర్లో వుంచి జేబులో పెట్టుకున్నాడు.

ఇప్పుడేమిటి చెయ్యటం?

అతడి పిడికిళ్ళు బిగుసుకుంటున్నాయి. అతని గుండెల్లో కసి చెలరేగుతున్నది.

తనని ఎంత దారుణంగా మోసం చేసింది?

ఇలాంటి ఆడదాన్ని సులభంగా వదిలెయ్యటమా?

కాదు—తగిన శిక్ష విధించాలి.

"ఏమిటా శిక్ష?

మరణ శిక్ష—

అవును. రేవతిని చంపాలి. ఆమెను బతకనివ్వకూడదు.

ఇలాంటి నిర్ణయానికి వచ్చిన తర్వాత అతను ఆమెను ఎలా చంపవలసిందీ ఒక ప్లాను ఆలోచించాడు.

ఆ సాయంత్రం సుహాసిని దగ్గరకు వెళ్ళి ఆ ఫోటోను ఆమెకు చూపించాడు.

"మైగాడ్. హారిబుల్ రొమాన్స్" అన్నదామె దాన్ని చూపి. తర్వాత "నీ నెత్తురు పొంగుతోంది కదూ" అన్నది.

"అవును. నెత్తురే కాదు. నాలోని అణువణువూ కసి తీర్చుకోమని పొంగుతోంది. ఈ రాత్రికే నేను రేవతిని హత్య చెయ్యదలిచాను" అన్నాడు.

"హత్యా!" అన్నదామె.

"అవును. రేవతిని హత్య చెయ్యక తప్పదు. అందుకు నీ సహాయం కావాలి. మన అడ్డు తొలగిపోతే మనిద్దరం శాశ్వతంగా ఒకటి కావచ్చు" అన్నాడు నందనరావు.

ఒక్క క్షణం ఆలోచించి చెప్పు నేనేం చెయ్యాలి" అన్నది సుహాసిని.

"ఈ రాత్రికి నేను నిద్రపోతున్న రేవతిని దిండుతో మొహంమీద నొక్కిపట్టి వూపిరి ఆడకుండాచేసి హత్య

చేస్తాను. తర్వాత ఇక్కడికి వస్తాను. తెల్లవారిన తర్వాత వెళ్ళి ఆమె గుండె ఆగి చనిపోయిందని ఏడుస్తాను. అంతా సవ్యంగా జరిగితే ఫర్వాలేదు. లేకపోతే ఈ రాత్రి ఏడు గంటలనించీ తెల్లవారేవరకూ నేను నీతో ఇక్కడే గడిపినట్టు సాక్ష్యం యివ్వాలి. ఒప్పుకుంటావా?" అన్నాడు.

ఒప్పుకున్నది సుహాసిని.

ఆమెకు 'థాంక్స్' చెప్పి వెళ్ళిపోయాడు నందనరావు.

5

రేవతిని దిండుతో నొక్కి హత్య చెయ్యటం వరకు సవ్యంగానే జరిగింది.

కాని—ఆ మరురోజు సుహాసిని ఇంటినించి అతను యింటని వెళ్ళేసరికి ఎవరో ఫోన్‌చేసినట్టు అక్కడకు పోలీసులు వచ్చారు. రేవతి హత్య చెయ్యబడిందని తెలుసుకున్నారు. అనుమానం మీద నందనరావును కస్టడీలోకి తీసుకున్నారు.

ఆ తర్వాత సోదాచేస్తే ఆ ఇంట్లో పోలీసు ఇన్‌స్పెక్టర్‌కి రేవతి డైరీ దొరికింది అందులో ఓ ఉత్తరం కూడా దొరికింది.

ఆ ఉత్తరాన్ని చదివాడు ఇన్‌స్పెక్టర్.

అందులో—"రేవతీ. నీ భర్త నందనరావు మరో స్త్రీ ఆకర్షణకు పూర్తిగా లోనయ్యాడు. అతను నీ అడ్డు తొలగించుకుని ఆమెతోనే సుఖపడాలని ఆలోచనలో వున్నాడు. నీతో చెప్పినట్టు అతను ఆఫీసు పనిమీద వెళ్ళలేదు. వారం రోజులు ఆ ఆడదానితో తిరిగి వచ్చాడు. నీ జాగ్రత్తలో నువ్వు వుండకపోతే ప్రమాదం నీ వెనుకనే తిరుగుతూ వుంటుంది" అని వున్నది.

కింద సంతకం లేదు.

డైరీలోని ఓ పేజీలో ఆ క్రితం రోజు-అంటే-మే-పదకొండు: ఆయన నేను మంచిదాన్ని కాదనే నిందను నా మీద వేసి ఆ నిందతో తన అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నాడు. ఆయన ఏ క్షణంలో నన్ను చంపుతాడో నాకే తెలీదు. ఇకనించీ అనుక్షణం ప్రాణభయంతో బత కాలి. ఏమిటి నాకీ శిక్ష!

—అని రాసుకున్నది రేవతి.

ఆ—ఆధారాలు దొరికిన తర్వాత పోలీసులు రేవతిని నందనరావే హత్య చేశాడని పూర్తిగా నమ్మారు.

కాని—తాను హత్య చెయ్యలేదనీ—తను ఆ రాత్రంతా సుహాసిని ఇంట్లో ఆమెతో గడిపాననీ—తనకు బలమైన ఎలిబీ వుందని పోలీసులకు చెప్పాడు నందనరావు.

పోలీసులు సుహాసినిని పిల్చి నందనరావు ఎలిబీ గురించి అడిగారు.

అతను ఆ రాత్రి తన యింటికి రాలేదని చెప్పింది సుహాసిని.

అప్పుడు నందనరావు మెడకు గట్టిగా వుచ్చు బిగుసు కున్నది.

* * *

ఇనుప వూచల వెనుక నిల్చున్న నందనరావును ఒక రోజు సుహాసిని, మరో యువకుడు కలుసుకున్నారు. ఆ యువకుడిని చూడగానే "నిన్ను ఎక్కడో చూసినట్టుగా అనిపిస్తోంది" అన్నాడు నందనరావు

"నన్నుకాదు. నేను నీకు తెలియదు. నువ్వు దారుణంగా నమ్మించి మోసంచేసి ఆమె ఆత్మహత్యకు దోహదం చేసిన

నా చెల్లెలు జయంతి నీకు బాగా తెలుసు” అన్నాడు.

నందనరావు కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవైనాయి.

ఆ యువకుడు “నా ప్లాను ఫలించింది నందనరావ్. నీ జీవితం జైలుపాలయింది. వివరంగా చెబుతాను. నీమీద పగ తీర్చుకోవాలనుకున్నాను-నేను కష్టాల్లో ఇరుక్కో-కుండా సుహాసినిని కల్పుకుని అంతా చెప్పాను. నాకు సహాయపడటానికి ఒప్పుకున్నది. సుహాసిని నీ భార్యకు-నేను నీకు ఉత్తరాలు రాశాము.

నీకు నీ భార్యమీద ద్వేషం పుట్టించాను. ఆ ఫోటోను కూడా పంపించాను. ఆ ఫోటోని చూసుకుని నువ్వు తప్పకుండా నీ భార్యని హత్యచేస్తావని నాకు తెలుసు. అలాగే ఆమెను చంపావు.

కాని నీ దురదృష్టం ఎక్కడ పండిందంటే నువ్వు ఇప్పటివరకు అనుకుంటున్నట్టు ఆ ఫోటోలో వున్న ఆడది నీ భార్యకాదు. దాదాపుగా నీ భార్య పోలికలు వున్న ఓ వేశ్య. కంటికింద మచ్చతో కూడా కొంచెం మేకప్ చేసి నీ భార్య పోలికలు పూర్తిగా తెప్పించి నేనే ఆ ఫోటో తీయించాను. నీ చేత హత్య చేయించాను.

బహుశ నీకు ఉరిశిక్ష పడొచ్చు. లేకపోతే యావజ్జీవ జైలుశిక్ష పడొచ్చు. ఏ శిక్ష అయినా ఒకటే. ఎందుకంటే అనుభవించేవాడివి నువ్వు” అని వెళ్ళిపోయాడు అతను ఆమెతో కలిసి.

“రేవతీ” పెద్దగా అరిచాడు నందనరావు. అతనిప్పుడు అగాధంలో వున్నాడు. అతని ఆర్తనాదం ఎవరికీ వినపడదు. □

సింహం గర్జించాలి

వసుంధర



"హలో! అవతల మాట్లాడుతున్నది సీతాపతిగారేనా?"

"ఏస్—స్పీకింగ్!"

ఉన్నట్లుండి అవతల నుంచి అదోరకం నవ్వు వినిపించింది "ఇహిహి....సీతాపతీ—నీ కూతురు ఫోటోలు నా దగ్గరున్నాయి—"

సీతాపతి చిరాగ్గా—"ఉంటే?" అన్నాడు.

"మనుషులు పుట్టినప్పుడు ఎలా వుంటారో పద్దెనిమిదేళ్ళ తర్వాత వారి శరీరంలో ఎటువంటి మార్పులు జరుగు

తాయో తెలుసుకునేందుకు వీలుకా రెండు ఫోటోలనూ జత పరిచి వుంచాను."

"ఉంచితే?"

"ఇంకా అర్థం కాలేదా? రెండు ఫోటోల్లోనూ నీ కూతురి వంటిమీద బట్టలులేవు...."

"దాని వంటిమీద బట్టల్లేకపోవచ్చు. కానీ కట్టుకుందుకు దానికి చాలా బట్టలున్నాయి" అన్నాడు సీతాపతి.

"ఆ సంగతి నాకెందుకు? నాక్కావలసింది పదివేలు. ఇవ్వని పక్షంలో ఆ ఫోటోల కాపీలు ఊరంతా పంచిపెట్ట బడతాయి."

"ప్రింటుకి రూపాయి చొప్పునవుతుంది. నువ్వెన్ని ప్రింట్లు పంచిపెట్టాలనుకుంటున్నావో నాకు తెలియదు" అన్నాడు సీతాపతి.

"మిస్టర్ సీతాపతీ—నేను వేళాకోళం ఆట్టంలేదు. నిజంగానే నేను చెప్పిన పని చేస్తాను - పదివేలూ యివ్వక పోతే...."

"చూడు మిస్టర్! నన్నిలా అనవసరంగా వేధించేకంటె నువ్వే సెక్సు మాగజైన్ వాడినో కంటాక్ట్ చేయడం మంచిది. ఏదైనా పలకవచ్చు."

"నీ కన్న కూతురి నగ్నచిత్రాలు పదిమందికీ పంచి పెడతానంటూంటే నీకేమీ చీమ కుట్టినట్లైనా లేదే."

సీతాపతి నవ్వాడు "చూడు మిస్టర్....సినిమా తార లెందరో ఇంచుమించు నగ్నంగా పదిమంది ముందూ నిల బడి గౌరవించబడుతున్నారు. ఆరాధించబడుతున్నారు. నా కూతురి వయసు వారెందరినో నగ్నంగా నేను తెరపైనా పత్రికల్లోనూ, అడ్వర్టయిజ్‌మెంట్సులోనూ చూస్తున్నాను. పుట్టినప్పటికీ ఇప్పటికీ భేదాలంటున్నావే-అవి ఈ రోజుల్లో

పాకే వయసు పిల్లలక్కూడా తెలుసు.

నీ ఫోటోలు నా కూతురు పరువు తియ్యేవు. నిన్ను కటకటాల వెనక్కు పంపిస్తాయి. ఇలాంటి ఫోటోలతో దాని పెళ్ళి ఆపలేవు. నాకు డబ్బుంది. ఆ డబ్బు నెలా ఉపయోగించుకోవాలో నాకు బాగా తెలుసు. అందుకే నీ కేమీ యివ్వను" అంటూ ఆయన ఫోన్ పెట్టేసి "అమ్మాయ్ విమలా" అని పిలిచాడు.

రెండు క్షణాల్లో ఆయన ముందు వాలింది విమల.

ఒక్కసారి ఎగాదిగా కూతుర్ని చూసి "చూడమ్మా— ఇలా అడుగుతున్నానని ఏమీ అనుకోకు. ఎవడికైనా నువ్వు నగ్నంగా ఫోటో తీసే అవకాశ మిచ్చావా?" అన్నాడు చాలా తాపీగా.

విమల ఒక్క క్షణం తడబడింది. అయితే తండ్రి యిలా సూటిగా మాట్లాడడం ఆమెకు కొత్తకాదు.

"లేదు నాన్నా-కానీ ఇలా ఎందుకడిగావు?"

క్లుప్తంగా ఫోన్‌లో సంభాషణ గురించి కూతురికి చెప్పి "అలాంటి చెత్త బెదిరింపులకి పదివేలు తగలేసే వెధవనుకున్నాడేమో! ఆ వెధవని పట్టుకుందుకైతే మాత్రం పాతికవేలైనా తగలేస్తానేమో!" అన్నాడు సీతాపతి.

విమల కంగారుగా "నాన్నా వాడు నిజంగా అన్నంత పనీ చేస్తే" అన్నది.

"చేయనీ తల్లీ-అందువల్ల ఎవరికి నష్టం? మన పరువంతా మన ప్రవర్తనలో కాదు. డబ్బులో వుంది. నువ్వేమీ బెంగపడకు...."

"నాన్నా" అంది విమల నెమ్మదిగా.

"ఏమిటి?" అన్నాడు సీతాపతి.

విమల చెప్పడానికి చాలా సేపు యిబ్బంది పడింది. ఆమె

చెప్పిందాని సారాంశ మేమంటే ఒకరోజు బాత్రూంలో ఆమె స్నానం చేస్తూండగా ఆమెను సత్యం ఫోటో తీశాడు. అందుకోసం బాత్రూం తలుపుకు అతదొక చోట ప్రత్యేకంగా కన్నం చేశాడు. తన పని అయినాక అతడా రంధ్రాన్ని పూడ్చివేశాడు. తర్వాత విషయ మామెకు చెప్పాడు.

"వెధవకి అలాంటి బుద్ధెందుకు పుట్టింది?" అన్నాడు సీతాపతి కోపంగా.

విమల మాట్లాడలేదు.

"అయితే వాడేనన్న మాట నాకు ఫోను చేసింది" అన్నాడు సీతాపతి.

"కాదు నాన్నా...." అంది విమల.

"నీకెలా తెలుసు?"

"సత్యం బావ ఫిల్ము కడిగి గదిలో పెట్టాడట. ప్రింట్సు తీసేలోగా ఆ రీలు రీలంతా మాయమయింది" అంది విమల. అందులో ఆమెవి మొత్తం నాలుగు ఫోటో లున్నాయి.

సీతాపతి తృప్తిగా నిట్టూర్చి "అయితే నా కింకే బాధ లేదు. వాడి అజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదం జరిగింది. జరిగింది వాడికి చెప్పుకో! కాబోయే భార్య పరువు ఎలా కాపాడుకుంటాడో అంతా వాడిష్టం" అన్నాడు.

"బావ ఏం చేస్తాడు నాన్నా! నీచాటు మనిషి...."

"నాచాటు మనిషి అయితే నీకలా ఫోటో లెందుకు తీస్తాడు?"

విమల ఏమీ మాట్లాడలేదు.

"సరే-నువ్వు వెళ్ళు...." అన్నాడు సీతాపతి. తర్వాత ఆయన అక్కణ్ణించి లేచి ఓ గదిలోకి వెళ్ళాడు. గదిలో

పార్వతమ్మ ఏదో మాగజైను తిరగేస్తున్నది. సీతాపతి ఆమెను పలకరించి జరిగింది చెప్పి "ఇదీ నీ కూతురూ, దాని బావా కలిపి చేసిన నిర్వాకం" అన్నాడు.

పార్వతమ్మ గుండెలు బాదుకుని "అయ్యో....అయ్యో" అన్నది.

"గుండెలు బాదుకుని అలా అరిస్తే కార్యసిద్ధి జరుగుతుందా?" అన్నాడు సీతాపతి మహాకోపంగా.

"అయితే మీరేం చేశారో చెప్పండి" అన్నది పార్వతమ్మ.

"కాబోయే భార్య పరువు కాపాడుకునే బాధ్యత ఆ సత్యంగాడిదేనని అమ్మాయికి చెప్పి నేనిలాగే నీ దగ్గరకు వచ్చాను" అన్నాడు సీతాపతి.

"గుంట వెధవ—వాడివల్లే మవుతుందండీ—" అంది పార్వతమ్మ.

"అసలదీ వాడూ కలిపి ఆడుతున్న నాటకమిది అని నా అనుమానం. వీళ్ళిద్దరికీ మనమిచ్చే డబ్బు చాలడంలేదు. ఓ పదివేలు లాగాలని చూశారు ..." అన్నాడు సీతాపతి.

"ఆ సత్యంగాడింత నాటకం ఆడలేడండీ—నోట్లో వేలెడితే కొరకలేని వెధవ వాడు........" అన్నది పార్వతమ్మ.

"బాగుంది—నోట్లో వేలెడితే కొరకలేని వెధవ నీ కూతురికి స్నానాల గదిలో ఒకటి కాదు....నాలుగు ఫోటోలు తీశాడు...." అన్నాడు సీతాపతి.

పార్వతమ్మ ఉలిక్కిపడి—"అవునూ—ఆ సత్యంగాడలా ఫొటో లెందుకు తీశాడు? వాణ్ణోసారి పిలిపించండి- చెడామడా చీవాట్లేద్దాం...." అన్నది.

"ఈ విషయంలో మాత్రం వాణ్ణి తిట్టే అర్హత నాకు

లేదు....” అన్నాడు సీతాపతి అదోలా ముఖం పెట్టి.

“ఎందుకని? తప్పు చేసినవాణ్ణి తిట్టరా?”

“ఇప్పుడు వాడు చేసింది తప్పయితే—ఒకప్పుడూ నేనూ అదే తప్పు చేశాను. అప్పటికీ ఇప్పటికీ కూడా నేను తప్పు చేశానని అనుకోవడంలేదు....”

“అయితే యింతకూ మీరు నా వద్దకు యెందుకు వచ్చినట్లు?”

“వంటవాడికి చెప్పి మిరపకాయ బజ్జీలు చేయించావా, లేదా?”

“అవి మీ ఆరోగ్యానికి మంచివి కాదండీ—” అన్నది పార్వతమ్మ.

“నా ఆరోగ్యానికేం—ప్రళయం ముంచుకుని వచ్చినా తాపీగా ఆలోచించగలన్నేను. నీకులా అయిందానికీ కానిదానికీ అయ్యో, అయ్యో అని గుండెలు బాదుకుంటూ కూర్చోను. పదికాలాలపాటు పచ్చిమిరపకాయ బజ్జీలు తినడం కోసమే నేను బ్రతుకుతున్నాను—” అన్నాడు సీతాపతి.

“ఏమిటో—పులుపూ కారం తగ్గించుకోమని ఎన్ని చెప్పినా వినరు మీరు—” అన్నది పార్వతమ్మ నిట్టూర్చి.

“వాటి గురించి యెన్నడూ చెప్పకు నాకు. అవే నా ప్రాణం—” అన్నాడు సీతాపతి.

2

“బావా! కొంప మునిగింది—” అన్నది విమల.

సత్యం దిగులుగా—“అసలే కొంపలు మునిగిన వార్త ఒకటి నా దగ్గర మూలుగుతోంది. దానికి నువ్వింకొకటి జత చేస్తున్నావా చేయి—” అన్నాడు.

“ఆ రోజు నే నెంత చెప్పినా వినకుండా బాత్రూంలో

ఫొటో తీశావు. అది నేను నాన్నకు చెప్పేయాల్సొచ్చింది"
అన్నది విమల.

"అమ్మ బాబోయ్—" అన్నాడు సత్యం కంగారుగా—
"నే నీ ఇంట్లో వుండడం నీ కిష్టంలేదా—మన పెళ్ళి జరు
గడం నీ కిష్టంలేదా—"

"అందుకే ఆయనకు చెప్పాల్సి వచ్చింది—" అంటూ
విమల జరిగిందంతా అతడికి చెప్పింది.

సత్యం కంగారుపడి-"అంటే ఆ రీలెవరో కాజేశారన్న
మాట—అయితే నేను నీకు ఫొటోలు అలా తీసినట్లూ,
అవి ఆ రీల్లో వున్నట్లూ యెవరికి తెలుసు?" అన్నాడు.

"అంత తెలివిగా వ్యవహరిస్తున్నావు నువ్వు...."
అన్నది విమల.

"నా తెలివి సంగతి నీకేం తెలుసు? నిన్ను చూస్తేనే
నాకు మతిపోతుంది. ఒక్కసారి పెళ్ళి కానీ—ఆ పైన నీ
మీద మోజు పోయి మామూలు మనిషినై పోతాను—"
అన్నాడు సత్యం.

"సరేలే—కానీ—యింతకీ యీ పని యింట్లోవాళ్ళే
యెవరో చేశారని నా అనుమానం. ఎవరై వుంటా
రంటావు?" అనడిగింది విమల.

"ఈ యింట్లో మనుషులకి లోటా? పరిచితు లేమిటి,
అపరిచితు లేమిటి—ఎప్పుడూ ఓ యాభై మందికి తక్కు
వుండరు గదా—అయినా ఈ విషయం వినగానే మామయ్య
నన్నే అనుమానిస్తాడు. నేనేదో నాటకమాడుతున్నా నను
కుంటాడు...."

"అయినా ఆ రీలు అంత నిర్లక్ష్యంగా వదిలేయడ
మేమిటి? అనవసరంగా మన గుట్టు యింట్లో తెలిసి
పోవడమేకాక—ఊరంతా బట్టబయలయ్యేలాగుంది...."

"జాగ్రత్తగానే దాచిన గుర్తు వున్నది. అయినా అదెక్కడో పెట్టి మర్చిపోయా ననుకుని యింత కాలం పట్టించుకోలేదు. అది నిజంగానే ఒక బ్లాక్ మెయిలర్ చేతిలో పడిందని నా కీ రోజు తెలిసింది. ఇప్పుడేం చేయాలో తెలియడంలేదు—"

"ఏం చేస్తావో ఏమో—బాధ్యతంతా నాన్న నీమీద పెట్టే శాడు. కాబోయే భార్య పరువు నువ్వే కాపాడుకోవా లన్నాడు. నే నెందుకు సంతోషించానంటే ఆ ఫొటోలు బట్టబయ లవుతున్నాయని నాన్న ఇంత పిసరు కూడా చీకాకు పడలేదు. నువ్వు బావచేత అలా ఫొటో యెందుకు తీయించుకొన్నావని దెబ్బలాడలేదు—" అన్నది విమల.

"అయితే ఆ ఫొటో బట్టబయలైనా నీ కేమీ బెంగ లేదా?"

"కొంప మునిగిందేముంది? నువ్వు ఇన్సాఫ్ కా తరాజు చూశావా? అందులో మానభంగం పొందిన జీనత్ యేం చేసింది? తన పరువు బజార్న పడినా ఫరవాలేదని చెప్పి కోర్టుకెక్కింది. ఆడపిల్లల్ని యిలా బ్లాక్ మెయిల్ చేయా లనుకునే వెధవలకి నావంటి ధైర్యవంతురాలైన అమ్మాయే మందు. ఆ ఫొటోలు ఊరంతా పంచిపెట్టినా నేనేమీ భయ పడను. ఇందులో సిగ్గుపడాల్సింది మాత్రం యేమున్నది కనుక....ఏ ప్లేబాయ్ మేగజైనుకో ఫొటో లిచ్చానని అను కుంటే సరిపోతుంది—"

"ఆహా—ఆ తండ్రికి కూతురి ననిపించావు...." అన్నాడు సత్యం.

"నువ్వు చేసే నిర్వాకాలకి—ఈ తండ్రీ కూతుళ్ళు కాబట్టే తట్టుకోగలుగుతారు. ఆ విషయం మరచిపోకు—" అన్నది విమల.

సరిగ్గా అప్పుడు సత్యానికి గుర్తుకు వచ్చింది—"అయ్యో బాబోయ్—అసలే ఇప్పుడు మామయ్య మంచి కోపంమీద వుంటాడు నేనేం చేసేది—నాకు తెలిసిన రెండో వార్త యెలా చెప్పేది?...." అంటూ అతడు కంగారు పడ సాగాడు.

"ఏం జరిగింది బావా?" అన్నది విమల.

"ఏం జరిగిందా? మామ య్యెంత వద్దన్నా వినకుండా ప్రోత్సహించి ఆయనచేత ఓ పిక్చర్‌కి లక్షయాభై వేలు ఫైనాన్స్ చేయించాను. పిక్చర్ తయారీలో వుండగానే దానికి అడ్డమైన ఇబ్బందులూ వచ్చాయి. ఏవో పేచీలు వచ్చి ఇద్దరు డైరెక్టర్లను మార్చాడు నిర్మాత. కథ చాలా చెత్తగా వున్నదనీ—విడుదలౌతుందని ప్రకటించగానే ఫెయిలై పోతుందనీ పాత డైరెక్టర్లంటున్నారు. ఈ సినిమాకు అదే ప్రాణమనీ—హీరోయిన్ తన పాత్రకు ప్రాణం పోసి యెంతగానో సహకరిస్తున్నదనీ — నిర్మాత అంటూ వచ్చాడు.

నాలుగు రోజుల క్రితం పాత డైరెక్టర్లు హీరోయిన్‌తో ఏం చెప్పారో గానీ ఆమె ఈ చిత్రం మానుకున్నది. ఇప్పటికి పిక్చర్ మూడొంతులు తయారయింది. నిర్మాతకూ హీరోయిన్‌కూ తగాదా పరిష్కారమవుతుందని అంతా అనుకున్నారు. కానీ అలాంటి చెత్త చిత్రంతో కొనసాగించి తన నటనా జీవితాన్ని పాడుచేసుకునే ఉద్దేశ్యం తనకు లేదని హీరోయిన్ మరీ మరీ చెప్పింది. నిన్న సాయంత్రం నిర్మాత గుండె జబ్బుతో మరణించాడు. ఎవ్వరూ ఆయన గురించి పట్టించుకోవడంలేదు. ఏదో ఓ సినిమా పత్రికలో మారుమూల కాలంలో నాలుగులైన్ల వార్తగా వేశారు దీన్ని. నాకు మాత్రం మద్రాసునించి ఫోన్ వచ్చింది.మనవి

లక్షయాభై వేలు పోయినట్లే—"

"చచ్చాం—" అన్నది విమల.

"నీకేం—ఇప్పుడు నా పని వుంది—" అన్నాడు సత్యం.

అయితే అతడు ధైర్యం తెచ్చుకుని సీతాపతి వద్దకు వెళ్ళి మొత్తంమీద జరిగిన విషయాన్ని చెప్పుకున్నాడు.

సీతాపతి చలించలేదు—"లక్షయాభై వేల రూపాయల నష్టం తట్టుకునే స్టేజిలో నేనున్నాను—అది నా అదృష్టం" అన్నాడాయన.

"నన్ను క్షమించు మామయ్యా—ఇదంతా నా వల్లే జరిగింది—"

"ఇందులో నువ్వేం చేశావు? కొంపదీసి ఆ నిర్మాతను నువ్వుగానీ చంపలేదు గదా—" అన్నాడు సీతాపతి.

"నా సలహా మీదనే గదా—నువ్వు ఫైనాన్స్ చేశావు...."

సీతాపతి కోపంగా సత్యం వంక చూసి—"ఇంకెప్పుడూ ఇలాంటి మాట అనకు. నువ్వింకా నాకు సలహాలిచ్చే స్థితికి ఎదగలేదు. నేనవి వినే స్థితికీ దిగజారలేను. ఫలానా థియేటర్లో ఫలానా పిక్చర్ ఆడుతోందీ, బాగుందీ అంటే అది సలహాకింద రాదు.సమాచారం అందివ్వడం అనిపించుకుంటుంది. నువ్వూ అంతే చేశావు. ఆ పిక్చర్ ఫైనాన్స్ చేయాలన్నది పూర్తిగా నా నిర్ణయం. నా నిర్ణయాలు సాధారణంగా దెబ్బ తినవు. దెబ్బతింటే ఆ బాధ్యత నాది. ఇంకెప్పుడూ నాకు సలహాలిచ్చానన్న భ్రమలో పడకు. వెళ్ళు—" అన్నాడు.

ఆయన తననేమీ అననందుకు సత్యానికి సంతోషమే కలిగింది. అతడుత్సాహంగా అక్కణ్ణించి కదలబోతూండగా

సీతాపతి పిలిచి—"కాబోయే నీ భార్యకు నీవేవో ఫొటోలు తీసి పారేసుకున్నావని తెలిపింది. అవి ఓ వెధవకు దొరికాయి. వాడు దబ్బడుగుతున్నాడు. నేను వాడికి ఒక్క పైసా కూడా ఇవ్వను. ఇది నీకు పరీక్ష సమయం. ఈ యిబ్బందిలోంచి ఎలా బైటపడతావో యేమో — నా ఎకౌంట్సులో పైసా తేడా వచ్చినా నేను సహించను— అయినా ఫొటోలు తీసినవాడివి—వాటిని పారేసుకోవడమేమిటి? వెళ్ళు—వాడెవరో తెలుసుకుని తెలివిగా ఆ ఫోటోలు సంపాదించి వాణ్ణి పోలీసులకు అప్పగించు—" అన్నాడు.

సత్యం అక్కణ్ణించి బయటపడ్డాడు.

3

నాలుగు రోజులు గడిచాయి. ఫొటోల గురించి రోజూ హెచ్చరిక వస్తూనే వున్నది. క్రమంగా ఆ హెచ్చరిక సత్యానికీ, పార్వతమ్మకు, విమలకు కూడా వచ్చింది.

పదివేలిచ్చి ఆ ఫోటోలు విడిపించుకోవడమే మంచిదని ఆ ముగ్గురికీ తోచింది. కానీ సీతాపతి మాత్రం ససేమిరా అంటున్నాడు.

ఆయనది మొండి పట్టు. ఒకసారి కాదన్నాడంటే అంతే!

వాళ్ళకు శాంపిల్‌గా నలుగురికీ నాలుగు ఫొటోలు అందాయి. అవి చూపినప్పట్నించీ విమలకు మొదట్లో వున్న గుండెధైర్యం నశించిపోయింది. తను నలుగురి ముందూ అవమానంపాలు కావాలని ఆమె భయపడుతున్నది? సత్యం అవమానంతో కుంచించుకుపోతున్నాడు. ఇదంతా తన తెలివితక్కువతనం వల్ల వచ్చింది. బ్లాక్ మెయిలర్ని పట్టుకునేందుకు అతడు చేసిన ప్రయత్నాలన్నీ

వృథా అయిపోయాయి.

సీతాపతి మాత్రం బ్లాక్ మెయిలర్‌కు ఒక్క పైసా కూడా ఇవ్వడానికి వీల్లేదన్నాడు.

ఓ రోజు విమల తల్లివద్ద ఏడ్చి తండ్రిని తిట్టింది— "కన్నకూతురు పరువుపోతుంటే ఆయనకు నిమ్మకు నీరెత్తినట్టైనా లేదు—" అన్నదామె.

"మీ నాన్న సంగతి నీకు తెలియదే—ఆయన చాలా లోతైన మనిషి. ఎంతటి బాధనైనా తనలో ఇముడ్చుకొని పైకి మామూలుగా కనపడతారు. తన బాధను యెవరితోనూ పంచుకొనడం ఆయన కిష్టముండదు. అది మంచిది కాదని డాక్టర్ చెప్పాడు. ఒకరితో కష్టసుఖాలు చెప్పుకోని వాళ్ళకు గుండెపోటు వచ్చే అవకాశమున్నదట. అయినా ఆయన వినరు. నీ గురించి ఆయన ఎంతగా మథనపడుతున్నారో నువ్వూహించలేవు—" అన్నది పార్వతమ్మ.

సీతాపతి మాత్రం ఇంట్లో యెవ్వరితోను మాట్లాడ్డం లేదు. బ్లాక్ మెయిలర్ గురించి తప్ప ఇంకే విశేషమైనా మాట్లాడే పక్షంలోనే ఎవరయినా తనతో మాట్లాడవచ్చునని ఆయన చెప్పాడు. అందుకని ఎవరూ ఆయనవద్దకు రావడం లేదు.

సీతాపతి ఒంటరిగా కూర్చుని వుండగా ఫోన్ వచ్చింది. తీయాలా, మానాలా అని ఆలోచిస్తూనే ఆయన ఫోన్ తీశాడు. అయితే అది బ్లాక్ మెయిలర్నించి కాదు.

ఫోన్ చేసింది జగన్నాథం.

"సీతాపతిగారూ! మీ రోసారి అర్జంటుగా రావాలి—" ఒక్కటే మాట.

జగన్నాథం కంఠంలో కంగారు వున్నది. ఆయన కంగారుపడే టైపు కాదు. అంటే యేదో జరిగిందన్న

మాట.

సీతాపతి తక్షణం బయల్దేరి జగన్నాధం యింటికి వెళ్ళాడు.

"మీ కీ విషయం ఎలా చెప్పాలో తెలియడంలేదు—" అన్నాడు జగన్నాధం.

"ఏమయింది?" అన్నాడు సీతాపతి.

"మన గోడౌన్ ఒకటి కాలిపోయింది. అందులో అన్నీ ఎలక్ట్రానిక్స్ గూడ్సున్నాయి. మొత్తం నాలుగులక్షలు విలువచేసే సరుకు పోయింది...."

సీతాపతి అదోకలా జగన్నాధంవంక చూపి—"సరుకు ఇన్సూర్ చేయలేదు కదూ—" అన్నాడు.

"మీరు చేయాలన్నారు. నేనే వద్దన్నాను ..." అన్నాడు జగన్నాధం.

"నష్టం ఎంతన్నారూ?" అన్నాడు సీతాపతి మళ్ళీ.

జగన్నాధం మాట్లాడలేదు.

"అలా దిగులుగా వున్నారేం—కొంపదీసి ఆ గోడౌన్ మీరే అంటించలేదు కదా!" అన్నాడు సీతాపతి అదోకలా ముఖం పెట్టి.

"నేనెందుకు అంటిస్తానండీ—అందువల్ల నాకు ప్రయోజన మేమిటి?"

"ప్రయోజనమున్న పనులే చేస్తానని మీ రనుకొంటున్నారా? అయితే యిప్పుడిలా దిగులుపడడంవలన ప్రయోజన మేమిటి?"

జగన్నాధం మాట్లాడలేదు.

"అసలు గోడౌన్ యెలా అంటుకొంది? మన శత్రువులెవరయినా కావాలని ఈ పని చేశారా? లేక ప్రమాదవశాత్తూ జరిగిందా?"

"ప్రమాదవశాత్తూ జరిగిందనే అనుకుంటున్నాను. కానీ ఇందులో యెవరిచేయైనా వుంటే అందులో ఆశ్చర్యంలేదు. ఎందుకంటే ప్రత్యేకంగా ఆ గోడౌన్ ఒక్కటే కాలింది...."

సీతాపతి నవ్వి—"ఆ గోడౌన్‌కో ప్రత్యేకత వున్నది. అందులో మనవద్ద లాల్ అండ్ కంపెనీ సరుకు వున్నది. కారణాంతరాలవల్ల ఆ కంపెనీ మూతపడింది. మోహన్‌రావు వద్దకూడా లాల్ అండ్ కంపెనీవారి ఎలక్ట్రానిక్స్ గూడ్సు పదిలక్షలు విలువ చేసేవి వున్నవి. ఆ గూడ్సుకు మంచి పేరున్నది. ధర పెంచుదామని ఆయన మనకు కబురు చేశాడు. మనం వినలేదు. ఆయన బ్రతిమాలాడు. మనం పట్టించుకోలేదు. తీరి కూర్చుని ధర పెంచడం మన కిష్టంలేదు. అవకాశమున్నప్పుడు వచ్చే లాభం పోగొట్టుకొనడం ఆయన కిష్టంలేదు. ఒకే సరుకు ఆయనో ధరకూ, మనమో ధరకూ అమ్మితే—అందులోనూ మన ధర తక్కువగా వుంటే ఆయనకు చెడ్డపేరు వస్తుంది. ఈ విషయంలో మోహనరావు ఉపాయాలన్వేషిస్తున్నాడు. మన గోడౌన్ తగులడింది—" అన్నాడు.

"అవునండీ—యీ విషయం నాకు తట్టనేలేదు...."

"ఎంత ఖర్చయినా ఫరవాలేదు. మోహనరావు మనుషులీ పని చేశారని ఋజువులు సంపాదించడానికి ప్రయత్నించండి—" అన్నాడు సీతాపతి.

"సాధ్యపడుతుందంటారా?" అన్నాడు జగన్నాధం.

"మోహనరావు కిలాంటి పనులు చేసిపెట్టగలవాడొకడున్నాడు. వాడి పేరు పుల్లయ్య. ఇలాంటి పనులకు మోహనరావు వాడికిచ్చే ప్రతిఫలం అయిదువేలకు మించదు. ఈ అవకాశాన్ని మనం వదులుకోకూడదు. పుల్లయ్యను మన వైపు తిప్పుకోవాలి. డబ్బు పారేస్తే వాడు వెంటనే మన

వైపు తిరుగుతాడు. అప్పుడు మోహనరావును మనమో ఆట ఆడించవచ్చును ...."

"అయితే వాడికో పదివేలు పారేద్దామా?" అన్నాడు జగన్నాధం.

"జగన్నాధంగారూ — ఇలాంటి విషయాల్లో మీకు ఒడుపు యెప్పటికి తెలుస్తుందో నాకు తెలియదు. కానీ పుల్లయ్య ఆలోచన లేనిమనిషి. వాడు మోహనరావుకు నమ్మకంగా పని చేస్తున్నాడు. వాణ్ణి మనవైపు తిప్పుకోవాలంటే వాడు మనలో మోహనరావుకి లేని గొప్పతనం చూడాలి. మోహనరావుకు కక్కుర్తి వుంది. మనకు లేదు. అది వాడు గ్రహించాలి ...."

"అంటే యెంతిద్దా మంటారు. పోనీ ఓ...." అంకె చెప్పడానికి తడబడ్డాడు జగన్నాధం.

"లక్ష యిస్తామని చెప్పండి" అన్నాడు సీతాపతి.

జగన్నాధానికి గుండె ఆగినట్లే అనిపించింది. ఎందుకూ కొరగాని ఓ గూండా వెధవకి లక్షరూపాయలా? అందులోనూ యింత నష్టం వచ్చేక ...

"మీరు కాస్త ఆలోచించండి....అసలే నష్టపోయి వున్నాం."

"గోడౌన్ గురించేగా మీరనేది — మీకు తెలియదేమో. నేను ఫైనాన్స్ చేసిన సినిమా సగంలో ఆగిపోయింది. లక్షా యాభై వేలు పోయినట్టే — ఎందుకంటే ఆ నిర్మాత గుండె ఆగి చచ్చాడు ..." అన్నాడు సీతాపతి.

జగన్నాధం తెల్లబోయాడు. ఎంత మామూలుగా చెబుతున్నాడు? ఇలాంటి విషయం తను విన్నాడంటే గుండె ఆగి చస్తాడు.

"అరే—ఇంట్లోంచి ఏదో మంచి వాసన వస్తున్నదే—

ఈ రోజు మీ యింట్లో పులిహోరగానీ చేశారేమిటయ్యా"
అన్నాడు సీతాపతి వున్నట్లుండి.

"అవునండి. ఉండండి—తెప్పిస్తాను...." అంటూ ఆయన—"ఇదిగో ఏయ్...." అంటూ కేకపెట్టి భార్యామణి వొచ్చేలోగా తనే లోపలకు వెళ్ళాడు. కొద్దిక్షణాల్లోనే ఓ ప్లేటునిండా పులిహోర తెచ్చాడు. "చెల్లెమ్మ చేయి మాహాత్మ్యం — పులిహోరక్కూడా యింకా రుచి పెంచ వచ్చునని నాకిప్పుడే తెలిసింది" అంటూ సీతాపతి ఆ పులిహోరను ఆప్యాయంగా తిన్నాడు.

అప్పటికి జగన్నాధం భార్య అక్కడకు వచ్చింది. సీతాపతి ఆమెను చూసి — "చూడమ్మా—పది కాలాలపాటు యిలాంటి పులిహోరే చేస్తూ వర్ధిల్లు" అన్నాడు.

ఆయన వెళ్ళిపోయాక — "ఆయనంత హుషారుగా వున్నారు. మీరు అసలువార్త ఆయనకు చెప్పలేదా?" అన్నది జగన్నాధం భార్య.

"చెప్పాను. కానీ దానికి విచారించడానికి బదులు ఆయన పులిహోర రుచికి ఆనందిస్తున్నాడు" అన్నాడు జగన్నాధం తేరుకొంటూ.

4

సీతాపతి తిన్నగా ఓ యింటికి వెళ్ళాడు.

"రండి సార్" అంటూ అతడి నాహ్వానించాడు ప్రసాద్.

"ఏమయ్యా డిటెక్టివ్ — నేనొచ్చేసరికి నువ్వింట్లో వుంటావనుకోలేదు. ఈపాటికి నా కేసు పరిశోధిస్తూ బయట తిరుగుతూంటా వనుకున్నాను."

"ఎక్కడని తిరిగేది సార్—ఎక్కడా చిన్న క్లూకూడా దొరకడంలేదు. మీ యింటికి ఫోన్ వచ్చినపుడల్లా ఆ

విషయం మీరు నాకు తెలియజేస్తూనే వున్నారు. నేను వాడి ఉనికిని తెలుసుకొని పట్టుకొనేలోగా — దొరికినట్లే దొరికి పారిపోతున్నాడు. ఈ రోజు వాడు నాకూ ఓ ఫోటో పంపించాడు. అంటే నేను రంగంలోకి దిగానని వాడికి తెలిసిపోయిందన్నమాట."

"ఏదీ ఆ ఫొటో!" అన్నాడు సీతాపతి ఆత్రుతగా.

"అమ్మమ్మ....అలాంటి ఫొటో నావద్ద వుంచుకొంటానా — వెంటనే దాన్ని దహనం చేసేశాను...." అన్నాడు ప్రసాద్.

సీతాపతి తృప్తిగా నిట్టూర్చి — "వాడు దొరకదంటావా?" అన్నాడు.

"వాడికి పదివేలూ యివ్వడమే మంచిదనిపిస్తోంది"— అన్నాడు ప్రసాద్.

"మరి నీ సంగతేమిటి?"

"మీరు నాకిచ్చిన ఫీజు వాపసు యిచ్చేస్తాను. నామీద ఆశపెట్టుకుని మీరు నిశ్చింతగా వుండవచ్చును — అప్పుడు మీ అమ్మాయి పరువు బజారు పాలైతే అందులోకి నా బాధ్యతకూడా వస్తుంది" అన్నాడు ప్రసాద్.

"ఏడిపినట్లుంది" అన్నాడు సీతాపతి కోపంగా — "నా కూతురి పరువు కాపాడుకోవడం నాకు చేతకాదనుకొన్నావా? ఆ బాధ్యత నీకు అప్పగించే ననుకున్నావా? ఇలాంటి పిచ్చి పిచ్చి భ్రమల్లో జీవించకు. నీ బాధ్యత నేరస్థుణ్ని పట్టుకోవడం. ఆ పని బుద్ధిగా, శ్రద్ధగా చేయి. చేత కాక పోతే చేతకాదని ఏడు. అంతేగానీ నా గురించి ఏవో త్యాగాలు చేస్తున్నానని అనుకోకు. ఒకసారి నేనిచ్చిన కేసు చేపట్టేక అందులోంచి బయటపడ్డమూ అంత సులభంకాదు.

నువ్వీ కేసు జయప్రదంగా పూర్తిచేశావా—సరేసరి.... లేదా నీ బిల్ల ఊడపెరికించి నీకీ ఊళ్ళోఉప్పు, నీళ్ళు పుట్టకుండా చేస్తాను."

"మన్నించండి సార్" అన్నాడు ప్రసాద్.

"ఫీజు వెనక్కిస్తాట్ట.... మొనగాడు" అని గొణిగాడు సీతాపతి.

ప్రసాద్ మాట్లాడలేదు.

సీతాపతి అక్కణ్నుంచి కదలబోతూండగా కడుపులో ఏదో నొప్పి వచ్చింది. ఆయన ఒక్కక్షణం అలాగే నిలబడ్డాక వున్నట్లుండి చతికిలబడిపోయాడు.

"ఏమయింది సార్" అన్నాడు ప్రసాద్ కంగారుగా ఆయన్ని సమీపించి.

"నీకు కారు డ్రైవింగు వచ్చా?"

"రాదు సార్!"

"నువ్వేం డిటెక్టివువయ్యా!" అన్నాడు సీతాపతి చిరాగ్గా.

ప్రసాద్ మాట్లాడలేదు. అతడికి కారు డ్రైవింగ్ వచ్చును కానీ మరీ అంత బాగా రాదు. సీతాపతి కారు విషయంలో అతడు రిస్కు తీసుకోదల్చుకోలేదు.

"అయితే ఫోన్ చేస్తావా?"

"ఇంటికా సార్...."

"ఇంటికాదయ్యా.... హాస్పటల్‌కి."

"హాస్పటల్‌కి ఫోన్‌చేస్తే—అక్కడికి మీరెలా...."

సీతాపతి అతడివంక చిరాగ్గా చూసి "నాతో మాట్లాడ్డం యెప్పటికి నేర్చుకుంటావయ్యా—డాక్టర్ నరేంద్ర డిస్పెన్సరీకి ఫోన్ చేయి. అక్కడికి నేనెలా వెడతానన్నది ఆయన చూసుకుంటాడు" అన్నాడు.

ప్రసాద్ ఫోన్ చేశాడు. కొద్దిక్షణాల్లో డాక్టర్ నరేంద్ర స్వయంగా అక్కడకు వచ్చాడు.

5

"అదేమిటండీ అలా వున్నారు" అన్నది పార్వతమ్మ.

సీతాపతి ఆమెవంక చూడలేదు "ఇదిగో—ఆ సత్యానికి చెప్పు. పదివేలూ యిచ్చి ఆ ఫొటోలు విడిపించుకోమని" అన్నాడాయన ఎటో చూస్తూ.

పార్వతమ్మ తెల్లబోయింది. అయితే ఆమెకు తెలుసు. కూతురి ఫొటోల విషయం ఆయన మనసును దహించి వేస్తున్నదని.

"ఏమయిందండీ" అన్నదామె.

"మనకేదో కనిపట్టింది. డబ్బుతో పరువు నిలపాలను కున్నాను. కానీ ఆ డబ్బే మనకు నిలబడేలా లేదు."

సీతాపతి అంత నిరుత్సాహంగా వుండడం ఆమె యెన్నడూ చూడలేదు. ఆయననలా చూస్తూంటే ఆమె కేదోలాగుంది సింహగర్జన గుండెలనదిరించవచ్చు. కాని సింహం గర్జించక పోతే—దాని కేదో అయిందనీ అర్థం....

"ఏం జరిగిందండీ?—" అన్నది పార్వతమ్మ మళ్ళీ.

"ఆ వెధవెవడో అమ్మాయి ఫొటోలు ఊరంతా పంచి పెడతానని బెదిరిస్తున్నాడు. సినిమాకని మనం పెట్టిన లక్ష యాభై వేలు పోయింది. గోడౌన్లో అగ్ని ప్రమాదం జరిగి ఇప్పుడు యింకో నాలుగు లక్షలు పరశురామ ప్రీతి అయ్యాయి. వరుసగా ఒకదాని తర్వాత ఒకటి....బ్రతి కుంటే యింకా యెలాంటి వార్తలు వినాల్సొంటుందో ఏమిటో...."

సీతాపతి కళ్ళలో నీళ్ళు కూడా తిరిగాయి.

పార్వతమ్మ భర్తవంక జాలిగా చూసి—"మనకేమీ జరుగదు. అంతా మన మంచికే అంటారు. మీరు అన్నీ మీ మనసులో దాచుకుని మాతో మీ బాధల్ని పంచుకోరు. అందుకే అలా వున్నారు. నాలుగు రోజులు మీరు యిల్లు కదలకండి. విశ్రాంతగా వుండండి. అన్నీ చక్కబడతాయి" అన్నది.

"నీకు తెలియదే—లక్ష్మి వెళ్ళేముందు హెచ్చరికలు యిస్తుంది. వ్యాపారంలో డబ్బు పోవడం మొదలు పెడితే—నదికి గండి పడ్డట్లే! మనకు చెడ్డ రోజులు వచ్చాయి...."

సీతాపతి ఏడుస్తున్నాడు. ఆయన ఏడుస్తూండగా చూడడం అదే మొదలు—పార్వతమ్మకు. భర్త నలా చూస్తూంటే ఆమెకూ ఏడుపు వచ్చింది ఆమె ఆయన్ను గదిలోనికి తీసుకొని వెళ్ళింది. మంచంమీద పడుకోబెట్టింది.

మొదట్నించీ యిలా వుంటే ఏ బాధా వుండేది కాదు. ఇప్పుడాయన ఒకదాని వెనుకగా ఒకటిగా వచ్చిన ఆఘాతాలు తట్టుకోలేక పోతున్నాడు.

పార్వతమ్మ గదిలోంచి వెళ్ళి సత్యాన్ని పిలిచి ఫొటోలు విడిపించుకునేందుకు సీతాపతి అనుమతించాడని చెప్పింది. ఆమె తిరిగి గదిలోకి వెళ్ళేసరికి సీతాపతి ముఖంలో ఏవో మార్పులు—"పార్వతీ—నిద్ర మాత్రలు మింగాను...." అన్నాడాయన.

పార్వతమ్మ ఒక్క పరుగున వెళ్ళి డాక్టర్ నరేంద్రకు ఫోన్ చేసింది, క్షణాలమీద నరేంద్ర వచ్చాడు. అందువల్లనే సీతాపతి రక్షింపబడ్డాడు.

"ఏమిటండీ—ఏమయింది మీ గుండె ధైర్యం—" అన్నాడు నరేంద్ర.

"జీవితంలో ఎన్ని కష్టాలొచ్చినా భరించగలను. కానీ ఇందాకా మీరు చెప్పారే—నే నింక పులుపూ, కారం తిన కూడదని! అవి లేకుండా బ్రతకలేను. అందుకే నా జీవితాన్ని అంతం చేసుకోవాలనుకున్నాను...." అన్నాడు సీతాపతి.

నరేంద్ర ఆశ్చర్యంగా—"ఓహ్—అదా! ఈ వేళ ఏప్రిల్ ఫస్టు గదా అని చిన్న జోక్ చేశానంతే...." ఆ ఒక్క కారణంగా ఆయనింత పని చేస్తాడని డాక్టరేమిటి—అక్కడున్న ఎవ్వరూ అనుకోలేదు.

"నిజమా?" అంటూ సీతాపతి చర్రున లేచాడు—"పార్వతీ ముందు సత్యానికి ఫోన్ చేయి—ఆ ఫొటోల వెధవకి డబ్బివ్వద్దను...."

ఈసారి పార్వతమ్మ బాధపడలేదు. భర్త ఆరోగ్యం మామూలుగా అయినందుకు సంతోషించింది. సీతాపతిలో ఆమెకు గర్జిస్తున్న సింహం మళ్ళీ కనబడుతోంది. □

బక్కవాడి బరువు!



శవాలను మాయంచేస్తాం!

కొర్లెభట్ల భానుమూర్తి

"కూరలకొట్టువాడు తను చెప్పిన ధర రాకపోతే, ఆ కూరలు కుళ్ళిపోతే పారేయనన్నా పారేస్తాడే గాని, దాని ధర తగ్గించడు" అన్నాడు ఓంకారం.

"ఏం, ఇప్పుడదీ యెందుకు గుర్తొచ్చింది" అన్నాడు శ్రీకారం.

"ఎందుకంటే మన బాసు పరిశోధవరావు పిచ్చివేషాలు చూసి, ఈ తణుకులో ఉన్న డిటెక్టివ్‌లలో మనకి పెద్ద పేరుంది. అలాంటప్పుడు మన ఫీజు ఇంత తావాలి అని డిమాండ్ చేయడు మన బాస్. వాళ్ళు ఎంతిస్తే అంత ముష్టి కింద పుచ్చుకొంటాడు. పైగా వెధవ ప్రిన్సిపుల్స్. మనకి ఫీజిచ్చినవాడు దోషి అయితే వాడినే ఉరికంబానికి ఎక్కిస్తాడు గాని, వాడి తరపున పని చేసి వాడిని రక్షించడు" అన్నాడు ఓంకారం.

"అదేమిటి, దోషుల్ని శిక్షించి, నిర్దోషుల్ని రక్షించటమేగా మన డిటెక్టివ్‌లు చేసేది" అన్నాడు శ్రీకారం.

"అది పోలీసులు, కోర్టులు చేస్తాయి. మనకి ఫీజిచ్చిన వాడు దోషి అయినా, నిర్దోషి అయినా వాడి తరపున పని చేసి వాడిని రక్షించటమే మన వృత్తి. అందులోను దోషిని రక్షిస్తే మనకి ఫీజు ఎక్కువ ముడుతుంది—" అన్నాడు ఓంకారం. ఇంకా యేదో చెప్పబోతుంటే ఫోను మ్రోగింది.

ఓంకారం ఎత్తాడు ఫోన్. అవతలనించి ప్రముఖ ధనవంతుడు జగన్నాధరావుగారు మాట్లాడటం వినిపించి, సీట్లోంచి లేచి నిలుచున్నాడు ఓంకారం. కాసేపు మాట్లాడి పెట్టేశాడు. ప్రశ్నార్థక మొహంతో చూస్తున్న శ్రీకారంతో "జగన్నాధరావుగారు మనల్ని వాళ్ళ ఇంటికి రమ్మన్నారు" అన్నాడు ఓంకారం.

"జగన్నాధరావుగారంటే మరి పెద్ద కేసు అయి వుంటుంది. కాని ఇప్పుడెలా? బాస్ కాకినాడలో పనివుండి వెళ్ళారు కదా" అన్నాడు శ్రీకారం.

"పిచ్చి మొహమా, ఇదే మంచి తరుణం. ఆ జగ

న్నాధరావుగారి కేసుని మనం జాగ్రత్తగా పరిశోధించి, వారి మన్ననలని పొందితే మన పేరు దశదిశలా మారు మ్రోగుతుంది. అప్పుడు మన బాస్ పరిశోధనరావుని తప్పించి మనమే ఈ ఆఫీసుకి బాసులమవుదాము. 'వాసు అండ్ శేషు' డిటెక్టివ్ ఏజన్సీలా 'ఓంకారం అండ్ శ్రీ కారం డిటెక్టివ్ ఏజన్సీ' తెరుద్దాం. ఇక మన పని మూడు హత్యలు—ఆరు ఫీజుల్లా సాగుతుంది" అని కలల్లో తేలి యాడుతూ మాట్లాడసాగాడు ఓంకారం.

"ఆలులేదు చూలులేదు అత్తకొడుకు పేరు సోమ లింగంలా వుంది—నీ వరస చూస్తూంటే! అసలు ఆయన యెందుకు పిలిచాడో, యేమిటో కనుక్కోకుండానే గాలిలో మేడలు కట్టేస్తున్నావు. పడిపోగలవు జాగ్రత్త" అని హెచ్చరించాడు శ్రీకారం.

"అయితే, నడు. ఇప్పుడే జగన్నాధరావుగారింటికి వెళ దాము" అన్నాడు ఓంకారం.

ఓంకారం ఆఫీసుకి తాళం వేసొచ్చేలోగా, శ్రీకారం షెడ్‌లోవున్న పాత సువేగా తీసుకొచ్చాడు. ఇద్దరూ దాన్ని అధిరోహించి జగన్నాధరావుగారింటికి బయలుదేరారు.

"నీలిమా బుక్‌సెంటర్ మీదుగా పోనివ్వు. అపన కొనుక్కుంటాను" అన్నాడు శ్రీకారం.

నీలిమా బుక్‌సెంటర్ దగ్గర సువేగాని ఆపి అపన వచ్చిందా అని అడిగాడు ఓంకారం. వచ్చింది, కాని అయి పోయాయి, ఏజంటుని అడగండి అని చెప్పాడు నీలిమా బుక్‌సెంటర్ ప్రొప్రయిటర్.

సరే అని స్టార్ట్ చేయబోతే ఒకపట్టాన స్టార్ట్ అవలేదు. "దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన అన్నట్టు వుంది. అసలు ఆ జగన్నాధరావు ఫీజు యిస్తాడో, లేదో తెలియదు కాని

యిదీ చెడిపోయింది" అని దాన్ని తీసుకొని అక్కడేవున్న మోటార్ షెడ్‌లో పడేసి, కాళ్ళీడ్చుకొంటూ జగన్నాధ రావు గారింటికి బయలుదేరారు ఓంకారం, శ్రీకారంలు.

2

వీళ్ళకి వీధిలోనే యెదురువచ్చాడు జగన్నాధరావు. మొహం కొద్దిగా ఆదుర్దాగా వుంది. వీళ్ళని చూస్తూనే నవ్వు పులుముకొని లోపలికి ఆహ్వానించాడు.

సోఫాలో కూర్చొన్నాక తానే స్వయంగా టిఫిన్, కాఫీ తీసికొచ్చి యిచ్చాడు. వాళ్ళు అవి తీసుకొన్నాక ఆ ప్లేటులు, గ్లాసులు తానే స్వయంగా లోపల పడేసి వచ్చి ఓంకారం, శ్రీకారాలకి ఎదురుగా కూర్చొని "అసలు విషయం చెప్పేస్తున్నాను. నా బావమరిదిని యెవరో చంపే శారు. అదీ నా ఇంట్లోనే. పోలీస్‌లకి చెబితే లేనిపోని గొడవ. నాకున్న పేరు ప్రతిష్టలు నశించిపోతాయి. కనుక మిమ్మల్ని పిలిపించాను. మీ బాస్ కాకినాడ వెళ్ళారని తెలుసు. నాకు కావలసింది మీ బాస్‌కాదు. మీరే!"—అని యింకా ఏదో చెప్పబోతున్న జగన్నాధరావుగారిని శ్రీకారం ఆపి.

"ఆ హత్య యెవరు చేశారో మేము కనుక్కోవాలా" అని అడిగాడు.

"కాదు. ఆ హత్య ఎవరు చేసినా నాకు ఫరవాలేదు. కాని ఆ శవం యిప్పుడు నా యింట్లోనే వుంది. నా భార్యా పిల్లలు అనకాపల్లిలో మా చుట్టాలింటికి వెళ్ళారు. నా బావమరిదికి యింకా పెళ్ళికాలేదు. పేరు హరగోపాలు. ఆంధ్రా బ్యాంకులో ప్రొహిబిషనరీ ఆఫీసర్‌గా చేస్తున్నాడు. ఇకపోతే మీరు ఆ శవాన్ని మూడోకంటివాడికి తెలీకుండా మాయం చేయాలి. అలాచేస్తే పదివేల రూపాయలిస్తాను"

అన్నాడు జగన్నాధరావు.

"పదివేల రూపాయలా" అని నోరు వెళ్ళబెట్టాడు ఓంకారం.

"ఛీ, ఛీ శవాన్ని మనం మాయం చేయడమేమిటి? మన బాస్‌కి తెలిస్తే యింకేదన్నా వుందా! నా మాట విను, పదివేలకి కక్కుర్తి పడకు" అన్నాడు శ్రీకారం, ఓంకారంతో.

"ఆ కుసుమతో పెళ్ళయ్యాక, నీకు పిరికితనం ఎక్కువౌతోంది. మనం ఎన్ని కేసులు పరిశోధిస్తే పదివేలు దక్కుతాయి" అని శ్రీకారాన్ని కసిరి, "ఇరవై వేలిస్తే ఆ శవాన్ని నేను మాయం చేస్తాను" అని జగన్నాధరావుతో చెప్పాడు ఓంకారం.

"ఆల్‌రైటు.....ఇరవై వేలిస్తాను. ఇక ఆ శవాన్ని మాయంచేసే బాధ్యతమీదే" అన్నాడు జగన్నాధరావు.

"నో, నో, నేను చస్తే ఆ పని చేయను" అన్నాడు శ్రీకారం.

"కొండంత అండగా నేను నీ వెంట వుంటే దడుస్తావేం. నీ ప్రాణానికి, నా ప్రాణం అడ్డు" అని శ్రీకారాన్ని బతిమిలాడి వప్పించి, "ఏది ఆ శవం?" అని జగన్నాధరావుని అడిగాడు ఓంకారం.

"ఉండండి, మీ జేబులు ఒకసారి చూపండి" అని వాళ్ళ జేబుల్లో ఉేపురికార్డర్లవంటి పరికరాలు లేవని తెలుసుకొని, బీరువాలోంచి ఇరవై వేలు తీసి వారికి అందించాడు జగన్నాధరావు. తర్వాత వారిని శవం వున్న గదిలోకి తీసుకెళ్ళాడు. శవం హాయిగా నిద్రపోతున్నట్టు వుంది ఓంకారం, శ్రీకారం అనుకొన్నట్టు ఆ శవం భయంకరంగ లేదు.

"ఈ శవాన్ని ఏం చేస్తారు? అంటే యెలా మాయం చేస్తారు" అని అడిగాడు జగన్నాధరావు.

"దీన్ని పెట్టెలో పెట్టి సర్కారు ఎక్స్ప్రెస్‌లో తీసు కెళ్ళి, కాకినాడలో సముద్రంలో పడేస్తాను" అన్నాడు ఓంకారం.

"అయితే, ఒక పెట్టె యిస్తానని" లోపలికి వెళ్ళి ఒక పెద్ద పెట్టె మోసుకొచ్చాడు జగన్నాధరావు. అందులో హర గోపాలు శవాన్ని మోసుకొచ్చి పెట్టారు. దానికి తాళంవేసి ఓంకారం, శ్రీకారం దాన్ని బయటికి మోసుకొచ్చి, రిక్షా యెక్కించి, రిక్షాలో ఓంకారం, శ్రీకారం కూర్చొన్నారు. జగన్నాధరావు మర్యాదకైనా బయటకు రాలేదు.

3

పరిశోధనరావు ఫోనుమోత విని బద్ధకంగా లేచాడు. పరిశోధనరావు కాకినాడనుంచి వచ్చి రెండు గంటలే అయింది.

వచ్చేసరికి తాళం వేసుంది ఆఫీస్‌కి. తన దగ్గర వున్న మారుతాళం చెవితో తాళంతీసి, స్నానంచేసి అప్పుడే పడు కొన్నాడు. నిదురపట్టబోతుంటే ఫోన్ మోగింది. విసురుగా తీసాడు ఫోను. అవతల్నించి ఎస్పై ముకుందరావు మాట్లా డేది విని పరిశోధనరావుకి మతిపోయింది.

ఫోను పెట్టేసి, బట్టలు వేసుకొని పోలీస్‌స్టేషన్ వైపు పరుగెత్తాడు పరిశోధనరావు.

పరిశోధనరావుని చూస్తూనే బావురుమన్నారు ఓంకారం, శ్రీకారంను. వాళ్ళని ఊరుకోబెట్టి, బతిమిలాడి అసలు విషయం తెలుసుకొన్న పరిశోధనరావు మొహం పాలి పోయింది.

'ఆ శవాన్ని తీసుకొని వెళుతున్న ఓంకారాన్ని, శ్రీకా

రాన్ని తణుకు రైల్వేస్టేషన్‌లో ఎస్సై ముకుందరావు బృందం అరెస్టు చేశారు' ఇదంతా చెప్పి ఓంకారం "బాస్ బుద్ధి గడ్డితిని ఈ పని చేసాం. మమ్మల్ని క్షమించండి. అయినా పోలీస్‌లు పోలీస్ స్టేషన్‌లో రేప్‌లు చేస్తారని చది వాను గాని, రైల్వేస్టేషన్‌లో అరెస్టులు చేస్తారని తెలీక ఈ పని చేశాం" అన్నాడు.

"ఉట్టిదే బాస్. నేను కావాలని ఓంకారంతో కలవలేదు. ఇదిగో ఈ దగుల్బాజీ నన్ను కలుపుకొన్నాడు" అని ఏడవ సాగాడు శ్రీకారం.

"అసలు ఇదంతా ఆ జగన్నాధరావు మూలంగా వచ్చింది. ఒరే జగన్నాధరావూ" అని అరిచాడు ఓంకారం.

"ఏయ్, ఏమిటా కేకలు పోలీస్‌స్టేషన్‌లో, అయినా ఆ జగన్నాధరావుమీద ఆడిపోసుకొంటారేం, ఆ మహానుభావుడే చెప్పకపోతే మేము మిమ్మల్ని పట్టుకొనేవారమా, ఆయన దేవుడిలాంటి మనిషి" అని ఎస్సై ముకుందరావు జగన్నాధ రావుని భట్రాజులా పొగుడుతూ వుంటే.

"ఏమిటి జగన్నాధరావు మీకు చెప్పాడా? ఆ ఇప్పుడు నా కర్ధమవుతోంది. ఆ జగన్నాధరావే తన బావమరిది హర గోపాలుని చంపేసి, ఆ నేరం నీటుగా మా మీదకి నెట్టేద్దా మనుకొన్నాడు. ఆరి జగన్నాధం, నిన్ను వదిలేస్తే ఇండి యానే అమ్మేస్తావురా!" అని అరవసాగాడు ఓంకారం.

"అయినా మీకు బుద్ధి వుండాలి. ఎవడో పిలిచి నా బావ మరిదిని యెవడో చంపేశాడు. వాడి శవాన్ని మాయం చేయండి అంటే మహదానందపడిపోవటమే. కాస్త ముందు వెనుకలు ఆలోచించవద్దూ. ఛీ, ఛీ, ఇప్పుడెలా" అని తల పట్టుకొని ఆలోచనా సముద్రంలో మునిగిపోయాడు పరిశో ధనరావు.

ఓంకారాన్ని, శ్రీకారాన్ని తిరిగి లాకప్పులో పెట్టేశారు. చేసేది లేక ముకుందరావు దగ్గర శలవు తీసుకొని వికలిత మనస్కుడై ఆఫీసుకి వచ్చేసాడు పరిశోధనరావు.

అతని మనస్సంతా చాలా అశాంతిగా వుంది. ఓంకారం, శ్రీకారంల మీద పీకదాకా కోపంగా వుంది. ఆ కోపంలో ఒకసారి "పోతేపోని వెధవల్ని, ఉరిశిక్ష పడితే చస్తే చస్తారు, నేనేం చేయను వాళ్ళకోసం అనుకొన్నాడు" కాని మనస్సాక్షి అందుకు ఒప్పుకోలేదు.

వాళ్ళు నేరం చేయలేదని, చేయరని తెలుసు. ఎంత మందో నిర్దోషుల్ని రక్షించిన అతనికి అమాయకులైన ఓంకారం, శ్రీకారంల మీద జాలికలుగసాగింది. వాళ్ళని బయటపడేసే మార్గమేది, దానికి ఋజువులు సాక్ష్యాలు కావాలి—అని ఆలోచిస్తున్న పరిశోధనరావుకి ఒకసారి జగన్నాధరావుగారింటికి వెళ్ళి వస్తే బావుంటుంది అనిపించింది. వెంటనే బట్టలు వేసుకొని ఆఫీసుకి తాళంపెట్టి నడుచు కొంటూ జగన్నాధరావు గారింటికి వెళుతుంటే మధ్యలో నరేంద్ర టాకీస్ దగ్గర కిళ్ళీకొట్టులో అపరాధపరిశోధన కనిపించింది. వెంటనే సప్లిమెంటు, మంత్లీ కొని నెమ్మదిగా సప్లిమెంటు చదువుకొంటూ జగన్నాధరావుగారింటికెళ్ళాడు.

తలుపు తట్టిన పరిశోధనరావుకి జగన్నాధరావే తలుపు తీసాడు. తనని తను పరిచయం చేసుకొన్న పరిశోధన రావుతో "చూడండి, మీ అసిస్టెంట్లు చేసినపనేమన్నా బావుందా! నా ప్రాణానికి ప్రాణమైన నా బావమరిదిని చంపుతారా" అని అరవసాగాడు జగన్నాధరావు.

ఆయన్ని శాంతపరచి, లోపలికి నడిపించుకు వెళ్ళాడు పరిశోధనరావు. ఇద్దరూ కూర్చున్నాక పరిశోధనరావు అడిగాడు "అసలు మా అసిస్టెంట్లు మీ బావమరిదిని చంపినట్లు

మీకు ఎలా తెలిసింది. వారికి ఏమైనా గొడవలు వచ్చాయా” అని అడిగాడు జగన్నాధరావుని.

“అవన్నీ నాకు తెలియవు. నేను అప్పుడే యింటికి వచ్చి బాత్రూంలోకి వెళ్ళబోతుంటే ఫోను మ్రోగింది. అవతలనించి యెవరో అపరిచిత వ్యక్తి “మీ బావమరదిని యెవరో చంపి, మీ ట్రంకుపెట్టెలో పెట్టుకొని రైల్వే స్టేషన్వైపు తీసుకొని వెడుతున్నారు. పోలీస్లకి చెప్పండి” అని ఫోను పెట్టేసాడు. పేరుకూడా చెప్పలేదు. నేను వెంటనే పోలీస్లకి ఫోను చేసాను. వాళ్ళు శవంతో రెడ్ హాండెడ్గా పట్టుకొన్నారు” అని జగన్నాధరావు చెప్పాడు.

జగన్నాధరావు ఏదో దాస్తున్నట్టు అతని మొహం చెప్ప కనే చెబుతోంది పరిశోధనరావుకి.

ఇంకేం ప్రశ్నలు వెయ్యాలని అనిపించలేదు పరిశోధన రావుకి. తను ఇప్పుడు వినేవన్నీ అబద్ధాలే అని తన మనసుకు తెలుసు. ఇక జగన్నాధరావుని అడిగి లాభంలేదని, అతని దగ్గర శలవు తీసుకొని బయటకు వచ్చాడు పరిశోధనరావు.

నరేంద్రా టాకీస్ దగ్గరకి వచ్చేసరికి ఆ కిళ్ళీకొట్టు చూడ గానే గుర్తుకొచ్చింది తను అపన కొన్నట్టు జేబులో చూసుకొంటే అపరాధ పరిశోధన లేదు. పరిశోధనరావు గుండెలు టిక్కు టిక్కు మన్నాయి. 'ఇంకా సీరియల్స్ చదవలేదు. నవల్లున్నాయి. అమ్మో', అని జగన్నాధరావు యింటికి బయలుదేరాడు తిరిగి.

తలుపు కొట్టబోయి ఏదో మాటలు వినిపించి, ఆపేసి కిటికీ పక్కన నిలుచున్నాడు.

“....భలే గడుసువారు మీరు. ఆత్మహత్యను హత్యగా చూపించి ఆ అమాయక డిటెక్టివ్లమీద నెట్టేశారు. ఇంద వల్ల మీకు చాలా లాభం వున్నట్టు వుంది. కాని అది నాకు

అంతుపట్టటం లేదు" అన్నాడొక వ్యక్తి.

"హుఁ! వాడు మా అమ్మాయిని, పెళ్ళి చేసుకొంటానని మాయమాటలు చెప్పి ఇప్పుడెవరో కళ్యాణితో తిరుగుతున్నాట్ట. మా అమ్మాయి లావణ్య గుండెలు పగిలేలా ఏడుస్తుంటే నేనే అనకాపల్లి పంపించాను దాని బాధ చూడలేక. నయానా భయానా చెప్పిచూసా వాడు దారికి రాలేదు. చేసుకొని తీరవలసిందే పెళ్ళి అన్నాను. వాడు భయపడి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆత్మహత్య అయితే ఇన్స్యూరెన్సు డబ్బు రాకపోవచ్చు. ఆ లక్షరూపాయలు వదులుకోవట మెందుకని ఇరవై వేలకి ఆ అమాయక డిటెక్టివ్‌లు ఓంకారాన్ని, శ్రీకారాన్ని కొని వాళ్ళే హత్య చేసినట్టు నాటకం ఆడాను, ఆడించాను. ఇప్పుడు నా కూతురి బాధ తీరుతుంది. ఆ ఇన్స్యూరెన్సు డబ్బూ వస్తుంది" అని ఆనందంగా చెప్పసాగాడు జగన్నాధరావు.

"రాదు....మీ మాటలు విన్నాను. నేను, అమ్మ జగన్నాధరావు. ఆత్మహత్యని, హత్యగా మార్చి నా అపిష్టెంట్లని అరెస్టు చేయిస్తావా" అని కిటికీ బయటనుంచి అరవసాగాడు పరిశోధనరావు ఆవేశం పట్టలేక.

"ఒరే వీడు మన మాటలు వింటున్నాడు పట్టుకో" అని కేకపెట్టాడు జగన్నాధరావు అక్కడవున్న మరోవ్యక్తితో.

అతను తలుపు తీసుకొని బయటికి రాబోతుంటే గుమ్మం పక్కనే వున్న పెద్ద ఇటికరాయితో మొహంమీద కొట్టాడు పరిశోధనరావు. చావుకేక పెట్టి మెట్లమీద పడ్డాడు వాడు.

ఆ చుట్టుపక్కల వాళ్ళు పరుగెత్తుకు వచ్చారు ఏం జరిగిందోనని. కొంతమంది పరిశోధనరావుని గుర్తుపట్టి "ఏం జరిగింది?" అని అడిగారు.

వాళ్ళకి విషయం వివరంగా చెప్పాడు పరిశోధనరావు. వెంటనే వాళ్ళు జగన్నాధరావుని, ఆ వ్యక్తిని కట్టేసి ఒక రిక్షాలో కూర్చోబెట్టి, అందులోనే పరిశోధనరావుని ఎక్కించారు.

వాళ్ళకి కృతజ్ఞతలు చెప్పి, ఆ రిక్షాని పోలీస్‌స్టేషన్‌కి తీసికెళ్ళమన్నాడు పరిశోధనరావు.

4

అందరూ కూర్చొన్నాక కాస్త ఊపిరి పీల్చుకొని చెప్ప సాగాడు పరిశోధనరావు "తన కూతుర్ని పెళ్ళి చేసుకోకుండా మోసం చేసాడన్న కారణంగా హరగోపాలుని చంపేసి, దాన్ని ఇరవై వేలకి కక్కుర్తి పడ్డ ఓంకారం, శ్రీకారంల మీదకి తోసేసాడు జగన్నాధరావు. వాళ్ళు ఆ శవాన్ని తీసుకొని వెళుతుంటే తానే పోలీస్‌లకి ఫోనుచేసి ఓంకారాన్ని శ్రీకారాన్ని రెడ్ హేండెడ్‌గా పట్టించాడు. ఇదంతా నేరం తనమీదకి రాకుండా వుండాలని. తన బావ మరిది హరగోపాలు చేసిన ఇన్సూరెన్సు డబ్బు తీసుకోవాలని చేసాడు.

ముందు నేను అడిగితే చెప్పలేదు, నేను మళ్ళీ అపరాధ పరిశోధన పుస్తకం కోసం వచ్చినప్పుడు వాళ్ళు మాట్లాడే మాటలన్నీ విన్నాను" అన్నాడు.

"మరి యిందులో యింకొక వ్యక్తి పాత్ర ఏమిటి?" అన్నాడు ముకుందరావు.

"ఏమీ లేదు. ఒకవేళ ఓంకారం, శ్రీకారంల మించి నేరం తనమీదకి వచ్చినప్పుడు. హరగోపాలు ఆత్మహత్య చేసుకొన్నాడు అని ఆ మనిషి చెబుతాడు అంతే" అన్నాడు.

"డిటెక్టివ్‌లమీదకే నెట్టాడు. భయంలేకనా" అన్నాడు ముకుందరావు.

"కిరాయి గుండాలయితే మాటిమాటికి బ్లాకుమెయిలు చేస్తారు. అదే మావాళ్ళయితే అమాయకులని యెన్నుకొని వుంటాడు" అన్నాడు పరిశోధనరావు.

నాలుగు పోలీస్ కాజాలు రుచి చూసాక జగన్నాధరావు నిజం వప్పుకొన్నాడు.

ఓంకారాన్ని, శ్రీకారాన్ని వదిలేశారు.

"ఇకనయినా బుద్ధిగా వుండండి" అని వాళ్ళకి నీతులు చెప్పి ఆఫీస్‌కి బయలుదేరాడు పరిశోధనరావు.

"బాస్, ఈ కేస్‌లో కొన్ని కష్టాలుపడ్డా, మనకు ఇరవై వేలు దక్కాయి. అఫ్‌కోర్స్! అది కిరాయి రూపంలో వచ్చింది" అన్నాడు ఓంకారం.

పరిశోధనరావు ఉత్సాహంగా ఆ డబ్బు నందుకొని తన జు క్రింద జమ కట్టుకున్నాడు. □

దొంగల వేట!

బి.రాజేశ్వరి

బస్ స్టేషను.

"చూడు వాసూ, అటు చూడు!" అన్నాడు శేష వాసుకో దృశ్యం చూపిస్తూ.

వాసు, శేష చూపించిన దిక్కు చూశాడు.

ఓ ఘరానా వ్యక్తి బస్ ఎక్కుతున్న ఓ అమాయకుడి పర్సు లాఘవంగా లాగేస్తున్నాడు. బస్ ఎక్కే తొందర్లో అతను పర్సుపోయిన విషయం గమనించినట్టు లేదు.

కాని వెనక యెక్కుతున్న మరో పెద్దమనిషి యిది గమనించినట్టున్నాడు. చటుక్కున దొంగచెయ్యి పట్టు కున్నాడు.

పెద్దమనిషి దొంగ కాలరు దొరకపుచ్చుకుని, "దొంగ, దొంగ" అని అరిచాడు.

చటుక్కున బస్ యెక్కుతున్న జనం, స్టేషన్‌లోని జనం గుంపుగా గూడిపోయారు. వాసు, శేషులకు అక్కడ జరిగే దృశ్యం కనిపించకుండా పోయింది. ఏలూరు వెళ్ళే ప్రయాణం కాసేపు వాయిదా వేసి యిద్దరు గుంపు దగ్గరికి వెళ్ళారు.

గుంపు మధ్యకి తొంగి చూసి యిద్దరు నిర్ఘాంతపోయి నిల్చుండి పోయారు.

దొంగని పట్టుకున్న పెద్దమనిషిని తలొకరూ తలో దెబ్బ వేస్తున్నారు.

"పైకి పెద్దమనిషిలా వేషం వీడూను, చేసేది వెధవ పని. దొంగ రాస్కెల్!" అంటూ తిడుతున్నాడు అసలు దొంగ.

"చూసుకోండి సార్, మీ డబ్బు సరిగా వుందో లేదో!" అంటున్నాడు అమాయకుడితో.

డబ్బు పోగొట్టుకున్న అమాయకుడు పర్సు తెరిచి ఆనం దంగా నోట్లు లెక్కపెట్టుకుంటున్నాడు.

"మీ మేలుమరిచి పోలేను సార్! సమయానికి దేవుడిలా వచ్చి దొంగను పట్టుకున్నారు. ఈ డబ్బు సెక్యూరిటీ డిపా జిట్ కట్టడానికి తీసుకెళ్తున్నాను. విజయవాడలో నాకు

సెంట్రల్ వేర్ హౌస్‌లో ఉద్యోగం వచ్చింది. నాకు యీ రోజు తప్పితే ఉద్యోగం దొరక్కుండా పోయేది!" కృతజ్ఞతతో తలమునక లవుతున్నాడు అమాయకుడు.

శేషు రక్తం సలసల మరిగిపోతోంది. ఏం జరిగిందో అర్థమయ్యేసరికి గుంపు చెదిరిపోయింది.

పెద్దమనిషిని పోలీసులకి అప్పగించమని కొందరు సలహా యిస్తే 'పాపం పోనివ్వండి ఏం కష్టాల్లో వుండి కక్కుర్తిపడ్డాడో....! అని కొందరు జాలిపడుతున్నారు.

పెద్దమనిషి గుడ్డలు చీలికలువాలికలై పోయాయి. ఒంటి నిండా గాయాలు. రక్తం స్రవిస్తోంది. ఆ గాయాల బాధ కన్నా అవమానభారమే ఆయన్ని లేవనీయకుండా చేసిం దేమో, పైకి లేవలేదు, ఎవరివంకా చూడటంలేదు.

"వాడి మోసం బయటపెట్టనా? తను చేసిన దొంగ తనాన్ని ఎంతో తెలివిగా పాపం ఆ పెద్దమనిషిమీద నెట్టి ఆయన్ని అందరిచేతా దొంగగా నిరూపించి కొట్టించాడే వాడినలా తేలిగ్గా వదిలెయ్యటమా? నో, యిప్పుడే వాడి సంగతి తేల్చేస్తాను....అన్నాడు శేషు కోపంతో కంపించి పోతూ.

వాసు శేషు చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు. "నీ మాట ఎవడు వింటాడు? చూశావుగా, ఆ పెద్దమనిషి నిజాయితీగా బాధ్యతగా ఓ దొంగని పట్టుకోబోయి తనే దొంగగా మారి పోయాడు. ఈ పిచ్చిజనం అసలు దొంగని వదిలి ఆ పెద్ద మనిషికి దేహశుద్ధి చేసేశారు. నీకూడా అదే మర్యాద దక్కుతుంది. ఆ పెద్దమనిషితో బాటు నువ్వు తోడుదొంగ వని క్షణంలో ఆ ఘరానాదొంగ జనాన్ని నీ మీద ఉసిగొలుపు తాడు. అంతటితో నీ కథ క్లైమాక్స్‌కి చేరిపోతుంది అన్నాడు.

శేషు కసిగా, నిస్సహాయంగా అటే చూస్తున్నాడు. జనం చెదిరిపోయి చాలా సేపయింది. ఘరానా దొంగ ఎప్పుడు తప్పించుకున్నాడో సీన్‌లో లేడు.

నేలకూలిన పెద్దమనిషి లేవలేక అలాగే పడివున్నాడు. ఎవరూ అతనిపట్ల కనీసం జాలిచూపటంలేదు సరికదా, అసహ్యించుకుంటూ దూరంగా తొలగిపోతున్నారు.

శేషు విసవిస ఆ పెద్దమనిషి దగ్గరకు నడిచాడు. రెండు చేతులూ అతని చంకల కింద పోనిచ్చి పైకి లేపాడు.

అతను శేషువంక కృతజ్ఞతగా చూశాడు. ఈ లోపల వాసు కూడా శేషు పనిలో తోడువచ్చాడు.

బస్ స్టేషన్‌లో వున్న జనం పుల్ సూట్స్‌లో వున్న డిటెక్టివ్ లిద్దరి చర్యలకు అడ్డురాలేదు.

ముందీయన్ని హాస్పిటల్‌కి చేర్చుదాం. గాయాలు బలంగా తగిలాయి. గొర్రెల మందకు యీ జనానికి తేడా కనిపించటంలేదు నాకు!" అంటున్న శేషును కళ్ళతోనే వారించాడు వాసు.

చుట్టూవున్న జనం వాళ్ళని గమనిస్తూనే వున్నారు. అయితే ఎవరూ సాయం రావటంలేదు, అంతే!

2

"ఆ ఘరానాదొంగగాడిని అంత తేలిగ్గా వదలను ఏడేడు పధ్నాలుగు లోకాల్లో వాడెక్కడ దాక్కున్నా పట్టి చట్టానికి ఒప్పచెపుతాను" అన్నాడు శేషు పిడికిలి బిగించి శపథం చేస్తున్న పోజులో.

వాసు అండ్ శేషు డిటెక్టివ్ ఏజన్సీ ఆఫీసు రూంలో యిద్దరు కూచునివున్నారు.

శేషు మాటలకు నవ్వాడు వాసు.

"ఆ దొంగ మళ్ళీ నీకు దొరుకుతాడనే గ్యారంటీ

ఏముంది?" అన్నాడు.

"సహజగుణం ఎవడు మానగలడు? మళ్ళీ మరో బస్టాండులోనో, నాలుగు రోడ్ల కూడలిలోనో, సినిమా మొదటిరోజు ఆటకు ఏదో క థియేటర్లోనో ఎక్కడో దొరక్కపోడు. పాపం, ఆ పెద్దమనిషిలా అమాయంగా ఆధారంలేకుండా కమిట్ కాను. ఏజనమైతే ఆ పెద్దమనిషిని హింసించారో అదే జనంతో ఆ ఘరానా దొంగని ఏకీలు కాకీలు విరిపిస్తాను. ఆనక కటకటాల వెనక్కి తోయిస్తాను" శేషు ఆవేశం క్షణక్షణానికీ అవధులు దాటిపోతోంది.

హాస్పిటల్లో కొద్దిగా కోలుకున్నాక ఆ పెద్దమనిషి చెప్పిన ఉదంతం విన్నాక మరీ పట్టపగ్గాలేవు శేషు ఆవేశానికి.

అతను చెప్పినదేమంటే, అతను 'దొంగ దొంగ' అని అరిచాడు. దొంగ మెరుపులా తను దొంగిలించిన పర్సుని పెద్దమనిషి జేబులో జారవిడిచాడు. పెద్దమనిషికి పాపం దొంగ తన జేబులో పర్సు వెయ్యటం తెలీదు. అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు దొంగ.

తనని పట్టుకోబోయిన పెద్దమనిషి చెయ్యి తనేగట్టిగా పట్టుకొని "దొంగ దొంగ" అని అరిచాడు. అందరూ పెద్దమనిషిని చుట్టేశారు. ఈ లోపల పర్సు పోగొట్టుకున్న అమాయకుడు బాబోయ్, నా పర్సు!" అంటూ ఏడుపు ముఖంతో రాగం అందుకున్నాడు.

అమాయకుడి డబ్బు ఎంత పోయిందో ఆరా తీశారు. దొంగ పెద్దమనిషి జేబులు తడవమన్నాడు. పర్సు బయట పడింది. అమాయకుడు అదే తన పర్సు అని అరిచి చెప్పాడు. అతను చెప్పిన మొత్తం పైసలతోసహా పెద్ద మనిషి జేబులోని పర్సుతో టాలీ అయిపోయింది.

అంతే, పెద్దమనిషి దొంగగాను, దొంగ పెద్దమనిషి గాను మారటానికి ఎంతో సేపు పట్టలేదు. ఇదంతా వాసు, శేషు ఏలూరు ప్లాట్ ఫాంమీది నుంచి విజయవాడ ప్లాట్ ఫాంమీది కొచ్చేసరికే జరిగిపోయింది.

వాసు ఓదార్చుతున్నాడు. "ఇప్పుడు మనం తీరిగ్గా వున్నామా ఆ దొంగ విషయం అన్వేషించటానికి? అవతల ఓ కేస్ ఒప్పుకున్నాం. అసలు యీ రోజు ఈ సమయానికి ఏలూర్లో వుండాల్సిన వాళ్ళం! వారం రోజుల్లో కేసు పరిశోధించి పరిష్కరిస్తామని పార్టీకి మాటిచ్చాం. ఇప్పుడు అసలు ట్రాక్ వదలి లూప్‌లైన్లో వెళ్తే మన ఏజెన్సీకున్న గుడ్ విల్ దెబ్బతింటుంది."

శేషు కాసేపటివరకు మామూలు మనిషి కాలేక పోయాడు. క్రితం రోజు తాము ఒప్పుకుని అడ్వాన్సు తీసు కున్న కేసు విషయం గుర్తొచ్చింది.

* * *

"నా పేరు కొండలరావు. విజయా ఫైనాన్సింగ్ కార్పొ రేషన్ యజమానిని" అన్నాడతను.

వాసు తలూపాడు. "చెప్పండి" అన్నాడు.

శేషు అతన్నే తదేకంగా చూస్తున్నాడు. అతనికి దాదాపు యాభై ఏళ్ళుంటాయి. ఎర్రగా లావుగా బొతబొసిన విగ్ర హంలా వున్నాడు. ఖరీదైన పాలిష్టర్ షర్టు పాంటు వేసు కున్నాడు. కుడిచేతి నాలుగు వేళ్ళకు, ఎడమచేతి రెండు వేళ్ళకు రాళ్ళు పొదిగిన ఉంగరాలున్నాయి. అతని ఆర్థిక స్థితిని అతన్ని చూసిన క్షణంలోనే అంచనా వేయవచ్చు.

"మా అన్నగారు ఈ మధ్యనే చనిపోయారు. ఆయనకి ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు వున్నారు. ఆయన చనిపోతూ ఆస్థిని కొడుకులకి, కూతుళ్ళకి సమానంగా రాసి

వోయాడు. నేను చివరి క్షణాల్లో ఆయన కోరిక ప్రకారం దస్తావేజులు నా దగ్గిర దాచి, ఆ స్తిని సమానంగా పంప కాలు చేయటానికి పూర్తి బాధ్యత తీసుకున్నాను. ఆయన ప్రశాంతంగా కన్ను మూశాడు....'' కొండలరావు రెండు క్షణాలు ఆగాడు.

వాసు, శేషు వింటున్నారు.

"నేను మా అన్నగారి వూరయిన విజయవాడ నుంచి నేను పెటిలయిన అనకాపల్లి తిరిగి వస్తుండగా దార్లో నా సూట్ కేస్ ఎవరో కొట్టేశారు. దాంట్లో మా అన్న రాపిన దస్తావేజు కాగితాలున్నాయి. అవి లేకుండా నేను ఆ స్తిని ఎలా పంచిపెట్టను నా అన్న పిల్లలకు? అందుకే మీ దగ్గర కొచ్చాను'' కొండలరావు అన్నాడు.

"పోలీసు కంప్లెయింట్ యివ్వలేదా?'' శేషు అడిగాడు.

"లేదండి. సూట్ కేస్‌లో నా వ్యాపారం లావాదేవీలకు సంబంధించిన కాగితాలు కూడా వున్నాయి. పోలీసులకు రిపోర్టిస్తే వాళ్ళు సూట్ కేస్ పట్టుకుంటే పట్టుకుని వుండొచ్చుగాని, నా వ్యాపార రహస్యాలు బట్టబయలవు తాయి. అందుకని కోరి కొరివితో తల గోక్కోదలచుకో లేదు.''

"మరి దస్తావేజు కాపీలు అవి రాపిన లాయరు దగ్గిర వుంటాయి కదా! వాటినిబట్టి ఆ స్తి పంపకాలు చెయ్యటానికి అడ్డేముంటుంది?'' అన్నాడు వాసు.

"అదే పొరపాటయిపోయిందండి. అన్నయ్య అప్పటి కప్పుడు లాయర్ని పిలిచి వీలు రాయించాడు. వేరే కాపీలు తీయించే అవకాశం లేక ఆ రాపిన ఒకే ఒరిజినల్ మీద సంతకాలు చెయ్యటం జరిగింది. రిజిస్ట్రేషన్ కూడా అర్జం టుగా జరిగిపోయింది'' అన్నాడు కొండలరావు.

సూట్ కేస్ మీ ప్రయాణంలోనే పోయిందంటారా, లేక విజయవాడలో మీ అన్నగారింటివద్దగాని వదిలి మర్చి పోయారా?"

"లేదండి, మర్చిపోలేదు. నేను ఏలూరు వచ్చాక చూసుకున్నాను. అంతవరకు వున్న సూట్ కేస్ మాయమయింది. ఎవడు కొట్టేశాడో కూడా ఊహించే అవకాశం కూడా లేదు. విజయవాడ నుంచి ఏలూరు వరకు ప్రయాణం చేసిన నా పక్కసీటు వ్యక్తి తర్వాత నాకు కనిపించలేదు. చూడటానికి ఘరానా పెద్దమనిషిలా వున్నాడు. అతనే ఆ సూట్ కేస్ దొంగిలించి వుండొచ్చునని అనుమానిస్తున్నాను."

"అతని పోలికలు వర్ణించండి" అన్నాడు శేష కలం చేతబట్టుకుని.

కొండలరావు వర్ణిస్తూండగా అనుమానితుడి వివరాలు రాసుకున్నాడు. అందులో దస్తావేజుల వివరాలు, కొండలరావు బిజినెస్‌కి సంబంధించిన వివరాలు కూడా నోట్ చేశాడు.

"ఫైనాన్సింగ్ కార్పొరేషన్ వుందన్నారు. మళ్ళీ బెల్లం వ్యాపారం అంటారేమిటి?" అన్నాడు శేష ధర్మ సందేహం తలెత్తి. బిజినెస్ వివరాలు చెపుతూ కొండలరావు బెల్లం వ్యాపారం అని చెప్పాడు.

"అవును సార్. దాంతోబాటు అనకాపల్లిలో నాకు బెల్లం వ్యాపారం కూడా వుంది" అన్నాడు కొండలరావు.

"సరే, త్వరగానే మీ సూట్ కేస్ అప్పగించే ప్రయత్నంలో వుంటాం. మీరెక్కడుంటారో చెప్పండి."

"ఇదిగోండి ఇది అనకాపల్లిలోని నా చిరునామా. మీరు ఫోన్ ద్వారా తెలియజేసినా సరే లేకుంటే టెలిగ్రాం

ఇస్తే నేనే వస్తాను. దొరకగానే తెలియపర్చండి" అన్నాడు కొండలరావు.

"ఆల్ రైట్ మీరు వెళ్ళండి, మేం చూసుకుంటాం" అన్నాడు శేషు.

"మీ ఫీజు....?"

శేషు చెప్పాడు. కొండలరావు కొంత డబ్బు పైకితీసి లెక్క పెట్టి యిచ్చాడు. వాసు అందుకున్నాడు.

"ఇది అడ్వాన్స్‌గా వుంచండి. పనయ్యాక మొత్తం చెల్లిస్తాను" అన్నాడు కొండలరావు....

* * *

"ఇప్పుడేమంటావు? సూట్ కేస్ కేసుకన్న యీ పిక్ పాకెట్ గాడ్ని పట్టుకోవటమే ముఖ్యమని నీకనిపిస్తోందా?" రెట్టించాడు వాసు.

ఆలోచనల్నుంచి బయటపడ్డాడు శేషు. కేసు ఒప్పుకొని రెండురోజు లయిపోయింది. ఇప్పటికే ఓ రోజు ఆలస్యమయింది. ఏలూరు వెళ్ళటం మానేసి వెనక్కి వచ్చేశారు పెద్దమనిషి ట్రీట్ మెంటు కోసమని!

"నన్నడిగితే · ఏలూరు వెళ్ళటం వేస్టు!" అన్నాడు శేషు.

"అదేం- అలా అంటున్నావు?"

"సూట్ కేస్‌పోయి రెండు రోజులయింది. అది విజయవాడ-ఏలూరు మధ్యపోయింది. పోలికలుబట్టి దొంగని ట్రాప్ చెయ్యటం జరిగే పనికాదు. దొంగిలించినపుడు మారువేషంలో వుండి వుండొచ్చు. దొంగిలించిన తర్వాత వేషం తీసేసి వుండొచ్చు. అదీగాక ఖచ్చితంగా ఏ వూళ్ళో సూట్ కేస్ పోయిందో కొండలరావు చెప్పలేకపోయాడు.

ఎక్కడని వెతుకుతాము?

పైగా సూట్ కేస్‌లో కాష్ లేదనీ అన్నీ దస్తావేజులు, తన వ్యాపారానికి సంబంధించిన కాగితాలూ అని కొండల రావు చెప్పాడు. దొంగ ఆ కాగితాలు పనికిరావని తెలియ గానే సూట్ కేస్‌ని ఏ మురుగు కాలవలోనో విసిరేసి వుండొచ్చు. ఇక మనకి అది దొరకడం కల్ల! ఈ కేసు ఒప్పుకోకుండా వుండాల్సింది" అన్నాడు శేష.

"మరీ అలా నిరాశగా మాట్లాడకు. తెలివైన దొంగ ఎప్పుడూ అలా చెయ్యడు. అవి దస్తావేజులు, విలువైన కాగితాలు అని తెలిశాక అసలే పారెయ్యడు. ఆ కాగితాల్నే కాష్ చేసుకోవటానికి ప్రయత్నిస్తాడు."

"ఎలా? బ్లాక్ మెయిల్ చేశా?"

"బ్లాక్ మెయిల్ చెయ్యకుండానే! ఆ కాగితాలవల్ల ఎవరికి ఉపయోగముంటుందో తెలిసిపోతోంది కదా? కొండలరావు అన్న కొడుకుల్ని ఆస్తిలో తనకీ వాటా యిమ్మని బేరం పెడతాడు. అలా అయితేనే వాటిని అందజేస్తానంటాడు. తప్పనిసరి పరిస్థితిల్లో వాళ్ళు ఒప్పుకోవచ్చు."

"అయితే మనం ముందు విజయవాడ ప్రొసీడ్ అయి పోవటం మంచిది. అక్కడ కొండలరావు అన్నకొడుకుల్ని ఎంక్వయిరీచేసి ఆ తర్వాత ఏలూరు వరకు ప్రయాణంచేసి దొంగ రాస్కెల్‌ని అబ్జర్వ్ చేస్తూ ప్రయాణం కొన సాగిస్తూ వద్దాం."

"బస్‌మీదనేనా?"

"కొండలరావు ప్రయాణం చేసింది బస్‌మీదే కదా? మనమూ అదే విధంగా ప్రయాణిద్దాం."

"ఓ.కే. ఈ రాత్రికే విజయవాడ పోదాం."

3

"మేము ప్రయివేటు డిటెక్టివ్‌లం. నా పేరు వాసు, ఈయన పేరు శేషు: కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకోవాలని వచ్చాం" అన్నాడు వాసు ఉపోద్ఘాతంగా.

విజయవాడలోని కొండలరావు అన్న యింటి దగ్గర అన్న కొడుకుల్ని కలుసుకున్నారు వాసు, శేషు.

"అడగండి సార్! నా పేరు సుమన్. ఇతను నా తమ్ముడు రాంబాబు. ఇద్దరు చెల్లెల్లు రమ, ఉమ, లోపల మా అమ్మగారున్నారు" పరిచయం చేశాడు పెద్దకొడుకు.

"మీ తండ్రిగారి పేరు?"

"పురుషోత్తమరావుగారు."

"ఐ.సీ! మీ నాన్నగారు చనిపోతూ వీలునామా రాసిన విషయం మీకు తెలుసనుకుంటాను...."

"చిన్నాన్న కొండలరావుగారు చెప్పారు. త్వరలో ఆ ఆస్తిపాస్తుల్ని మాకు అప్పగిస్తామని చెప్పారు. మేము చెల్లెళ్ళ పెళ్ళిళ్లు ముందు చేశాక ఆ తర్వాత మేమిద్దరం ఆ ఆస్తి పంచుకుంటే మంచిదని అభిప్రాయం వెలిబుచ్చాం. మా తల్లిగారు మాతోనే వుంటారని కూడా చెప్పాం" అన్నాడు సుమన్.

"చెల్లెళ్ళకు సంబంధాలు చూశారా?"

"త్వరలో చూసి చెయ్యాలనుకొంటున్నాం."

"ఈ మధ్యకాలంలో, అంటే యీ మూడు నాలుగు రోజుల్లోను మీకు ఎక్కడ నుంచయినా ఆస్తిగురించిగాని, మరే విషయం గురించిగాని కొత్తవాళ్ళ నుంచి ఉత్తరాలేమైనా వచ్చాయా?"

"అలాంటిదేం లేదండి. నాన్నగారు పోయి నాలుగో రోజు యివాళ. తొమ్మిదో రోజున మళ్ళీ చిన్నాన్న వస్తా

నవి వెళ్ళిపోయాడు. ఈలోపల ఆ స్తిపాస్తుల గురించి మేము దగ్గర బంధువులతో కూడా ప్రస్తావించలేదు. ప్రస్తావించదలచుకోలేదు కూడా."

"సరే! ఇకమీదట మీకు ఏమైనా బెదిరింపు ఉత్తరాలు గాని, మరేవయినా ఉత్తరాలు గాని వస్తే మాకు వెంటనే తెలియపర్చండి. ఇదిగో మా ఫోన్ నెంబర్: ఇది మా విజిటింగ్ కార్డు. ఈ పక్కన ఫోన్ నెంబర్ రాసి వుంది" అన్నాడు వాసు.

"అలాగే సార్! మీరు ఏం పనిమీద వచ్చారో తెలుసుకో వచ్చునా?"

"మరేంలేదు. మీ చిన్నాన్నగారి సూట్‌కేసు యెవరో దొంగిలించారట. దాన్ని వెతికి అప్పగించటానికి ఆయన మమ్మల్ని నియోగించారు."

సుమన్ ఆశ్చర్యపోయాడు. "చిన్నాన్నగారి సూట్‌కేసా? అందులో ఏమైనా కేష్ పెట్టారా? ఆయన వెళ్ళేటప్పుడు దాన్ని వెంటపెట్టుకునే వెళ్ళారు. నాకు బాగా గుర్తుంది" అన్నాడు.

"కేష్ ఏమీలేదు లెండి. మీ వీలునామా కాగితాలు, ఆయన వ్యాపారానికి సంబంధించిన కాగితాలేవో వున్నాయట" అని వాసు వీలునామా వివరాలు చెప్పాడు.

"అలాగా!" అన్నాడు రాంబాబు ఏదో ఆలోచిస్తూ. అతను సుమన్ తమ్ముడు.

వాళ్ళిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి వాసు, శేషు అక్కడి నుంచి బయల్దేరారు.

"దీన్నిబట్టి నువ్వేం గ్రహించావు?" అడిగాడు శేషు బస్టాండుకి పోయే దారిలో.

వీలునామా విషయం కొండలరావు తన అన్నకొడుకు

లకి చెప్పాడు—అయితే యెలా ఆస్తి పంచాడో, ఎవరి కెంత పంచాడో చెప్పలేదు. తండ్రి పోయిన దుఃఖంలో వీళ్ళు కూడా వివరాలు అడిగివుండరు. అయితే చూచాయగా తమ అభిప్రాయన్ని వీళ్ళు చెప్పారు—చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు అయాక ఆస్తి పంచుకోవాలని తాము భావిస్తున్నట్టు!" అన్నాడు శేషు.

"సో యిప్పుడు ఏలూరువరకు బస్‌లో అంచెలంచెలుగా ప్రయాణం చేస్తూ ప్రతి బస్టాండులోను దిగిపోయి జేబు దొంగల్ని, చిన్న చిన్న దొంగల్ని, వెరిఫై చేసుకుందాం."

"దానికన్న ఏ వూరు కా వూళ్ళో స్థానికంగా వుండే పోలీసుల్ని ఎంక్వయిరీ చేస్తే వాళ్ళ జురిస్‌డిక్షన్‌లో వుండే దొంగ వెధవల గురించి పూర్తి యిన్ఫర్మేషన్ యిచ్చేస్తారుగా. అలా చేస్తే....?"

"నో. నో పోలీస్‌లు అంత త్వరగా మనకు వాళ్ళ లూప్‌హోల్స్ చెప్పరు. అందునా ప్రయివేటు డిటెక్టివ్‌ల మని తెలిశాక దొంగల వివరాలు అసలు చెప్పరు."

"నిజమే!" శేషు ఒప్పుకున్నాడు.

"ఇట్సాల్‌రైట్! మనం పాసింజర్ బస్‌లే ఎక్కాలి. అవునా?"

"నోనో. కొండలరావు యెక్కింది పాసింజర్ బస్ కాదు. విజయవాడ టు విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ బస్సు. విజయవాడ నుండి ఏలూరు వెళ్ళే లోపల మూడు హాల్ట్సు మాత్రమే వుంటాయి. ఆ మూడు చూసుకుంటే సరి పోతుంది" అన్నాడు శేషు.

"నీ బుర్ర బాగా పని చేస్తోంది. ఊరికే, చిన్న టెస్టు చేశానంతే! అంత లాంగ్‌జర్నీ కొండలరావు పాసింజర్

బస్‌మీద—అందునా మన ఆర్టీసీ బస్‌మీద—చేశాక బతికి వుంటాడని, ఉన్నా షేపులు మారిపోకుండా వుంటాడనీ నేను కలనైనా వూహించని విషయం!"

"పిక్‌పాకెట్‌గాళ్ళని వేయికళ్ళతో చూడాలి. నావి డేగ కళ్ళు. నాకు కనిపించకుండా వాడు తప్పించుకోలేడు. విన్న చూశావు, ఆ పిక్‌పాకెట్‌గాడ్ని యెలా గమనించానో...."

టాపిక్ పైడు ట్రాక్ పట్టడం చూపి మాట మార్చేశాడు వాసు.

బస్టాండ్‌లో దిగారు రిక్షా. ఏలూరు పోయే ఎక్స్‌ప్రెస్ బస్సు బయల్దేరటానికి సిద్ధంగా వుంది. ఎక్కి హనుమాన్ జంక్షన్‌వరకు టికెట్ తీసుకున్నారు. అక్కడ పని అయిన తర్వాత మరో బస్ యెక్కి నెక్స్ట్ హాల్టువరకు టికెట్ తీసుకోవాలని ముందే నిర్ణయించుకున్నారు.

4

పవరుపేటలో బస్ దిగి బస్ స్టేషన్‌లో కాసేపు అటు యిటు పచార్లు చేస్తుండగా శేషు అన్నాడు:

"మనం కొండను తవ్వి ఎలుకను పట్టుకోవాలని వృధా ప్రయాసపడుతున్నామనిపిస్తోంది. మూడు రోజుల క్రితం పోయిన సూట్‌కేస్ యిప్పుడు వెతికితే దొరుకుతుందా? అదీ గాక దొంగ వెధవలు మనం చూపినపుడే దొంగతనాలు చేస్తూ కనపడతారా? వాళ్ళ వీలునిబట్టి వాళ్ళు పోతుంటారు. మొన్న రాజమండ్రి బస్టాండులో అయితే అనుకోకుండా మన కళ్ళ పడిపోయాడనుకో! అంత వేగంగానూ తప్పి మరొకడిమీద రుద్ది చక్కా పోయాడు. రాస్కెల్!"

వాసు కొద్ది క్షణాలు మాట్లాడలేదు.

"అయినా మనం యిలాంటి కాంప్లికేటెడ్ కేసులు

ఒప్పుకోకూడదు. సూట్‌కేస్ దొంగని పట్టుకోవటం కూడా మన పనేనా?" అన్నాడు వాసు.

"మన పని, మనవల్ల అయ్యే పనీ కాబట్టే కొండల రావు మనని వెతుక్కుంటూ వచ్చాడు. లేకుంటే సింపుల్‌గా పోలీసులకే చెప్పుకుని వుండేవాడు" అన్నాడు శేషు.

"ఇప్పటివరకు యే బస్టాండులోను పిక్‌పాకెట్‌గా డెవడూ మనకి తారసపడలేదు. కనీసం మన జేబయినా కొట్టివుంటే...." అంటూ అర్ధోక్తిలోనే ఆగిపోయి గబగబ తన జేబులు తడుముకోసాగాడు వాసు.

"వాట్, ఏమయింది? అలా అయిపోయా వేమిటి?" అన్నాడు శేషు కంగారుగా.

"నా జేబు యెవడో కొట్టేశాడు" అన్నాడు వాసు నూతిలోంచి మాట్లాడుతున్నట్టు.

"పర్సు పోయిందా?" ఆత్రంగా అడిగాడు వాసు.

"పర్సు భద్రంగానే వుంది. తెల్ల కాగితాలే పోయాయి.

"తెల్లకాయితా లేమిటి?"

"నీకు చెప్పకుండానే నేనో చిట్కా ప్రయోగించాను. అది సక్సెస్ అయీ కాకుండా ఫెయిల్యూర్ అయింది."

"ఇంట్రెస్టింగ్‌గా వుంది. అసలేం జరిగింది? టెన్షన్ భరించలేకపోతున్నాడు శేషు.

"నేను పిక్‌పాకెట్‌గా డెవడయినా నా జేబు కొట్టక పోతాడా, పట్టుకొని' వాడినుంచి మనక్కావలసిన సమాచారం లాగుదామని ప్లాన్ చేశాను. పర్సు జాగ్రత్తగా ఫ్రంటు జేబుకి మార్చుకున్నాను. పేంటు జేబుల్లో రెండింట్లోను తెల్లకాగితాల బొత్తి పెట్టాను. దాన్ని చూపి దొంగ

టెంప్ట్ అయి, నా జేబు కొట్టబోతాడు కదా, అప్పుడు వాడ్ని పట్టెయ్యొచ్చు కదా అనుకున్నాను. కాని నా ప్లాన్ తలకిందు లయింది. ఎప్పుడు కొట్టేశాడో నాకు తెలీకుండా జేబు కత్తిరించేసి తెల్లకాయితాలు పట్టుకుపోయాడు. ప్లాన్ అట్టర్ ఫ్లాప్!" అన్నాడు వాసు దీనంగా మొహం పెట్టి.

"మరి యీ ప్లాన్ నాకు ముందుగానే చెపితే నిన్ను, ఆ దొంగని బాగా అబ్జర్వేషన్‌లో పెట్టుకుందును కదా, ఛాన్స్ పోయింది! అయినా ఫరవాలేదు. దొంగ యీ ప్రాంతం వాడే! వాడ్ని పట్టెయ్యటానికి నాకో చక్కటి బ్రిలియంట్ అయిడియా వచ్చింది."

"ఏమిటది?"

"నీ ప్లాన్ విన్నాకనే నాకు యిన్‌స్పిరేషన్ వచ్చింది. దాంతో అయిడియా కూడా వచ్చేసింది."

"చెప్పు ఏమిటో చంపక!"

"నేను దొంగను."

"నువ్వా?"

"అవును. నీ జేబు కొట్టేస్తాను."

"వాడెవడో రెండు జేబులూ కత్తిరించేశాడు కదా?"

"నేను నీ బాక్ పాకెట్ కత్తిరించేస్తాను."

"ఇక నేను పాంట్ వేసుకోవాలా, వద్దా?"

"కత్తిరించటమంటే పూర్తిగా కట్ చేసెయ్యను. నీ పర్స్ బాక్‌పాకెట్లో పెట్టుకో షర్టు జేబునించి తీసి—నేను నిన్ను వెంబడిస్తాను. నువ్వు బెదురుచూపులు చూస్తూ బస్టాండులోని కనపడకుండా సంచరించే పిక్‌పాకెట్‌గాళ్ళ దృష్టిలో పడు. నిన్నెవడైనా వెంబడించేలా ప్రవర్తించు. నీ వెంట ఎవడైనా పడిన మరుక్షణం నేను వాడికన్న

స్పీడుగా నిన్ను వెంబడించి వాడు చూస్తుండగానే నీ జేబు కొట్టేస్తాను.

వాడు నన్ను వాటా అడగటానికి ఎలాగూ బేరాని కొస్తాడు. వాడి నుంచి సమస్త వివరాలు లాగేస్తాను. సూట్ కేస్ దొంగ వివరణ వాడు చెప్పకపోడు. సూట్ కేస్ పోయినది కూడా ఏలూర్ బస్టాండ్ కి వెళ్ళే ముందే కదా! అంటే పవర్ పేట—ఏలూర్ మార్గ మధ్యంలోనే. పవర్ పేటలో దొంగ బస్సెక్కి ఏలూర్లో కొండలరావు పెట్టె దొరకపుచ్చుకుని దొరలా దిగిపోయి వుంటాడు. మనం కూడా మన ప్రయత్నం ఇక్కడ పవర్ పేటలో మొదలెట్టి ఏలూర్ వరకు కొనసాగిద్దాం. ఎలావుంది అయిడియా?" శేషు కళ్ళు మెరుస్తున్నాయి.

"అయితే, ఏలూరు బస్ స్టేషన్లో ప్రదర్శిద్దాం. మన నటనా కౌశలం. ఇక్కడయితే యిప్పటికే పదిమంది దృష్టిలోనూ పడిపోయి వుంటాం. అక్కడ నువ్వు, నేను ఒకరికొకరు తెలియనట్టే ప్రవర్తించాలి! అప్పుడే డ్రామా రక్తి కడుతుంది."

5

వాసు చాలా అనుభవజ్ఞుడిలా నటిస్తున్నాడు మాటి మాటికీ వెనకజేబు తడుముకుంటున్నాడు. అటు యిటు భయంగా చూస్తున్నాడు. ఓ పదినిమిషాలు అలా చేసి మెల్లిగా బస్ స్టేషన్ బయటికి నడిచాడు.

శేషు దూరంగా నించుని బస్ స్టేషన్ లోని ప్రయాణీకు లెవరో, పనిలేని వాళ్ళెవరో, జాగ్రత్తగా అబ్జర్వ్ చేస్తున్నాడు. అతని శ్రమ ఫలించింది. ఓ ముప్పయ్యేళ్ళ యువకుడు వాసుని కొంచెం దూరంలో వెంబడిస్తున్నాడు. వాసు అగి వెనక్కి చూసినప్పుడల్లా చటుక్కున ఆగిపోయి

పక్కకి తిరిగి యెటో చూస్తున్నట్టు నటిస్తున్నాడు.

శేషుకి అర్థమయిపోయింది. వాడు దొంగే! అనుమానం లేదు! గబగబ వాడిని దాటుకొని వాసుని సమీపించాడు. ఓ కీసీడ ప్రదేశంలో వాసుని క్రాస్‌చేశాడు. అదే క్షణంలో వాసు జేబులోని పర్స్ లాగేశాడు. అప్పుడు వాసు చెయ్యి బాక్‌పాకెట్‌మీద లేదు. వాసు బయటకు వెళ్ళిపోయాడు.

శేషు పర్సుని పాంటు జేబులో కుక్కుతున్నట్టు నటిస్తూ ఓరగా ఆ యువకుడివంక చూశాడు. వాడు శేషుని గమనించాడనటానికి ఏమీ అనుమానం లేదు. శేషుని సమీపించాడు. చుట్టుపట్ల ఎవరూ లేరు.

"ఈ ప్రాంతానికి కొత్తవాడివా? నిన్నెప్పుడూ చూసిన గుర్తులేదు" అన్నాడు వాడు.

శేషు తృళ్ళిపడ్డట్టు చూశాడతనివంక.

"భయపడకు. నేనూ నీ కులమే. రా, అలా పక్కకు పోయి మాట్లాడుకుందాం. నాకు పర్సెంటేజి ఇచ్చేస్తే చాలు, ఇంకేం అడగను" అన్నాడతను.

శేషు గుంభనగా నవ్వాడు. అలాగే నన్నట్టు తలూపాడు.

"నువ్వు వస్తానంటే మాలో కలిపేసుకుంటాం" అన్నాడా యువకుడు.

"అలాగే! నేను విజయవాడలో 'పని' చేస్తున్నాను. ఈ రోజే యిక్కడికి 'ట్రాన్స్‌ఫర్' అయివచ్చాను" అన్నాడు శేషు.

అతను తలూపాడు.

"మొన్న విశాఖపట్నంలో బస్‌లో విజయవాడనించి ఓ మనిషిని వెంబడించి వచ్చాను. అతని దగ్గర ఎర్ర రంగు వి.ఐ.పి. సూట్‌కేస్ కొట్టెయ్యాలని నా ప్రయత్నం. కాని

యిక్కడికి వచ్చాక చూడబోతే సూట్ కేస్ కనపడలేదు. పార్టీ బస్‌లోనే వున్నాడు. అనకాపల్లికి టిక్కెట్టు కొట్టించు కోవటం కూడా నేను చూశాను. సూట్ కేస్ మాత్రం చిత్రంగా మాయమయ్యింది. మళ్ళీ యీ రోజు మరో కేస్‌ని ఫాలో అయివచ్చాను. కాని అతను పవరుపేటలో దిగిపోయాడు—ఛాన్స్ దొరకలేదు. ఇంతలో ఇతను దొరికి కాడు" అన్నాడు శేషు.

ఆ యువకుడు ఏదో గుర్తు చేసుకోటానికి ప్రయత్నిస్తూ "ఆఁ! ఆ ఎర్ర సూట్ కేస్ మనవాడికే ఒకడికి దొరికింది' అందులో కేష్‌గాని, గుడ్డలుగాని గాని ఏవీ లేవు....ఏవో పనికి మాలిన కాగితాలు. అవి బస్టాండు దగ్గర్లో వున్న మున్సిపాల్టీ తొట్టెలో పారవేసి సూట్ కేసు బావుందని మనోడు వుంచేసుకున్నాడు. నీకు దొరకలేదని బాధ పడక్కర్లేదు—అందులో ఏంలేదు" అన్నాడు.

"అసలు ఆ కాయితాలేమిటో చూశ్శేదా?"

"మన క్కెందుగ్గురూ అయన్నీ....మనకి చదువు రాదుగందా. మన పెండూ అంతే—ఆడికీ రాదు."

"ఒకోసారి ఆ కాయితాలే డబ్బు తెస్తాయి. నీకు అను భవంలేదు."

"అదెలాగా?"

"ఆ కాయితాలు చాలా ముఖ్యమైన యిల్లు తాలూకో, ఆస్తి తాలూకో అనుకో! అప్పుడు వాటి నడ్డం పెట్టుకుని ఆ సొంతదారు దగ్గిర్నించి డబ్బులు గుంజుకోవచ్చు."

"అలాగా, మంచి ఛాన్సు పోయింది....అయినా పరవా లేదు గురూ, ఓసారి అక్కడికి పోయి సూద్దారేంటి? ఇంకా అయ్యి అక్కడే వుండొచ్చు."

"మున్సిపాల్టీవాళ్ళు తుక్కు తీసుకుపోరా?"

"ఏలూరు మున్సిపాల్టీ గురించి నీ కింకా తెల్దేటి? పది రోజులయినా ఎక్కడేసిన తుక్కు అక్కడే చెక్కుచెదర కుండా వుంటుంది. సూసొద్దాం పద! ఆ యువకుడు రిక్షాని పిలిచాడు.

ఇద్దరు రిక్షా ఎక్కారు.

బస్టాండుకి దగ్గర్లో మున్సిపాల్టీ చెత్తకుండీ దగ్గిర రిక్షా ఆపించాడు ఆ యువకుడు.

"ఆ రోజు రాత్రి నేను కూడా డ్యూటీలోనే వున్నాను. పెట్టె కూడా ఏలూరు కాల్వలో పారెయ్యరా బాబూ, అంటే మన పెండు యినిపించుకోలా. అందంగుందని అట్టుకుపోయి దాసుకున్నాడు. ఒక్కోసారి అలాంటి పనులే మనల్ని పోలీసోళ్ళకి పట్టించేత్తాయి. దేంజరూ" అంటూ ఆ యువకుడు చెత్తకుండీలో రెండు చేతులు పోనిచ్చి కెలుకుతున్నాడు.

ఆ వాసనకి శేషు ముక్కులు పగిలిపోతున్నా ఓపిగ్గా భరించాడు.

"యివిగో, యియ్యేనా సూడు!" అన్నాడు ఆ యువ కుడు కాగితాల కట్ట నొకదాన్ని శేషుకి చూపించి.

శేషు కళ్ళు మెరిశాయి. అందుకొని చూశాడు. అవి పురుషోత్తమరావు రాసిన వీలునామా, కొండలరావు బిజి నెస్‌కి సంబంధించిన పేపర్లూను.

సరిగ్గా అదే సమయానికి వాసు అక్కడికివచ్చి చేరాడు. అతన్ని చూస్తూనే శేషు ఆ యువకుడ్ని గట్టిగా పట్టు కున్నాడు వాసు మరో రెక్క పట్టుకొన్నాడు.

ఆ యువకుడు "ఏమిటిది? అంతా మోసం!" అంటూ అరిచాడు,

వాసు దారిన పోతున్న ఆటోని ఆపాడు. వాసు, శేషు ఆ యువకుడ్ని ఆటోలో కూలేసి గట్టిగా పట్టుకున్నారు.

"ఆటో పోలీస్‌స్టేషన్‌కి పోనియ్!" అన్నాడు శేషు.

6

"ఇంత తేలిగ్గా వీలునామా, పేపర్లు దొరుకుతాయని అనుకోలేదు. కలనైనా వూహించలేదు. వీటిని వెంటనే కొండలరావుకు అందచేసెయ్యాలి! అనకాపల్లి కాల్ బుక్ చేద్దామా!" అన్నాడు.

"కాల్ బుక్ చెయ్యాల్సిన అవసరం లేదిక" అన్నాడు శేషు.

"అదేమిటి?" అన్నాడు తెల్లబోయి.

"ఈ వీలునామా పరిశీలించారా? తనకి సంబంధించిన చరస్థిరాస్తులన్నీ పురుషోత్తమరావు రాసినది తన సంతానానికి కాదు—కొండలరావుకి!"

వీలునామా చూసి అదిరిపోయాడు వాసు. "అవును నిజమే! కొండలరావు మనతో అలా చెప్పాడేం?"

"ఇంకెలా చెపుతాడు? సూట్‌కేస్‌తోబాటు క్షేమంగా వీటిని అతని కందజేస్తామని కలలు కంటూ వుంటాడు. అన్నగారిచేత చివరిక్షణాల్లో ఆ సంతా తన పేర అక్రమంగా రాయించుకున్నాడు. భగవంతుడేం చేస్తాడు? దొంగాడి రూపంలో దాన్నెత్తుకుపోయాడు. తిరిగి యీ రూపంలో మన కళ్ళ పడేశాడు. దీనిని మనం బయటపెట్టక పోవటమే మనం పురుషోత్తమరావు సంతానానికి చేయగలిగిన మేలు" అంటూ శేషు ఆ వీలునామాను ముక్కలు ముక్కలుగా చించి పక్కనే పారుతున్న మురికి కాల్వలో పడేశాడు. మరుక్షణం అవి మురికినీటితోపాటు వేగంగా కొట్టుకుపోసాగాయి.

కోర్టులో పరాత్పరరావు హత్యకేసు నడుస్తున్నది.

"మీ పేరు?" బోనులో నిలుచున్న సాక్షిని ప్రశ్నించాడు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వర్మ.

"మోహన్"

"వృత్తి?"

"క్రైం బ్రాంచ్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ని."

"ప్రస్తుతం జరుగుతున్న పరాత్పరరావు హత్యకేసు నెవరు ఇన్వెస్టిగేట్ చేశారు?"

"నేనే."

"మొదటినుండీ జరిగిన వివరాలు చెప్పండి?"

"ఆరోజు 26 వ తారీఖు మేనెల. ముద్దాయి రంగనాథ్ ఇంటి ఆవరణలో ఒక హత్య జరిగినట్లు టెలిఫోన్ మేసేజ్ అందింది. వెంటనే అక్కడకు వెళ్ళాను. రంగనాథ్ ఇంటి ఆవరణలో గేటుకు లోపల గేటునుండి 4 అడుగులు 3 అంగుళాల దూరంలో శవం ఉంది."

"ఆ శవం ఎవరిదో తర్వాత మీ పరిశోధనలో తెలుసుకున్నారా?"

"రంగనాథ్ బిజినెస్ పార్టనర్ పరాత్పరరావుది."

"శవం ఏ పరిస్థితిలో వుంది?"

"బోర్లా పడివుంది."

"హత్య ఏ ఆయుధంవల్ల జరిగిందో చెప్పగలరా?"

"ఒక బుల్లెట్‌వల్ల."

"మీరీ హత్య సందర్భంగా ముద్దాయి రంగనాథ్‌ను ప్రశ్నించారా?"

"ప్రశ్నించాను. ఇన్వెస్టిగేషన్‌లో అతనే హత్యచేసి వుంటాడనడానికి ఎన్నో బలమైన ఆధారాలు కన్పించటం వల్ల అతన్ని హత్యానేరానికి అరెస్టు చేశాను."

"ఏమిటీ ఆధారాలు?"

"హతుడు పరాత్పరరావు, ముద్దాయి రంగనాథ్ బియ్యం వ్యాపారంలో పార్టనర్స్. వీరిద్దరికీ ఒక బియ్యం మిల్లు వుంది. రంగనాథ్ స్లీపింగ్ పార్టనర్. వ్యాపారం చాలవరకు పరాత్పరరావు చేతులమీదుగానే నడుస్తూండేది. ఈ

మధ్యకాలంలో నష్టాలు రావటంతో రంగనాథ్ మేల్కొని విషయాలు ఆరాతీయటం మొదలుపెట్టాడు. అలా ఆరాతీయ టంలో పరాత్పరరావు చేసిన మోసాలన్నీ బయటపడ్డాయి. ఈ వ్యవహారాలలో మేనేజర్‌గా పనిచేసిన భూషణం పరాత్పరరావుకు కుడిభుజంలా వుండేవాడని తెలుసుకున్న రంగనాథ్ భూషణాన్ని డిస్మిస్ చేసి పరాత్పరరావును నానా దుర్భాషలాడి పార్టనర్‌షిప్ రద్దు చేసుకుంటానన్నాడు. పార్టనర్‌షిప్ డీడ్ రద్దు చేసుకోవటం 26వ తారీఖున జరగాల్సి వుంది. కానీ ఈ లోపునే ఈ హత్య జరిగింది. నేనిప్పుడు చెప్పిన వివరాలు హత్యకు మోటివ్‌ను సూచిస్తాయి."

"ఇకపోతే హత్యాయుధమైన రైఫుల్...."

"యువరానర్! ఇంతవరకూ హత్య జరిగిన విషయాన్నే రుజువుపరిచారు గానీ, అది ఏ ఆయుధంతో ఎలా జరిగిందని విపులీకరించబడలేదు. ఇపుడు హఠాత్తుగా హత్య ఒక రైఫుల్‌తో జరిగిందని ఇన్‌స్పెక్టర్ చెప్పటం బాగులేదు. సాక్ష్యాలను ఒక క్రమపద్ధతిలో ప్రవేశపెడితే బాగుంటుంది" అంది డిఫెన్స్ లాయర్ ఇంద్రాణి.

"సాక్ష్యాలను ఏ వరుసలో పెట్టాలనేది ప్రాసిక్యూషన్ ఇష్టం" అన్నాడు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వర్మ.

"కావచ్చు. కానీ రికార్డులో లేని విషయాలు వున్నట్లుగా సాక్షి ప్రస్తావిస్తున్నాడు. ఇది అసంగతమని డిఫెన్స్‌వారు అభ్యంతరపెడితే సాక్ష్యాన్ని రికార్డులో నుంచి తొలగించవచ్చు. కాని కేసు గురించిన వివరాలు తెలిపిన డిఫెన్స్ సాక్ష్యాలను ఒక క్రమపద్ధతిలో ప్రవేశపెట్టమని మాత్రమే అడుగుతోంది. మిస్టర్ వర్మా! మీ ఇద్దరికీ కేసు వివరాలు పూర్తిగా తెల్సి వుండవచ్చు. కాని తెలియవలసింది కోర్టుకి. మీ సాక్ష్యాలను క్రమపద్ధతిలో ప్రవేశపెట్టండి" అని ఆదే

శించాడు జడ్జి.

ఎ.పి.పి. ముఖం వాడిపోయింది. "అలాగైతే ఈ సాక్షిని తాత్కాలికంగా ఉపసంహరించి శవాన్ని పోస్టు మార్టమ్ చేసిన డాక్టర్ మధుసూదన్‌ను ప్రవేశపెట్టడానికి అనుమతించవలసిందిగా కోర్టువారిని ప్రార్థిస్తున్నాను."

"అందుకు ముందుగా ఈ సాక్షిని క్రాసుపరీక్ష చేసుకునే హక్కు డిఫెన్సుకుంది" అని ఇంద్రాణివైపు తిరిగారు జడ్జి.

"యువరానర్! ఎ.పి.పి. మాటలను బట్టి ఇన్‌స్పెక్టర్ సాక్ష్యం పూర్తి కాలేదని తోస్తూంది. ఆయన సాక్ష్యం పూర్తయాక ఒకేసారి క్రాస్ ఎగ్జామిన్ చేసేందుకు అనుమతించండి."

"గ్రాంటెడ్! మిస్టర్ వర్మా! యూకెన్ ప్రొసీడ్!"

డాక్టర్ మధుసూదన్ బోనెక్కాడు. డాక్టర్ అర్హతలను డిఫెన్స్ స్టిప్యులేట్ చేసింది.

"డాక్టర్ ఈ నెల 26వ తారీకున ఇన్‌స్పెక్టర్ మోహన్ కోరికపై మీరొక శవాన్ని పరీక్షించారా?" ప్రశ్నించాడు వర్మ.

"పరీక్షించాను."

"ఆ శవం యిదేనా?" అని ఒక ఫోటో చూపాడు.

"ఇదే!" అని డాక్టర్ చెప్పిన మీదట ఆ ఫోటోను స్టేట్ ఎగ్జిబిట్‌గా దాఖలు చేశాడు శర్మ.

"డాక్టర్! హత్య దేనివల్ల జరిగింది?"

"శవం గుండెలో నాకొక బుల్లెట్ దొరికింది. దాని వల్లనే హత్య జరిగిందని నిస్సందేహంగా చెప్పగలను."

"ఆ బుల్లెట్ యిదేనా?" అని ఒక బుల్లెట్‌ను డాక్టర్ చేతి కందించాడు వర్మ.

ఒక భూతద్దంతో దానిమీద తన పొడి సంతకం, తారీకులను గమనించి అదేనని చెప్పాడు డాక్టర్ మధుసూదన్. ఆ బుల్లెట్ ఎగ్జిబిట్‌గా దాఖలు చేయబడింది.

"డాక్టర్! మీ ఉద్దేశ్యంలో హత్య ఎలా జరిగింది?"

"వెనుకనుంచి ప్రేల్చబడ్డ బుల్లెట్ హతుడి వెన్నులో దిగి శరీరంలోకి ప్రవేశించి గుండెలో ఆగిపోయింది. లోపలా, బయటా తీవ్రమైన రక్తస్రావం జరిగింది. బుల్లెట్ తగిలిన అయిదు నిముషాలలోనే హతుడు మరణించి వుంటాడు."

"బుల్లెట్ ఎంతదూరం నుండి తగిలిందో చెప్పగలరా?"

"సుమారు మూడడుగుల దూరం నుండి."

"హత్య ఏ సమయంలో జరిగి వుంటుంది?"

"25 వ తారీకు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి ఒంటిగంట లోపు జరిగి వుంటుంది."

"థాంక్స్ డాక్టర్! క్రాస్!" అని డిఫెన్స్ లాయర్ వైపు తిరిగి తలెగరేశాడు వర్మ.

"డాక్టర్! బుల్లెట్ ఏ కోణంలో శరీరాన్ని తాకింది?" ప్రశ్నించింది ఇంద్రాణి.

సుమారు 85° కోణంలో."

"అంటే ఆ బుల్లెట్‌ను ప్రయోగించిన వ్యక్తి హతుడి వెనుకే అదే ఎత్తులో నిలబడి ఉపయోగించాడని భావించవచ్చా?"

"అలాగే జరిగివుంటుందని నేను విశ్వసిస్తున్నాను."

"చివరగా ఒక ముఖ్యమైన ప్రశ్న! జాగ్రత్తగా ఆలోచించి చెప్పండి. శవం పడివున్న ప్రదేశంలోనే హత్య జరిగిందా? మరెక్కడైనా జరిగిందా? అలా జరిగివుంటే

హత్య జరిగిన ఎంతసేపటికి శవం కదిలించబడింది?"

"అబ్జక్షన్ యువరానర్!" చివాలున లేచాడు వర్మ
"ఇది కేవలం ఊహాపోహలపైన ఆధారపడిన ప్రశ్న. సాక్షికి ఇది చెప్పటానికి తగిన అర్హతలేదు. టైం వృధా చేయడానికి డిఫెన్స్ వేసిన ఎత్తు ఇది."

"యువరానర్! కేసుకు సంబంధించిన డిఫెన్స్‌కు ఇది చాల ముఖ్యమైన ప్రశ్న. ఊహాపోహల కిక్కడ తావు లేదు. డాక్టర్ మధుసూదన్ ఒక ఎక్స్‌పర్ట్. ఆ విధంగా అతడిని కేసులో ప్రవేశపెట్టింది ప్రాసిక్యూషనే. ఎన్నో పోస్టుమార్టమ్‌లలో దిగ్విజయంగా పాల్గొన్న ఒక సివిల్ సర్జన్‌కు ఈ ప్రశ్నకు జవాబు చెప్పే అర్హత లేదనటం హాస్యాస్పదం.

స్టేట్ ఎగ్జిబిట్ C—3 గా ప్రవేశపెట్టిన ఫోటోను గమనిస్తే హత్యాప్రదేశంలో అట్టే రక్తం కనిపించటంలేదు. డాక్టర్ సాక్ష్యాన్నిబట్టి లోపలా బయటా జరిగిన తీవ్రమైన రక్తస్రావంవల్లనే మరణం సంభవించింది. అయితే బయట జరిగిన రక్తస్రావం ఎక్కడ జరిగింది? హత్య శవం దొరికిన ప్రదేశంలోనే జరిగితే ఆ రక్తమంతా ఏమైంది? ప్రాసిక్యూషన్ వారేమైనా కడిగించారా?" అంది ఇంద్రాణి ప్రాసిక్యూషన్ అభ్యంతరాన్ని దూదిపింజలా తోసివేస్తూ.

"అబ్జక్షన్ ఓవర్ రూల్డ్!"

"నాకూ ఈ అనుమానం వచ్చింది. కాని నిర్ధారణగా చెప్పలేను."

"డాక్టర్! మరణం సంభవించిన కొద్దిసేపటికి శరీరం లోని రక్తమంతా భూమ్యాకర్షణవల్ల క్రిందికి వస్తుందని దీన్నే పోస్టుమార్టమ్ లివిడిటీ అంటారనీ మీకు చెప్ప

టానికి సాహసించలేను. పోస్టుమార్టమ్ లివిడిటీ మొదలైన తర్వాత శవాన్ని కదిలించటం జరిగితే దానికి సంబంధించిన గుర్తులు—ఐ మీన్ పోస్టుమార్టమ్ లివిడిటీ వేరే ప్రదేశాలలో కన్పించటం జరుగుతుందని నేను భావిస్తున్నాను. నా ఊహ నిజమేనా?"

జడ్జితో సహా అందరూ ఈ ప్రశ్నకు ఆశ్చర్యపోయారు.

"మీ ఊహ నిజమే! నాకు అలాంటి చిహ్నాలు అతి స్వల్పంగా మాత్రమే కన్పించాయి.

ఫరెగ్జాంపుల్, శవం ఎడమ చేతికి పైనా క్రిందా కూడా పోస్టుమార్టమ్ లివిడిటీ కన్పించింది. అంటే హత్య జరిగిన సమయంలో శవం ఎడమచేయి వున్న స్థానం తర్వాత మార్చబడిందన్న మాట. కాని ఆ మాత్రానికే శవం స్థానభ్రంశం చెందిందని నేను నిర్ధారణగా చెప్పలేను."

"కాని రక్తస్రావం విషయ మేమిటి?"

"దేర్ యూ గాట్ మీ! అదే నాకు అంతుబట్టటంలేదు. రక్తస్రావం బాగా జరిగివుండాలి కాని అక్కడ ఎక్కువగా కన్పించటంలేదు."

"దట్సాల్ మువరానర్! నో మోర్ క్వశ్చన్స్."

"ఈ స్వల్పకారణం ఆధారంగా శవం స్థానభ్రంశమైందని మీరు చెప్పగలరా?" అడిగాడు శర్మ.

"ఖచ్చితంగా చెప్పలేను" అన్నాడు డాక్టర్.

"దట్సాల్" అన్నాడు వర్మ.

శవం పడివున్న ప్రదేశంలోనే హత్య జరిగిందని నిర్ధారణగా చెప్పగలరా?" సూటిగా అడిగింది ఇంద్రాణి.

"అదీ ఖచ్చితంగా చెప్పలేను" అన్నాడు డాక్టర్ మధుసూదన్ ఇబ్బందిగా.

తర్వాత సాక్షి బాలిస్టిక్ ఎక్స్‌పెర్ట్ దేశపాండే బోనెక్కాడు.

"ఈ నెల 26 న పరాత్పరరావు హత్యకేసులో మీకు ఒక బుల్లెట్ అందజేయబడిందా?" అడిగాడు వర్మ.

"అవును."

"మీకు ఒక బుల్లెట్ చూపిస్తున్నాను. దానిని గుర్తించ గలరా? అంటూ స్టేట్ ఎగ్జిబిట్‌గా ప్రవేశపెట్టబడిన బుల్లెట్‌ను ప్రదర్శించాడు వర్మ.

భూతద్దంతో దానిని పరిశీలించిన దేశపాండే అదే తనకు అందజేయబడిన బుల్లెట్ అని అంగీకరించాడు.

"ఈ బుల్లెట్ గురించి మీరేమి చెప్పగలరు?"

"అది ఒక 0.303 కాలిబర్ బుల్లెట్. ఆర్మీలో ఉపయోగించే 0.303 రైఫిల్‌లో నుండి ప్రేల్చబడింది.

"ఆ బుల్లెట్ ఏ రైఫిల్‌లో నుంచి వెయివడిందో మీరేమైనా పరిశోధించారా? ఆ సందర్భంగా మీకు ఇనస్పెక్టర్ నుంచి రైఫిల్స్ ఏవైనా అందాయా?"

"ఇన్‌స్పెక్టర్ మోహన్ నాకు F-38345 నెంబర్ గల రైఫిల్ ఒకదానిని అందచేశారు. అందులో నుండి టెస్ట్ బుల్లెట్స్ పేల్చాను. నా ప్రయోగాల వల్ల హతుడు పరాత్పరరావు గుండెలో నుండి తీసిన బుల్లెట్స్ ఆ రైఫిల్ నుండి ప్రయోగించబడిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. దానిని రుజువు చేయటానికి బుల్లెట్స్‌పై స్ట్రియేషన్స్‌ను కంపారిజన్ మైక్రోస్కోపులో నుండి ఫోటోలు తీశాను. ఇవిగో!" అని రెండు ఫోటోలను అందజేశాడు. రైఫిల్‌ను కూడా అందజేశాడు.

రైఫిల్, ఫోటోలు స్టేట్ ఎగ్జిబిట్స్‌గా ప్రవేశపెట్టబడ్డాయి.

రైఫిల్ ముద్దాయి రంగనాధ్ దేనని దానిపై నెంబర్‌ను చూపిన ఇంద్రాణి ప్లీపున లేట్ చేయటంతో యే సాక్షుల అవసరం లేకుండానే ఆ విషయం రికార్డులో కెక్కింది.

"క్రాస్!" అన్నాడు వర్మ.

"మిస్టర్ దేశపాండే! మీకు రైఫిల్ అందజేసినపుడు అందులో యెన్ని గుళ్ళున్నాయి?" ప్రశ్నించింది డిఫెన్స్ లాయర్ ఇంద్రాణి.

"తొమ్మిది."

"అందులో సాధారణంగా ఎన్ని గుళ్ళు పడతాయి?"

"పది మేడమ్?"

"దానినిబట్టి మీరేం చెప్పగలరు?"

"ఆ రైఫిల్ ఒకేసారి ఉపయోగించబడిందని."

వర్మ నవ్వాడు.

"సపోజ్ మిస్టర్ దేశపాండే! ఆ రైఫిల్‌ను మీ కందజేసే లోపల ఎవరైనా మరో బుల్లెట్ ప్రేల్చి మేగజైన్‌లో యింకొక బుల్లెట్ నుంచారనుకోండి. అది మీకు తెలుస్తుందా?"

"అబ్జక్షన్ యువరానర్! ఇది కేవలం సాక్షిని తికమక పెట్టడం కోసమే" అన్నాడు వర్మ.

"దేశపాండే! నా ప్రశ్న మీకు తికమక పెట్టేదిగా వుందా?" అడిగింది నవ్వుతూ ఇంద్రాణి.

తికమకపెట్టిం దంటే అంతా నవ్వుతారు. లేదంటే ఎ.పి.పి.తో గొడవ అనుకుంటూ యిబ్బందిగా కదిలాడు దేశపాండే.

"యువరానర్! నేను సాక్షి అర్హతలను పరీక్షించటం కోసం ఈ ప్రశ్న అడగటంలో తప్పులేదనుకుంటాను"

అంది ఇంద్రాణి.

"ఆ మాట నిజమే! కాని ఆ ప్రశ్నకు జవాబు అవసరమా?" అన్నారు జడ్జి సాలోచనగా. "అంటే రైఫిల్‌లో నుండి ఎక్కువ గుళ్ళు పేల్చబడ్డాయని మీరు భావిస్తున్నారా?"

"అవును యువరానర్!"

"ఇన్ దట్ కేస్! అభ్యంతరం త్రోసివేయబడింది.

"రైఫిల్‌లో నుండి ఎన్ని గుళ్ళు పేలిస్తే అన్ని ఎంప్టీ షెల్స్ మాగజీన్‌లో వుంటాయి. కాని ఈ కేసులో మాగజీన్‌లో ఒకే షెల్ ఖాళీది వుంది" అన్నాడు దేశపాండే.

"ఆ ఖాళీ షెల్‌ను తొలగిస్తే?"

"కనుక్కోవటం కష్టం. న్యూట్రాన్ ఏక్టివేషన్ వినాలిసిస్‌లో మాత్రమే రైఫిల్ ఎన్నిసార్లు ఉపయోగించబడిందో తెలుసుకోవచ్చు.

"దట్సాల్!"

ఇన్‌స్పెక్టర్ మోహన్ తిరిగి బో నెక్కాడు తన సాక్ష్యాన్ని పూర్తి చేసేందుకు.

"ఇన్‌స్పెక్టర్! ఇంతకు ముందు మీరు సాక్ష్యమిచ్చినపుడు ముద్దాయి హత్య చేశాడనటానికి కొన్ని బలమైన ఆధారాలు కన్పించాయని చెప్పారు. మిగతా వివరాలు చెప్తారా?" అడిగాడు వర్మ.

"ష్యూర్! మొదటి ఆధారం మోటివ్ గురించి ఇంతకు ముందే చెప్పాను. హత్యాయుధమైన రైఫిల్‌ను ముద్దాయి పడకగదిలో నుండి స్వాధీనం చేసుకున్నాను. అప్పుడు మేగజీన్‌లో 9 బుల్లెట్స్, ఒక ఖాళీ షెల్ వున్నాయి. రైఫిల్ యీ మధ్యనే వుపయోగించినట్లు వాసన వేస్తూంది."

"దానిని గురించి మీరు ముద్దాయిని ప్రశ్నించారా?"

"ప్రశ్నించాను. 25 వ తారీఖు రాత్రి సుమారు పది కొండు గంటలకు ఆవరణలో ఒక దొంగ ప్రవేశించాడనీ, తను మేడమీద నుండి చూసి ఎవరని అడుగగా పారి పోయాడనీ, అప్పుడు కిటికీలో నుండి రైఫిల్‌తో కాల్చా ననీ, అయినా అతనికి తగలలేదు. తప్పించుకుని గేటు దూకి పారిపోయాడనీ చెప్పాడు."

"ఈ స్టేట్ మెంట్‌లోని నిజా నిజాలు పరిశీలించారా?"

"రంగనాధ్ ఉపయోగించానని చెప్పబడ్డ బుల్లెట్ దొంగకు తగిలైనా వుండాలి లేదా తగలకపోయి వుండాలి. తగిలివుంటే రక్తపు చారలు ఆ చుట్టుప్రక్కల కనపడాలి. తగలకపోతే స్పెంట్ బుల్లెట్ ఆ చుట్టుపక్కల దొరకాలి. ఈ రెండూ జరగలేదు. కనుక అది కట్టుకథ అన్పిస్తూంది."

"ఇంకా ఏం ఆధారా లున్నాయి?"

"రంగనాధ్ రైఫిల్ ప్రేల్చానన్న సమయం హతుడి మర ణానికి డాక్టర్ సూచించిన సమయం టాలీ అవుతున్నాయి."

"దట్సాల్! క్రాస్!"

"ఇన్‌స్పెక్టర్! ముద్దాయి ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా పారిపోయాడని చెప్పబడుతున్న దొంగ అడుగుజాడల కోసం ప్రయత్నించారా?...." ప్రశ్నించింది ఇంద్రాణి.

"ప్రయత్నించాను మేడమ్! కాని యిది జరిగింది 25 రాత్రి. నేను వెళ్ళింది 26 ఉదయం. హత్య అవగానే అక్కడ యెంతోమంది గుమిగూడి వున్నారు. ఒకవేళ అలాటి అడుగుజాడలంటూ ఏర్పడితే అవి చెరిగిపోయి వుండాలి."

ఇంతలో 5 గంటలు కావటంతో కేసును మర్నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించాడు జడ్జి.

2

"వాట్! క్రిమినల్ లాయర్ ఇంద్రాణి డిఫెన్స్ టేకప్ చేసిందా?" అంది ఆశ్చర్యంగా ప్రాసిక్యూటర్ విజయ రాధిక. ఆమెకు ఎదురుగా ఇన్‌స్పెక్టర్ మోహన్, ఎ.పి.పి. వర్మ కూర్చుని వున్నారు.

వాళ్ళు మాట్లాడలేదు.

"డామిట్ ఇన్‌స్పెక్టర్? సమ్‌థింగ్ ఈజ్ రాంగ్ సమ్‌వేర్! మీరు చెప్పిన వివరాలనుబట్టి యిది ఓపెన్ అండ్ షట్ కేసు అనుకుని ఎ.పి.పి. ని చూడమన్నాను. ఇంద్రాణి కేసు టేకప్ చేసిందంటే ముద్దాయి నిర్దోషి అని ఆమెకు గాఢమైన నమ్మకం కలిగివుండాలి. లేకుంటే ఎట్టి పరిస్థితుల్లో ఆమె కేసు టేకప్ చేయదు" అని ఆమె అంటూ వుండగా డోర్ తెరుచుకుంది.

"హల్లో! గాంగ్!" అంటూ ఇంద్రాణి లోపలికి ప్రవేశించింది.

"హాయ్ ఇందూ! కమాన్!" అని సాదరంగా ఆహ్వానించింది విజయరాధిక.

ఇంద్రాణి, విజయరాధికలు ప్రాణస్నేహితులు.

"ఏం ఇందూ! వర్మను హడలగొట్టావుట?" నవ్వుతూ అడిగింది విజయరాధిక.

"మరే! అసలు కేసు నీవే టేకప్ చేస్తావనుకున్నాను. చేయలేదేం?"

"నాకు మరో కేసు వుంది. అదీగాక వివరాలనుబట్టి చాల ఈజీగా వుందనిపించి ఎ.పి.పి. కి అప్పచెప్పాను కాని ఇప్పుడు నీవు డిఫెన్స్‌లో వున్నావు కనుక పరిస్థితి అంత సులభం కాదన్పిస్తుంది. ఇందూ! అమాయకులని ప్రాసిక్యూట్ చేయటం నాకు మాత్రం సరదానా? రంగనాథ్

నిర్దోషి అని నిరూపించే ఆధారాలు చెప్పు. వెంటనే ప్రాసిక్యూషన్ విత్‌డ్రా చేసుకుంటాను."

"ఇంతవరకు ఖచ్చితంగా నాకే తెలియదు. కేసు కోర్టులో డెవలప్ అవుతూంటే ఒక్కొక్కటే తెలుస్తాయి. నా క్లయింట్‌తో నేను మాట్లాడాను. అతడు హత్య చేశాడంటే నేను నమ్మలేను. ఉదాహరణకు హతుడు చేసిన మోసాలు తెలియగానే చంపదలచుకుంటే అప్పుడే చంపవచ్చు గదా? తర్వాత చంపవలసిన అవసరమేమిటి? అదీ తన ఇంటిలో శవం దొరికేలా చేస్తాడా?"

"నిజమే!" అంది విజయరాధిక సాలోచనగా.

"అలాగే హత్య జరిగివుంటే అది ఇంటి లోపల జరిగివుండాలి. బయట గేటుదగ్గర చంపే కారణం కన్పించదు. నా క్లయింట్ కిటికీలో నుండి రైఫిల్ ఫైర్ చేయటం కూడా నిజమేనని నమ్ముతున్నాను. హత్యా ప్రదేశంలో కొంత పరిశోధన జరపాలి."

"నేనూ రానా?"

"వెల్‌కం! అలాగే రంగనాధ్ ఎన్ని బుల్లెట్లు కొన్నాడో తెలుసుకోవాలి. అతని యింట్లో ఎన్ని బుల్లెట్లున్నాయో చూడాలి" అంది మోహన్‌తో.

"నే నా విషయం ఆర్మ్స్ డీలర్‌తో మాట్లాడి తెలుసుకుంటాను" అని లేచాడు ఇన్‌స్పెక్టర్ మోహన్.

3

ఇంద్రాణి, విజయరాధికలు ఎక్కిన కారు రంగనాధ్ ఇంటి ముందాగింది. గేటుద్వారా లోపలకు ప్రవేశించి మేడమీది గదికి చేరారు. పోలీస్ కానిస్టేబుల్ వారిని చూసి శాల్యూట్ చేశాడు. గది తలుపులు తీసుకుని రంగనాధ్ పడకగదిలోకి ప్రవేశించారు.

పడకగది చాల టేస్ట్‌ఫుల్‌గా వుంది. గోడలరంగు, కిటికీ తెరలరంగు, బెడ్‌షీట్లరంగు ఒక దానితో ఒకటి మాచ్ అవుతున్నాయి.

గేటు కన్పించే కిటికీ తెరను ప్రక్కకు తొలగించింది ఇంద్రాణి. దోమలు లోపలకు రాకుండా సన్నని గ్రిల్ అమర్చబడివుంది. తెరను పూర్తిగా తొలగించింది.

"మైగాడ్!" అన్నారు ఇద్దరూ ఒకేసారి.

కారణం ఆ గ్రిల్‌లో చివరగా గుండ్రని రంధ్రంకన్పించింది. అది బుల్లెట్ చేసిన రంధ్రం అని యిట్టే చెప్పవచ్చు.

"అయితే రంగనాథ్ దొంగపై బుల్లెట్ ప్రేల్చటం నిజమేనన్నమాట. ఆ బుల్లెట్ వేగాన్ని ఈ గ్రిల్ నిరోధించింది. దొంగకు బుల్లెట్ తగలకపోవటంతో ఆశ్చర్యం లేదు" అంది విజయరాధిక.

"మరి స్పెంట్ బుల్లెట్?"

"ఈ సన్‌షేడ్ మీద దొరకవచ్చు" అని విజయరాధి కానిస్టేబుల్‌ను పిలిచి సన్‌షేడ్‌మీదికి దిగి చూడమంది.

కాస్సేపటిలో కానిస్టేబుల్ కేక వేశాడు. బుల్లెట్ దొ కిందంటూ. దానిపై రైఫిల్ వల్ల ఏర్పడ్డ గీతలే కాక గ్రిల్‌లో నుండి దూసుకుపోవటం వల్ల ఏర్పడ్డ గీతల కూడా కన్పించాయి.

ఇంద్రాణి బీరువాలో నుండి బుల్లెట్ బాక్స్ బయటక తీసింది. మొత్తం 19 బుల్లెట్స్ ఉన్నాయి అందులో.

"19 + 9 + 1 + 1 = 30" అంది విజయరాధిక.

"అయిదు క్లిప్స్‌లో మొత్తం 30 వుండాలి" అ ఇంద్రాణి అంటూండగా ఫోన్ మ్రోగింది.

ఫోన్‌లో మోహన్ రంగనాథ్ దగ్గర వుండవలసి గుండ్ల సంఖ్య 30 అని చెప్పాడు.

"ఎంప్టీ షెల్ ఒకటి మిస్సయింది. కనుక ఎవరో రెండవసారి రైఫిల్ నుపయోగించి మేగజైన్ నుండి దానిని తొలగించారు. అలాంటప్పుడు మాగజైన్ లోపల హంతకుడి వేలిముద్రలుండాలి" అంటూ విజయరాధిక ఫింగర్ ప్రింట్స్ ఎక్స్పర్ట్‌కు ఫోను చేసింది.

"విజీ! కొద్ది గంటలలోపు రైఫిల్ యీ యింటిలో నుండి మరొకరు తీసి ఉపయోగించి మళ్ళీ యధాస్థానంలో పెట్టారంటే...."

"యూ ఆర్ కరెక్ట్ ఇందూ! ఇటీజ్ ఏన్ ఇన్‌సైడ్ జాబ్! ఆ లెక్కన మర్డర్ కూడా యింటి లోపలే జరిగి వుండాలి" అంది విజయరాధిక.

"లాభంలేదు. ఇది మనపని కాదు. నీ బలగాన్ని రప్పించు" అంది ఇంద్రాణి.

* * *

"మేడమ్! యూ ఆర్ కరెక్టు! హత్య రంగనాధ్ తమ్ముడు కరుణాకర్ గదిలో జరిగింది. రక్తం శుభ్రంగా కడిగివేసినప్పటికీ బెంజిడీన్ టెస్ట్ చేసినప్పుడు రక్తపు జాడలు కన్పించాయి. అలాగే మేగజైన్ లోపల కరుణాకర్ వ్రేలిముద్రలున్నాయి.

కరుణాకర్ చదువుకునే రోజుల్లో NCC లో చేరి షూటింగ్‌లో అనుభవం సంపాదించాడు. పరాత్పరరావు కొందరు వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేసేవాడని తెలిసింది. అందుకు సంబంధించిన ఆధారాలు అతని ఇంట్లో రహస్యపు అరలో లభించాయి. అందులో కరుణాకర్‌కు సంబంధించిన వేమీలేవు. అవి హత్యచేసిన తర్వాత కరుణాకర్ తీసుకుని వుండవచ్చు. కరుణాకర్‌ను అరెస్ట్ చేశాము. నేరం ఒప్పుకున్నాడు" అన్నాడు ఇన్‌స్పెక్టర్ మోహన్. □



(గత సంచిక తరువాయి)

కత్తెరపురుగు చటుక్కున బోర్లా తిరిగిపోయింది. నాలుక భయంకరంగా బయటికి చాచి అవినాశ్ చేతిలోని రైఫిల్‌ని లాగేసింది. అవినాశ్ అదిరిపడి చూశాడు.

ఆనంద్ వెంటనే దాన్ని నోట్లో గురిచూపి కాల్చేశాడు.

గిలగిల కొట్టుకుని చచ్చిపోయింది. రెండో కత్తెరపురుగుకు బలమైన గాయం తగలటంవల్ల కదల్లేకుండా అలాగే పడి వుంది. కాని చావలేదు.

"దీన్ని ఆ ఊబిగుంటలోకి తోసేద్దాం పట్టండి" అన్నాడు రాజేష్ కత్తెరపురుగు తోక పట్టుకుని. ఆనంద్ తలవైపు పట్టుకుని, "ఊబి ఎక్కడుంది?" అనడిగాడు.

రాజేష్ ఊబిగుంటని చూపించాడు. ఇద్దరు ఊబిగుంట వైపు దాన్ని తోసుకుపోయారు. కత్తెరపురుగును ఊబిలోకి తోసేటపుడు రాజేష్‌వైపు ఒక్కసారిగా భారం పడింది. నిల దొక్కుకోలేక తూలాడు. కాస్తయితే గుంటలో పడిపోయే వాడే!

కాని ప్రమాదం గుర్తించిన అవినాశ్ రాజేష్‌ని జబ్బ పట్టుకుని పక్కకు లాగేశాడు. పెద్ద శబ్దంతో కత్తెరపురుగు ఊబి గుంటలో పడిపోయి మెల్లగా కిందికి దిగిపోయింది.

రాజేష్ కృతజ్ఞతగా చూశాడు స్నేహితుడి వంక. అవినాశ్ ముఖంలో చెలరేగిన భావపరంపర చదవటానికి ప్రయత్నించాడు. అవినాశ్ ముఖం ఎప్పుడూ లేనంత గంభీరంగా వుంది!

రాజేష్ ఊబిలోకి పడిపోవటానికి కారణం తెలిసినవాడు అతనొక్కడే!

"ప్రమాదం తప్పింది, నయమే! చూసుకోండి కాస్త!" అన్నాడు చొరవగా ఆనంద్.

రాజేష్ చిన్నగా నవ్వాడు.

"తొండం పురుగులన్నారు, ఏవీ?" అన్నాడు ఆనంద్.

"చెప్పానుగా, ఆ పుట్టల్లో వుంటాయని! ఏదైన ఆహారం కనిపిస్తే దానిమీద దాడిచేస్తాయి" అన్నాడు అవినాశ్.

ఆనంద్ అటు యిటు చూపి చచ్చిన ఓ వేటకుక్కని తెల్లపురుగులున్న పుట్టమీదికి విసిరాడు.

బిలబిలమంటూ తెల్లపురుగులు బయటికి వచ్చాయి. వేట కుక్క దేహాన్ని పూర్తిగా ఆక్రమించేసు కున్నాయి. తొండాలు దాపి కులకుల్లాడుతూ రక్తాన్ని పీల్చేశాయి.

పది నిమిషాల తర్వాత అక్కడ వేటకుక్క బొమికెలు మాత్రం మిగిలాయి.

ఆనంద్ చప్పట్లు చరిచి, "అద్భుతం!" అన్నాడు.

"ఆ పక్కనున్న పుట్టలన్నీ వీటికి నివాసమే నను కుంటాను!?" అన్నాడు ఆనంద్. పది పదిహేను పుట్ట లున్నాయక్కడ!

అవినాశ్ తలూపాడు.

"ఇంకేమిటి, యిక్కడి విశేషాలు?" అన్నాడు ఆనంద్, రివాల్వర్ సరిచూసుకుంటూ.

అవినాశ్ కత్తెరపురుగు లాగి పడేసిన రైఫిల్ మళ్ళీ చేతికి తీసుకున్నాడు.

"బుల్లెట్స్ అయిపోయాయి, యివ్వండి!" అన్నాడు ఆనంద్‌తో.

ఆనంద్ దగ్గిర బుల్లెట్స్ కూడా ఖాళీ అయిపోతున్నాయి. "ఇవిగో యీ రెండూ లోడ్ చెయ్యండి. ఇంక ఆరు మిగిలాయి. రివాల్వర్ మరోసారి లోడ్ చేసుకోడానికి సరి పోతాయి. హెలికాప్టర్‌కి చేరుకునే వరకు ప్రాణరక్షణకు ఉపయోగపడతాయి" అన్నాడు.

అతనిచ్చిన గుళ్ళు లోడ్ చేసుకొన్నాడు అవినాశ్.

"ఇక వెనక్కిపోదామా?" అన్నది అర్చన. ఆమెకి ఎప్పుడు తిరిగి పోదామా అని ఆత్రుతగా వుంది.

"పోదాం. ఇంకా తోడేళ్ళు, నల్లచిరుత కంట బడనే

లేదు. అవిగాక యింకా కొత్త కొత్త వింతలేమున్నాయో చూదొద్దాః" అన్నాడు ఆనంద్. అతని దృష్టి ఎదురుగావున్న కొండగుహలమీద పడింది.

"ఆ గుహల్లో ఏమున్నాయో చూద్దామాః" అన్నాడు ఆనంద్.

"వాటిలో కత్తెరపురుగులు దజన్ల సంఖ్యలో నివాసముంటున్నాయి. నేను చూశాను. వెంట్రుకవాసిలో ప్రమాదాన్నించి బయటపడ్డాను" అన్నాడు రాజేష్.

"చూపివద్దామాః" అన్నాడు ముందుకు అడుగులువేస్తూ ఆనంద్.

"ఎందుకులే బావా, చూశావుగా కత్తెరపురుగుల్నిః అవే పురుగులుంటాయి ఆ గుహలోకూడాః" అన్నది అర్చన.

ఆనంద్ వినపడనట్టు ముందుకు నడుస్తున్నాడు. అతని పక్కగా రాజేష్, వెనక అర్చన, అవినాశ్ నడుస్తున్నారు. తెల్లపురుగులున్న పుట్టలపక్కగా వచ్చారు.

సరిగ్గా అదే సమయంలో రాజేష్ కాళ్ళకు ఆనంద్ కాళ్ళు అడ్డుపడ్డాయి. రాజేష్ చటుక్కున తూలి తొండం పురుగుల పుట్టలమీద అమాంతం విరుచుకుపడిపోయాడు.

అంతే, లోపల్నుంచి తొండం పురుగులు బిలబిలమంటూ బయట కొచ్చేశాయి. రాజేష్ లేచేలోపల కొన్ని పురుగులు అతని శరీరాన్ని ఆక్రమించేశాయి.

అవినాశ్ రాజేష్‌ని రెండు చేతుల్తోను యెత్తి పక్కకు లాక్కుని పోయాడు. అర్చన, అవినాశ్ అతని శరీరానికి అతుక్కుపోయిన పురుగుల్ని ఎక్కడి కక్కడ లాగి పారేశారు. అతని శరీరమంతా తూట్లు పడిపోయినట్టు రక్తం ధారలుగా కారిపోతోంది.

"అరెరె, ఎంత పనయింది?" అంటూ సమీపించాడు ఆనంద్.

అవినాశ్ ఒక్కక్షణం అతనివంక చురుగ్గా చూపి, తన పనిలో లీనమయిపోయాడు. రాజేష్ శరీరంమీద పురుగు లేవీ లేవని నిర్ధారణయ్యాక గాయాల్ని తుడిచేశారు అర్చన, అవినాశ్.

బాధతో మూలుగుతున్నాడు రాజేష్. తొందం పురుగులు రంధ్రాలు చేసిన స్థలంలో విపరీతమైన మంట, సలుపు పుడుతోంది.

"ఇకనైనా వెనక్కి పోదాం!" అన్నది అర్చన.

ఆనంద్ నవ్వి, "ఈ మాత్రానికే భయపడిపోతే యిన్నాళ్ళు యీ దీవుల్లో ఎలా నెగ్గుకొచ్చావు?" అన్నాడు అర్చనతో.

అర్చన చురుగ్గా చూపింది ఆనంద్ వంక.

ఆనంద్, రాజేష్ వంక చూపి, మీరు నాతో రాగలరా? ఆ గుహకూడా చూసేసి వెనక్కి వెళ్ళిపోదాం!" అన్నాడు.

అవినాశ్ అందుకొని, "రాజేష్‌కి బాగా గాయాలయ్యాయి. నేను వస్తాను పదండి మీతో!" అన్నాడు.

"అబ్బే, ఆయనయితే యిదివరకు గుహలు చూసివున్నారు గదా అని రమ్మంటున్నాను" అన్నాడు ఆనంద్.

అవినాశ్ రైఫిల్ రాజేష్‌కిచ్చి, "ఏదైనా క్రూరమృగం యెదురయితే రక్షణకోసం! నేను రెండు నిమిషాల్లో ఆ గుహ చూపించి వస్తాను!" అన్నాడు.

రాజేష్ అవినాశ్‌ని వారించి, "నువ్వు యిక్కడవుండు, నేను చూపించి వస్తాను!" అన్నాడు లేవబోతూ.

"నో, నో. నువ్వు రెస్టు తీసుకో! అది చూపించేస్తే మనం హెలికాప్టర్ దగ్గరకి తిరిగి వెళ్ళిపోవచ్చు" అన్నాడు

అవినాశ్.

ఆనంద్ ఆగి వెనక్కి చూశాడు. అవినాశ్ రాజేష్‌తో ఏదో చెప్పబోయినవాడల్లా ఆ ప్రయత్నం విరమించు కొన్నాడు. రాజేష్‌కి అవినాశ్ చూపుల్లో ఏదో హెచ్చరిక కనిపించి ఆశ్చర్యంగా చూశాడు.

అవినాశ్ వెళ్ళిపోయాక చూపు అతనిమీది నుంచి మరల్చి యథాలాపంగా చెట్టుపైకి చూసిన రాజేష్ అక్కడి దృశ్యాన్ని చూసి నిర్ఘాంతపోయాడు.

1

నాలుగు గజాలు వెళ్ళాక ఆనంద్ అవినాశ్ వంక తిరిగి, "మీ చేతిలో రైఫిల్ ఏదీ?" అనడిగాడు.

"రాజేష్‌కిచ్చాను. అసలే యీ దీవి ప్రమాదాల పుట్ట. ఏదయినా అనుకోకుండా దాడిచేస్తే రక్షణకోసం ఆయుధ ముండాలికదా!" అన్నాడు అవినాశ్, ఆనంద్ ముఖంలోకి చూస్తూ.

ఆనంద్ ఏదో ఆలోచించుకొని, "మనం వెనక్కి వెళ్ళిపోదాం! ఆ గుహల్లో వున్నవికూడా కత్తెరపురుగులే నని మీరు చెప్పాక కూడా వాటి గుహలోకి తలదూర్చటం దేనికి? చూడగా అవి ప్రమాదకరమైనవిలాగా వున్నాయి!" అన్నాడు.

"ఆ మాట మీకు ముందే చెప్పాడు రాజేష్! అయినా మీకోసమని నేను ఫాలో అవుతున్నాను. పదండి, వెనక్కి పోదాం" అన్నాడు అవినాశ్ వెనక్కి తిరుగుతూ.

ఇద్దరూ వెనక్కి వచ్చేసరికి దూరంనించే అర్చన కేకలు వినిపిస్తున్నాయి పేరుపేరునా తమ యిద్దర్నీ ఎలు గెత్తి పిలుస్తోంది.

అవినాశ్ పరుగున వచ్చిపడ్డాడు.

అక్కడ దృశ్యాన్నిచూసి, "మైగాడ్! నల్లచిరుతలు!!" అన్నాడు విభ్రాంతిగా అవినాశ్.

అక్కడ ఓ చిరుత రక్తం మడుగులో పడివుంది. మరో చిరుతతో కలియబడి పోరాడుతున్నాడు రాజేష్. అతని షర్టు, పేంటు పీలికలై పోయాయి. ఒళ్ళంతా గాయాలు!

అవినాశ్ పరుగున పోయి కిందపడున్న రైఫిల్ అందుకున్నాడు.

"అందులోని రెండు గుళ్ళు అయిపోయాయి" అన్నది అర్చన అతని ప్రయత్నం గ్రహించి.

అప్పటికి ఆనంద్ అక్కడికొచ్చాడు.

"బావా! రాజేష్‌ను కాపాడు. ఆ నల్లచిరుతని కాల్చెయ్యి!" అన్నది.

అవినాశ్ అప్పటికే రాజేష్‌కి సహాయంగా వెళ్ళాడు. చిరుతపులిని వెనుకనుంచి అమాంతం వాటేసుకున్నాడు.

చిరుత రాజేష్‌ని వదలి అవినాశ్‌మీద తిరగబడింది.

- అవినాశ్ దానితో తలపడి పోరాడుతూనే "రాజేష్! నువ్వు, అర్చన వెంటనే హెలికాప్టర్ దగ్గరకు పారిపోండి! ఆనంద్ నీమీద పగబట్టాడు. నిన్ను అంతం చెయ్యాలని చూస్తున్నాడు" అన్నాడు అతనికి మాత్రమే వినపడేలా.

రాజేష్ నిర్ఘాంతపోయాడు.

సరిగ్గా అదే సమయంలో చిరుతపులి మహా కోపంతో అవినాశ్ కంఠాన్ని కొరికేసింది.

అవినాశ్ ఆర్తనాదం చేశాడు. అయినా చివరి ప్రయత్నంగా దాని పీక తన చేతులమధ్య యిరికించి చంపెయ్యాలనుకున్నాడు. కాని అతని చేతులు అందుకు సహకరించలేదు.

అపరాధ పరిశోధనపోటీ-181

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్ల కాగితంపై వ్రాసి, దానితో 75 పైసలు విలువగల పోస్టలు స్టాంపులు జతపరచి పంపండి. ఆల్ కరక్టుగా పంపిన వారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ 75 పైసల పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికి అతికించకూడదు. ప్రతి కూపను వెనుక మీ పూర్తి చిరునామా, హో౦. డె. సభ్యులైతే వారి నెంబరు కూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ జవాబులు 5-8-83 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు అక్టోబరు '83 నెల సంచికలో ప్రచురిస్తాము. *

1. గాంధీజీని మహాత్మునిగా వర్ణించినదెవరు—?
(జవహర్‌లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్)

2. అంటార్కిటికా ఖండంలో యీ పక్షులు ఎక్కువగా కనిపిస్తాయి—? (స్కువాగల్స్, స్నోపీపెట్రేల్స్)

3. మనిషికి మనిషే, పిల్లికి పిల్లే పుట్టడానికి కారణం—?
(క్రోమోజోమ్‌లు, రైబోజోమ్‌లు)

4. ఈ పండుని చాలామంది తినరు—?
(బొప్పాయి, సీతాఫలం)

5. గృహిణికి ప్రొద్దునే ఇది లేకుండా వెయ్యాదదు—?
(పాలు, నీళ్ళు)

రాజేష్‌కి ఓ క్షణం ఏం చెయ్యటానికి పాలుపోలేదు. పక్కనే పడున్న రైఫిల్ అందుకుని దాన్ని తిరగేసి చిరుత పులి తలపైన శక్తికొద్దీ బాదసాగాడు.

చిరుతపులి అరచిన అరుపులకి ఆ దీవంతా ప్రతిధ్వనించింది. రక్తం వరదలై ప్రవహించింది.

చిరుతపులి చివరిశ్వాస విడిచింది.

సరిగ్గా అదే సమయానికి ఆనంద్ చేతిలోని రివాల్వర్ గర్జించింది.

"అవినాశ్ కాళ్ళెత్తి రాజేష్ గుండెలమీద తన్నాడు. రాజేష్ దూరంగా ఎగిరిపడ్డాడు. గుండు అవినాశ్ కాల్లో దిగబడిపోయింది.

ఆనంద్ పరుగున వచ్చాడు.

"చిరుతపులిని చంపాలని కాల్చాను. మీ కాలికి తగిలింది, అరెరె, యెంత పని జరిగింది?" అన్నాడు అవినాశ్‌తో.

రాజేష్‌కి పరిస్థితి అర్థమైంది. ఆనంద్ గురిచూపిన గుండు యెవరి కోసం ప్రయోగింపబడిందో, ఆనంద్ ఆంతర్యమేమిటో తెలిసొచ్చింది. దాంతోబాటు అవినాశ్ చేసిన త్యాగం గుండెల్లో కలుక్కుమనిపించింది.

ఒక్క ఉదుటున నేలవాలిపోయిన అవినాశ్‌ని పొదివి పట్టుకుని తన ఒళ్ళోకి లాక్కున్నాడు.

అవినాశ్ చివరిక్షణాల్లో వున్నాడు. చిరుతపులి చేసిన గాయం అతని కంఠాన్ని సగంవరకు నల్లగా మార్చేసింది. కళ్ళల్లో ప్రాణాలు నిలుపుకుని రాజేష్ వంక ఆర్తిగా ఆత్మీయంగా చూశాడు. అతని చూపుల్లో వేయి జన్మల అనుబంధం, స్నేహభావం సముద్ర కెరటాల్లా ఉవ్వెత్తున లేచి, అంతలోనే పతనమయిపోయాయి. అతని కళ్ళు రాజేష్

మీ తీర్పు ఏమిటి?

కేసు నెం. 59 : ప్రమీల లలితకు రు. 600/-లు బాకీ పడింది. ప్రమీల తన ఇంటి స్థలాన్ని అమ్మిపెట్టి అందులో నుండి ఖర్చులు, లలిత బాకీని మినహాయించుకొని మిగతా డబ్బు ఇవ్వవలసిందిగా లలితను కోరింది. లలిత అందుకు అంగీకరించింది.

తర్వాత కారణాంతరాలవల్ల ప్రమీల మనస్సు మార్చుకుని ప్లాట్‌ను అమ్మవద్దంది. లలిత లెక్కచేయకుండా ఆ ప్లాట్‌ను అమ్మివేసింది. తన అనుమతి ఉపసంహరించుకున్నాక ప్లాట్‌ను అమ్మినందుకు లలితపై నష్టపరిహారానికి దావావేసింది ప్రమీల.

న్యాయమూర్తిగా మీ తీర్పు ఏమిటి?

[పై కేసులో - మీ తీర్పు ఏమిటో ఒక పోస్టుకార్డుపై వ్రాసి 5-8-'83 తేదీ లోపల మాకు చేరేటట్లు పంపండి. అత్యుత్తమమైన తీర్పుకు 6 నెలలపాటు పత్రికను బహుమతిగా పంపుతాము. ఫలితాలు అక్టోబరు '83 నెల సంచికలో చూడండి. —ఎడిటర్]

కేసు నెం. 57 (తీర్పు)

రామారావు వాదన సరికాదు:

కాలదోషం పట్టినంత మాత్రాన తీసుకున్న డబ్బు చెల్లించకూడదనేం లేదు. అలా చెల్లించవలసిన అవసరం లేదు. కోర్టు ద్వారా పొందటానికి సాధ్యంకాదు. వెంకట్‌కు ఇష్టమైతే ఆ డబ్బు చెల్లించవచ్చు. అలా చెల్లించలేదు కనుక రామారావు హామీదారుగా బాధ్యుడు.

ఈ నెల న్యాయనిర్ణేత: శ్రీమతి ఎన్. చంద్రకాంత, ఎం.ఏ. సినిమా రోడ్, సుందర్‌ఘర్-770001. (ఒరిస్సా రాష్ట్రము)

వంకే అలా చూస్తూనే వున్నాయి.

కాని, ఆ కళ్ళలో జీవంలేదు!

"అవినాశ్!" అంటూ అరిచి అతన్ని గుండెలకు హత్తుకొన్నాడు రాజేష్. అతని కళ్ళు అవిరళధారగా వర్షిస్తున్నాయి. అవినాశ్ మరణం అతని అంతరాంతరాళలోని స్నేహసాగరం కట్టలు తెంచేసింది.

అర్చన కళ్ళు జలపాతాలయ్యాయి. రాజేష్‌కి, అవినాశ్‌కి వున్న స్నేహబంధం ఆమెకి తెలియింది కాదు. చివరికి స్నేహంకోసం తన ప్రాణాన్నే పణంగా పెట్టిన అవినాశ్ త్యాగశీలతకు ఆమె జోహార్లు అర్పించింది.

"నాలుగుసార్లు చెప్పాను చిరుతపులిని కాల్చమని! కాని నువ్వు నా మాట వినలేదు. నిష్కారణంగా నీ మూలాన్న ఓ నిండు ప్రాణం నిలువునా రాలిపోయింది" అన్నది ఉక్రోషంగా అర్చన ఆనంద్‌తో.

"ఎలా కాల్చను? ముందు రాజేష్‌గారు, చిరుతపులి కిందుమీదవుతుంటే కాల్చటానికి సంకోచించాను. ఈ లోపల అవినాశ్‌గారు దాంతో తలపడి పోరాడుతున్నారు. చివర్లో గురి దొరికి కాల్చేసరికి అది అవినాశ్‌గారి కాల్లోకి దిగిపోయింది" అన్నాడు ఆనంద్, సంజాయిషీ యిచ్చుకుంటున్నట్టు.

"అబద్ధం! అప్పటికే చిరుతపులి చచ్చిపోయింది. అది చచ్చాక నువ్వు రివాల్వర్ ప్రయోగించావు. ఏం లాభం?" అన్నది అర్చన.

"అంటే నేను కావాలనే ఆలస్యం చేశానంటావా?" అన్నాడు కొద్దిగా కోపంతో ఆనంద్.

"ఏమో, ఆ విషయం నీకే తెలియాలి?" అన్నది అర్చన.

"హోమ్ డెలివరీ"

1. మీరు 'హోమ్ డెలివరీ' సభ్యులుగా చేరితే, నెల నెలా పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 10-00లకే వి.పి.ద్వారా పంపబడతాయి. ఇందుకు అయ్యే పోస్టు ఖర్చులన్నీ మేమే భరిస్తాము.

2. 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటానికి మీరు చేయవలసిందల్లా సభ్యత్వ రుసుము రు. 5/-లు పంపటమే. పైకం మనియార్డరుద్వారాగాని, పోస్టలు స్టాంపులుగాని పంప వచ్చును. సొమ్ము చేరగానె మీకు సభ్యత్వము కార్డు అందుతుంది.

3. 'హోమ్ డెలివరీ' వల్ల మీకు కాపీలు నెల నెలా గ్యారంటీగా, త్వరితంగా చేరుతాయి. మీ ఇంటిదగ్గరనే డబ్బు చెల్లించి కాపీలు పొందవచ్చును. కాపీలకోసం మీరు ఏజెంట్ చుట్టూ తిరుగనవసరంలేదు. కాపీలు దొరకలేదనే నిరాశ,పోస్టులో పోయే సమస్య, ఎంతమాత్రం వుండదు. పైగా సభ్యులు పోటీ లలో ఫ్రీగా పాల్గొనవచ్చును.

4. ఏ కారణంచేతనైనా మీకు పంపిన వి.పి. తిరిగొస్తే, వాటి పైకం రు. 10/-లు వెంటనే M. O. చేయాలి. కాపీలు తిరిగి 'రికార్డెడ్ డెలివరీ'లో పంపుతాము. లేదా మీ సభ్యత్వము అంత టితో రద్దవుతుంది.

5. ఇండియాలో మీరు ఏ మారుమూలనున్నా కాపీలు ఖచ్చి తంగా అందజేయబడతాయి. మీ చిరునామా మారినప్పుడల్లా తగినంత ముందుగా మాకు తెలియజేయండి.

6. పాతకాపీలు కావలసిన వారికి వాటి అసలు ధరకే వి. పి. ద్వారా పంపగలము. ఎక్కువ కాపీలు తీసుకునేవారికి కొంత కన్సెషన్ కూడ లభిస్తుంది.

7. నెల నెలా వి. పి. తీసుకోవటం కష్టమనుకునేవారు, ఏడాది పైకము రు. 120/-లు ముందుగా పంపవచ్చును. దీని వల్ల మీకు ఖర్చులు కొంత తగ్గుతాయి.

నేడే మీరూ 'హోమ్ డెలివరీ' లో చేరండి!

పరిస్థితి విషమిస్తోందని గుర్తించాడు రాజేష్. ఇప్పుడు ఆనంద్‌తో తగువు పెట్టుకోవటం వల్ల నష్టపోయేది తామే! అతను తమని వదిలేసి హెలికాప్టర్లో చక్కగా వెళ్ళిపోగలడు! అదీగాక అతని చేతిలో మారణాయుధం వుంది. తనని పట్టిపెట్టి అర్చనతో తిరిగి వెళ్ళిపోగలడు. లేదా యిద్దర్నీ హతమార్చెయ్యగలడు. తెలివిగా వ్యవహరించాలి!

"నో, నో. అర్చన ఉద్దేశం అది కాదండీ! అవినాశ్ చనిపోయిన బాధలో ఆమె ఏం మాట్లాడుతున్నదో ఆమెకే తెలీటంలేదు. ముందుగా చిరుతపులిని చంపి వుంటే అవినాశ్ దక్కేవాడు కదా అని ఆమె భావం.

"మీరు అలా వెళ్ళగానే యిలా మామీద రెండు చిరుతపులులు చెట్టుపైనుంచి ఉరికాయి. నేను రైఫిల్‌తో ఓ చిరుతని కాల్చేశాను. రెండు గుళ్ళూ అయిపోయాయి. రెండో చిరుతతో నిరాయుధంగానే పోరాడాల్సి వచ్చింది. ఇంతలో అర్చన కేకలకి మీరొచ్చారు. అవినాశ్ ఏమీ ఆలోచించకుండా తనూ నిరాయుధంగానే నాకు సాయం చెయ్యాలనే తొందర్లో పులిమీద పడ్డాడు. అప్పటికే రెచ్చిపోయిన చిరుత అతని కంఠం కొరికేసింది. అందుకే చనిపోయాడు అవినాశ్. మీ గుండు దెబ్బ తగిలి కాదు!" అన్నాడు రాజేష్.

ఆనంద్ ముఖంలో ప్రసన్నత చోటు చేసుకుంది.

"అమ్మయ్య! మీరయినా నన్ను సరిగ్గా అర్థం చేసుకోగలిగారు. అసలు నేను యింత శ్రమ తీసుకుని యెందుకొచ్చానో మీకు తెలీదా? మీ అందర్నీ రక్షించి తీసుకువెళ్ళాలనే కదా! ఈ లోపల దీవిని చూడాలని సరదాపడ్డాను. ఇలా పరిణమిస్తుందనుకుంటే నిన్న సాయంత్రమే వైజాగ్ బయల్దేరి పోయివుండే వాళ్ళం కదా!" అన్నాడు ఆనంద్.

అఖిలాంధ్ర ఏజెంట్ మహాశయులకు,

పాఠకప్రియులకు

శుభవార్త!

ప్రఖ్యాత రచయితల కలాలనుండి వెలువడు డిటెక్టివ్ స్పై, యాక్షన్, సస్పెన్స్, అండ్ హారర్ నవలలు, ప్రతి నెల, అందమైన నీట్ ప్రింటింగ్, ఆకర్షణీయమైన ఆఫ్-సెట్ ముఖచిత్రాలతో ప్రచురింపనున్నామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

మీ అందరి సహాయసహకారులను ఆశిస్తూ, "మొదటి సెట్టు జూలై నెలలో విడుదల."

(1) N.S. నాగిరెడ్డి—సైబెరియన్ ఎస్కేప్.
(2) గిరిజ శ్రీ భగవాన్—రెపరెపలాడిన నిమిషం.
(3) శ్రీ భయంకర్—ఆసియన్ డ్రాగన్ కోబ్రా
(4) తాడిచెట్టి—బ్లాక్ పాంథర్.

అన్నిచోట్ల సమర్థులైన ఏజెంట్లు కావలెను. వెంటనే సంప్రదించి తమతమ ఏజెన్సీ ఖాయపర్చుకొన ప్రార్థన.

వివరాలకు సంప్రదించండి

Shree Balaji Publications
(Publishers Distributors)
2-4-161/4 M.G. Road Shankala Complex)
SECUNDERABAD - 500 003.

"పోనీయండి, ఆ విషయాలన్నీ వదిలెయ్యండి. మీ దగ్గిర అగ్గిపెట్టె వుందా?" అడిగాడు రాజేష్

"లైటరుంది" అన్నాడు ఆనంద్, ఎందుకన్నట్టు రాజేష్ వంక చూసి.

"ఇలా యివ్వండి" అన్నాడు రాజేష్.

ఆనంద్ లైటర్ యిచ్చాడు అక్కడున్న చెట్లకింద ఎండు కట్టెల్ని, చితుకుల్ని ఏరసాగాడు రాజేష్. అర్చనకి అతని అభిప్రాయం అర్థమయింది. తనూ సాయం చేసింది.

అవినాశ్ శరీరం మీద ఆ కట్టెల్ని వరసగా పేర్చాడు రాజేష్. పైన ఎండుటాకుల్ని విస్తారంగా సర్దాడు. అతని కంట మళ్ళీ నీరు తిరిగింది.

లైటర్ వెలిగించాడు. అవినాశ్‌కి తలకొరివి పెడుతుంటే రాజేష్‌కి దుఃఖమాగలేదు.

చితి బాగా అంటుకునేవరకు అక్కడే తదేక దీక్షతో చూస్తూండిపోయాడు రాజేష్. అర్చన కళ్ళు వర్షిస్తున్నాయి. ఆనంద్ ముఖంలో ఎలాంటి భావమూ కనిపించలేదు వాళ్ళకి.

తనను తాను సంభాళించుకుని, ఆనంద్ వంక చూసి "ఇక పోదామా?" అన్నాడు రాజేష్.

ముగ్గురు అక్కడి నుంచి కదిలారు.

52

ఆనంద్ ముందు నడుస్తున్నాడు.

రాజేష్, అర్చన అతని వెనక నడుస్తున్నారు. రాజేష్ మనసు బాగా పాడయిపోయింది. చెట్టంత స్నేహితుడిని పోగొట్టుకున్నాక అతనికి లోకంలో చాలా వంటరి వాడినన్న ఫీలింగ్స్ వచ్చింది. పక్కన అర్చనవున్న స్పృహే లేదు రాజేష్‌కి.

ఆనంద్ ఓ క్షణం ఆగి వెనక్కు చూశాడు.

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

ఈ నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలను పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు (1. అట్టమీది బొమ్మ, 2. అట్ట చివరి బొమ్మ) సంబంధం వుండేట్లుగా చక్కని వ్యాఖ్యలను ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చును. మీ వ్యాఖ్యలు పోస్టు కార్డుపైన మాత్రమే వ్రాయాలి. సప్లిమెంట్‌కు వ్యాఖ్యలను పంపేవారు విడిగా వేరొక కార్డుపై వ్రాసి పంపాలి. 'హోమ్ డెలివరీ' సభ్యులు అయితే తమ నెంబరును విధిగా వ్రాయాలి. మీ నెంబరు ప్రతి నెలా వి. పి. ప్యాకెట్టు మీద వుంటుంది.

అత్యుత్తమమైన వ్యాఖ్యలు పంపిన ఇద్దరు పాఠకులకు ఏడాదిపాటు పత్రికను (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు సప్లిమెంట్‌ను) బహుమతిగా పంపుతాము. మీ వ్యాఖ్యలు 5-8-'83 తేదీలోపల మాకు చేరాలి. ఫలితాలు అక్టోబరు '83 నెల సంచికలో ప్రకటిస్తాము.

జూన్ '83 పోటీ ఫలితాలు

(1) జూన్ '83 నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య:

పారబడి కిందికి దిగకు!

పొంచి ఉన్నాడు అరబ్బుషేకు!!

పంపినవారు: శ్రీ ఆర్. పట్టాభి రామరాజు, అడ్వకేట్, 14, ఎన్.జి.ఓల్. బిల్డింగ్స్, గిరిపురం, తిరుపతి—517 501.

(2) "సప్లిమెంట్"కు బహుమతి పొందిన వ్యాఖ్య:

ఇది హంతకుడి విశ్వరూపం!

అది తెలియదు ప్రేమికులకు పాపం!!

పంపినవారు: శ్రీ సి. హెచ్. రాజు, C/o గోపాలక్రిష్ణా బుక్ లింక్స్, పాత హాస్పిటల్ రోడ్డు, సంతపేట, నెల్లూరు.

రాజేష్, అర్చన ఒకరి నొకరు అనుకున్నంత సన్నిహితంగా నడిచి వస్తున్నారు. ఇద్దరు తనని కలుసుకునేంత వరకు ఆగాడు ఆనంద్.

రాజేష్ నుద్దేశించి, "మీరు బాగా నీరసపడిపోయినట్టు కనిపిస్తున్నారు. గాయాలు బాగా బాధపెడుతున్నాయా?" అన్నాడు సానుభూతిగా.

రాజేష్ నల్లచిరుత చేసిన గాయాల వంక ఓసారి చూసుకుని, చిన్నగా నవ్వాడు. "బాధపెట్టినా చేసేదేముంది చెప్పండి! ప్రాణం దక్కిందని సంతోషించాలి, అంతే!" అన్నాడు.

"పాపం, మీ దుస్తులు కూడా చీలికలైపోయాయి. నా దగ్గర స్పేర్ బట్టలేవీ లేవు ఇద్దామంటే! అయామ్‌సారీ!" అన్నాడు ఆనంద్.

"నథింగ్ యు వర్రీ! ఇంకాసేపట్లో హెలికాప్టర్లో మన వూరు వెళ్ళిపోతాం. అన్ని సంగతులు అక్కడే పెట్‌లైట్ చేసుకోవచ్చు. డాక్టర్ని కల్సుకోవలసిన అవసరం ఎంతైనా వుంది!" అన్నాడు రాజేష్. గాయాలు బాగా సలుపు పెడుతున్నాయి. అయినా సహిస్తున్నాడు. రక్తస్రావం కట్టుబడింది, అంతవరకు నయమే!

"కబుర్లు తీరిగ్గా చెప్పుకోవచ్చు. తొందరగా నడవకపోతే తీరం చేరుకోలేం. ఈ లోపల మళ్ళీ ఎలాంటి చిక్కులెదురవుతాయో చెప్పలేం" తొందర పెట్టింది అర్చన.

ఆనంద్ తలూపి, "అయినా భయపడనక్కర్లేదు. ఇంకా బుల్లెట్లున్నాయి. ఈసారి వాటి అంతు చూస్తాను" అన్నాడు.

అతని మాటలింకా పూర్తికానేలేదు. నలువైపుల నుంచీ నాలుగు తోడేళ్ళు భీకరంగా నాల్కలు చాచుకుని వాళ్ళమీద

అపరాధ పరిశోధన పోటీ-179

[ఫలితాలు]

జూన్ '83 నెల "అపరాధ పరిశోధన పోటీ—179"కి పరియైన సమాధానాలు:

1. తెలుగు గంగ.
2. హైద్రాబాదు.
3. సిగరెట్టు.
4. పంజాబ్.
5. టోపి.

పై జవాబుల ప్రకారం ఐదుగురు పాఠకులు మాత్రమే ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి సెప్టెంబరు '83 నెల నుండి ఒక ఏడాది పాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక లేదా సప్లిమెంట్ (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు సప్లిమెంట్) బహుమతిగా పంపబడుతుంది.

(1) శ్రీమతి విజయ, w/o యం. శంకరరెడ్డి, గాంధీచౌక్ రోడ్, బెల్లంపల్లి—504251.

(2) శ్రీమతి నళిని ప్రసాద్, కొత్తపేట, శ్రీ కాళహస్తి—517644, చిత్తూరు జిల్లా.

(3) కుమారి టి. ఉదయలక్ష్మి, 9—15, పి. అండ్ టి. కాలనీ, దిల్ సుక్ నగర్, హైద్రాబాదు—500660.

(4) శ్రీ ఎల్. చిన్నంరాజు, 9-5-90, దేవుని తోట వీధి, నర్సాపూరు—534275. ప. గో. జిల్లా.

(5) శ్రీ వి.వి.ఎస్.ఎస్. వరప్రసాద్, 1-10-122/ఎ/1/ఎ, అశోక్ నగర్, హైద్రాబాదు—500020.

(6) శ్రీ వి. సాయి బాబా, s/o సత్యనారాయణమూర్తి, కోనేరివారి వీధి, ఏలూరు—534001.

వాడి చేశాయి. ఆనంద్ సిద్ధంగానే వున్నాడు.

రివాల్వర్ నాలుగుసార్లు గర్జించింది. రెండు తోడేళ్ళు నేల కూలాయి. రెండు బాగా గాయపడ్డాయి. మిగిలిన ఆరు గుళ్ళను చకచక లోడ్ చేసుకున్నాడు ఆనంద్.

మరో రెండుగుళ్ళు గాయపడ్డ తోడేళ్ళ శరీరంలో గుచ్చుకున్నాయి. భయంకరంగా గర్జిస్తూ అవి కూడా నేల కూలాయి.

మరోసారి రివాల్వర్ గర్జించింది. అయితే అది తోడేళ్ళ కోసం కాదు, అర్చనమీదికి నోరు తెరుచుకుని అందుకో బోయిన కొండచిలువకోసం. కొండచిలువ చెట్టుపైనుండి దబ్బున కింద పడిపోయింది. విపరీతమైన వేగంతో నేల మీదపడి కొట్టుకుంటోంది.

అర్చన గుండె ఆగి కొట్టుకుంది. బావపట్ల కృతజ్ఞతతో ఆమె మనసు నిండిపోయింది.

"థాంక్యూ బావా! నేను తోడేళ్ళను చూస్తూ యీ ప్రమాదాన్ని గుర్తించలేదు. నువ్వు బాగానే గుర్తుపట్టావు!" అన్నది ప్రశంసగా.

ఆనంద్ మందహాసం చేశాడు. "మీ యిద్దరి రక్షణ నా ప్రస్తుత కర్తవ్యం!" అన్నాడు.

రాజేష్ అతని గురించి ఎటూ అర్థం చేసుకోలేకుండా వున్నాడు. ఆనంద్ నిజంగా మంచివాడేనేమో! తనే అపార్థం చేసుకున్నాడా! అతని ప్రవర్తనలో లోపం కని పించటంలేదు. బాగానే మూవ్ అవుతున్నాడు.

(ఇంకా వుంది)

Edited and Published by S. DAMODAR REDDY
3-4-554 Narayanaguda, Hyderabad-500 029,
and Printed at Kranti Press, Madras-600 001.